తలనొప్పా?

పోగొట్టుటకు ఒకే ఒక

సారిడన్ చాలును

'రోష్'



అది మిమ్మలిని నవోత్సాహముతో వుంచుతుంది!

అదే సారిడన్ యొక్క ప్రత్యేకత

నొప్పికి మీరు వేసుకోవలసినది సారిడన్. నొప్పిని త్వరలో పోగొట్టుటకు సారిడన్ వలె యితర మార్గాలు వుండవచ్చు. కాని నొప్పితోపాటు కలిగే వరముల ఒత్తిడిని కూడ పోగొట్టి హాయి నవోత్సాహములను కలిగించుటకై ఒక ప్రత్యేక ఫార్ములా ప్రకారము తయారు చేయబడినది ఒక్క సారిడన్ మాత్రమే. అందువలన ఒకే ఒక సారిడన్‌తో నొప్పి మటుమాయమై, మీరు సరిగ్గా ఆలోచించ గలుగుతారు... మీకు పనియందు ఆసక్తి కలుగుతుంది... మీరు మళ్ళీ చిరునవ్వుతో వుండగలుగుతారు! అంతే కాదు, సారిడన్ యిచ్చే నివారణ స్థిరమైనది. సారిడన్‌ను ఎల్లప్పుడు మీ దగ్గర సిద్ధంగా వుంచుకోండి!

సారిడన్ వేసుకోండి

'రోష్'



పంటినొప్పి, ఒంటినొప్పి, బహిష్టునొప్పి, వీటికి కూడ సారిడన్ దివ్యమైనది. పిల్లలకు ¼ నుండి ½ బిళ్లవరకు మాత్రమే చాలును.

'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్లాస్ లిమిటెడ్



మీ చికాకులన్నిటినీ భరిస్తుంది దిబ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

నేడే యీ బ్యాంకులో ఒక కరెంట్ అక్కౌంటును ప్రారంభించండి

మీరు ప్రొద్దున్న లేచినది మొదలు ఎంతో హడావిడిగా ఉంటారు. ఆఫీసు పని, ఇంటి సమస్యలు, వ్యాపారమునకై ప్రయాణములు, నలుగురూ వచ్చే పోయే వారితో మాటలూ మొదలైన వెయ్యి వ్యాపకాలతో సతమతమౌతూ ఉంటారు. ఇంక బీమా ప్రీమియములు, ఇంటి అద్దె, క్లబ్బు బిల్లులు, పిల్లల స్కూలు జీతములు మొదలైనవి కట్టడము లేక డివిడెండ్లు, ఇతరత్రా రావలసిన డబ్బును వసూలుచేసుకోవడము వంటి స్వంత పనులకు తీరుబడే ఉండదు.

చిన్న చికాకులే అనుకోండి. కాని వాటిని బ్యాంక్ ఆఫ్ బరోడాకు అప్పగించండి. ఈ బ్యాంకులో ఒక కరెంటు అక్కౌంటును ప్రారంభించి హాయిగా ఉండండి.

మీకో చెక్కుబుక్కు వస్తుంది. చెక్కు ద్వారా డబ్బు చెల్లించడము ఎంతో మంచి పద్ధతి. ఎందుకంటే, దానిలో మీరు చెల్లించిన బిల్లులకు నిదర్శనముంటుంది, దినసరి ఖర్చులకు ఒక రికార్డు ఉంటుంది.

ఎరి సంపదలకు ఆశయపాత్ర

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపితం. 1908) రిజిస్టర్డ్ ఆఫీసు మాండ్వి, బరోడా
భారతదేశములో మరియు విదేశాలలో 300 పైగా బ్రాంచీలు కలవు.

"దయచేయండి మీకు సాయపడతాం" అనే కరపత్రం ఉచిత కాపీని కోరండి, మా సేవలగురించి పూర్తి వివరాలు దొరుకుతాయి.


సమయం మించకుండా మేలుకోండి!
అ.భా.కాం. కమిటీలో యువకులు
మీ వినయ విధేయతకు చాలా సంతోషం!
స్వతంత్ర పార్టీ
క్రమశిక్షణారాహిత్యం
మరో ఓడ ఒడ్డుకు కొట్టుకొచ్చింది!
రగుల్కొలుపబడుతున్న నిప్పు
కేంద్రం పాఠశాలలో హిందీ ప్రవేశం
BOMMEN

సైన్యాలకు హక్కులేదు' అన్న విషయంలో ఆయన చాలా చెప్పారు. భారతదేశం నుంచి ఎలాంటి సైనిక సహాయాన్ని కోరమని, కోరుకోవాలనిఅనుకోవడం జరగదని ఆయన అన్నారు. భారతనౌకాదళంగురించి అట్టేతెలియదనికూడా ఆయనఅన్నారు.

ఈ మలేషియా ప్రధానిగారు యు. కె. వెళ్ళినప్పుడు గూర్ఖాదళాన్ని పంపించమని కోరతారు. నేపాల్ వెళ్ళినప్పుడుకూడా అలాగే అర్థిస్తారు!

భారతదేశాన్నుంచి బ్రిటిషువారిని తరిమి వేసిన తర్వాతకూడా మనదేశంలో మత కలహాలు మిగిలివున్నాయి. ఏమైనా, ఒక విధంగాచూస్తే మనదేశం ఇప్పుడు ఏక రాజ్యం! సూయెజ్‌కి తూర్పునున్న దేశాల సంగతి ఇదికాదు. అరబ్‌రాజ్యాలు చాలా చిన్నవి. ఒకదానితో ఒకటి పోట్లాడుకున్నా ఏదీ నెగ్గని పరిస్థితిలోవున్నాయి. వాటి సైనికబలం అంతంతమాత్రమే. మరో వైపున కమ్యూనిస్టు చైనా ఎవరెవర్ని ఎలా విడదీయాలోనని పథకాలు యోచిస్తున్నది. ఈ దేశాలు లోపలా బయటాకూడా కమ్యూనిస్టుల భయానికి తాళలేకుండా వున్నాయి. ఒక విధంగా, అవి అతిక్రమతో స్వాతంత్ర్యాన్ని రక్షించుకోడానికి ఏం చేయాలో అంతా చేసుకుంటున్నవి.

భారతదేశ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ పర్యటనలు జయప్రదంకాలేదని చెప్పడానికి మలేషియా ప్రధాని వాక్యాలు చాలు. ఆమె సిడ్నీలో మాట్లాడిందాన్ని బట్టి చూస్తే భారతదేశంలో ఎంతో స్థిరత్వం వుండి వుండాలి. ఎంతవరకు వుందో దేశంలో ప్రజలకి తెలుసు. బయటి ప్రజలకీ తెలుసు. అయితే ఈ దేశం భద్రంగా వుంటే అది ఆశియా మొత్తానికే జయప్రదమని కదా! అలా స్థిరంగా వుండొద్దని ఎవరన్నా అడ్డుపెట్టారా? లేక పోతే, భారతదేశాన్ని పటిష్టం చేయమని ఆస్ట్రేలియాను కోరే అంతరార్థం మరే దైనా వుందా? ఇలా కోరడమే నిజమయితే ఈ కోరికకు సిడ్నీ సరయిన స్థలం కాదు. ఒక్క భారతీయులే భారతదేశాన్ని సర్వ సంపన్నం చేయగల్గుతారు. వారికి కొంచెం ఆస్ట్రేలియా ప్రేక్షకులూ తగినవారుకారు. వీరేమీ మనదేశాన్ని పటిష్టం చేయలేరు. దారి చూపిస్తే చాలు. ●



సెనెటర్ రాబర్ట్ కెన్నెడీ

కాలిఫోర్నియాలో, సౌత్‌డకోటాల్లో జరిగిన ప్రైమరీ ఎన్నికలలో విజయాన్ని సాధించి అమెరికా అధ్యక్షపదవికి పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో అగ్రస్థానానికి వచ్చిన సెనెటర్ రాబర్ట్ కెన్నెడీ లాస్ ఏంజలిస్‌లో తుపాకి కాల్పులకి గురైనారు. ఈ దారుణం ఆయన బసచేసిన అంబాసిడర్ హోటల్‌లో జూన్ 5 వ తేదీన జరిగింది. ఆయనని బ్రతికించడానికి ఆరుగురు డాక్టర్లు చేసిన ప్రయత్నాలు వ్యర్థమై 6 వ తేదీన శ్రీ రాబర్ట్ కెన్నెడీ అసువులను కోల్పోయారు. శ్రీ రాబర్ట్ కెన్నెడీ కీ. శే. జాన్ ఎఫ్. కెన్నెడీ సోదరులు. అమెరికాయేకాక యావత్ప్రపంచం ఒక ఉన్నతమైన, సమర్థుడైన వ్యక్తిని కోల్పోయింది.

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

అనువాదం: తిరుమల రామచంద్ర



ఒకవక్క పద్మావతితోను, మరో పక్క వాసవదత్తతోను ఉదయనుడు చూడ ముచ్చటగా ఉండేవాడు. అతనిని చూస్తే, రతితోను, ప్రీతితోను ఉన్న మన్మథుడని అనిపించేది.

ఒకనాడు వత్సరాజు కొలువు దీరి వున్నాడు. మహామాత్యుడు, సైన్యాధిపతి మొదలయిన పరివారమంతా పరివేష్టించి వున్నారు. ఉదయనుడు ప్రసంగవశాత్తు మహామాత్యుడైన యౌగంధరాయణునితో ఇలా అన్నాడు :

'మహామాత్యా నాకు కలిగిన ఈ హర్షమంతా నీ ప్రసాదంవల్ల కలిగిందే నా మనస్సుకు ఎంతో హాయి కలిగిస్తున్నది. వియోగదుఃఖం శాంతించిన తర్వాత సుఖశ్రీలు మరింతగా ప్రసన్నత కలిగిస్తాయి.

'పూర్వం పురూరవుడనే రాజు ఉండేవాడు. అతడు భూమికివచ్చిన గంధర్వుడా అన్నట్టు ఉండేవాడు. అతని పరిపాలన శత్రువులను తుడిచిపెట్టేది. అతనికి రాజ్యమే కీర్తి. అలాటి కీర్తితో చంద్రుడులాగా వెలిగేవాడు అతని ప్రియురాలు సురవారవనిత అయిన ఊర్వశి ఆమె ముఖం తనకన్నా అందంగా వున్నదనే దుఃఖంతోనే చంద్రుడు తెల్లబడి పోయాడని అంటారు.

'ఒకమారు స్వర్గంలో దేవాసురులకు యుద్ధం సంభవించింది సురరాజు సహాయంగా రావలసిందని పురూరవుణ్ని పిలిపించాడు పురూరవుడువెళ్లి యుద్ధంలో తోడ్పడ్డాడు సురలు గెలిచారు సురరాజయిన ఇంద్రుడు గొప్ప విజయోత్సవం చేశాడు ఆఉత్సవంలో దేవవేశ్యలనాట్యమూ జరిగింది దేవ నాట్యాచార్యుడైన తుంబురుడుకూడా ఆ నాట్యోత్సవానికి వచ్చాడు. ఒక దేవాంగన నృత్యంలో అభినయభంగం కలిగింది. దానినిచూచి, తనకు నాట్యశాస్త్రం గొప్పగా తెలుసుననే వైదగ్ధ్యంతో—బింకంతో—ఊర్వశీ ప్రియుడైన పురూరవుడు నవ్వాడు దానికి తుంబురునికి చాల కోపం వచ్చింది. 'నీకు ఊర్వశితో వియోగం కలుగనీ!' అని శపించాడు.

'సురపతి పురూరవుని ఎడల కరుణించవలసిందని తుంబురుని కోరాడు. తుంబురుడు మనసుకరిగి ఆ శాపాంతం ఇలా తెలిపాడు—ఇతడు ఊర్వశీ విరహంతో వెర్రివాడై భూమిమీద తిరుగుతూ, బదరి

శ్రమం చేరుతాడు. అక్కడే ఇతనికి భగవ ద్దర్శనంవల్ల శాపాంతం కలుగుతుంది—అని.

తుంబురుడు ఇలా అన్నమీదట పురూర వుడు దుఃఖంతో భూలోకంలోని తన రాజ ధానికి వెళ్ళాడు. ఊర్వశితో విడిపోయి దుఃఖవివశుడై భూలోకమంతా పర్యటిం చాడు. ఊర్వశికూడా పురూరవుని వియో గంతో తిరుగసాగింది. స్మరాగ్నితో మండి పోతూ వారిద్దరూ ఇక మరణమే శరణ మని ఆశిస్తూ ఉండిపోయారు. ఆమె మెడ లోని ముత్యాలహారమే ప్రేమపాశం కాబోలు! దానివల్లనే మళ్ళీ వారికి సంయోగం కలి గింది మూర్ఛపోవడం, సహించలేకపోవడం, శరీరం కంపించడం ఇవే, ఆమె జీవించి వుంది అనడానికి చిహ్నాలుగా కనిపించాయి. లేకపోతే ఆమె నిరంతరం స్తబ్ధురాలుగ పడివుండడంవల్ల జీవించివుందా, లేదా, అనే అనుమానం కలిగేది.

కొంతకాలం గడిచింది వియోగాగ్నితో వేడెక్కి మత్తెక్కిపోయింది ఆ రాజ మనస్సు. అతడు దేశమంతా అలాగే తిరు గుతూ, కాకతాళీయంగా బదరికాశ్రమం చేరాడు. అక్కడ అతనికి శాపమోక్షం కలి గింది. తిరిగి ఎప్పటిలాగ ఊర్వశిని కలును కున్నాడు. సంతోషంతో ఆమెతోపాటు విహరించాడు. అందువల్లనే దుఃఖాగ్ని తర్వాత సుఖసంపదలు కలుగుతాయి అని అన్నాను.'

ఈ కథవిని అవంతిరాజ తనయ వాసవ దత్త 'అయ్యో! నా హృదయం ఎంత కఠినం? ఆర్యపుత్రునితో అంత ఘోర వియోగం సంభవించినా నాకు మరణంలేదు' అని సిగ్గుపడింది.

వాసవదత్త సిగ్గుతో తలవంచుకోడం యౌగంధరాయణుడు చూచాడు. అతడు యుక్తులు తెలిసినవాడు. బుద్ధిమంతుడు గనుక రాజుతో ఇలా మనవిచేశాడు—

'దేవా, ఈ కథ వినండి పూర్వం కపిల అనే పట్టణాన్ని విహితసేనుడు అనే రాజు ఏలుతుండేవాడు. అతని పత్నిపేరు తేజో వతి కొత్తగా వివాహమాడిన ఉత్కంఠలో అతడు ఆమెను ఎప్పుడూ వదలిపెట్టి ఉండే వాడు కాదు ఇలాఉండగా ఒకమారు అత నికి జ్వరం తగిలింది. వైద్యుడు ఎంత చెప్పినా, అతడు అప్పుడుకూడా ఆమెను వదలలేదు. ఆమెనూ తన పక్కనే కూర్చో పెట్టుకొని; ఆమె ముఖంమీదే చూపులు పెట్టుకొని గడిపేవాడు

'ఈ పద్ధతిలో అతనికి ఆరోగ్యం కలుగ దని మంత్రులకు విచారం కలిగింది. వారు వైద్యులతో ఆలోచించి,' అతనికి ఎలా గయినా ఆరోగ్యం కలిగించాలనే కాంక్షతో రహస్యంగా ఒక ఎత్తువేశారు. 'రాణి తేజో వతి మరణించింది!' అనే మిథ్యా వదంతి పుట్టించారు.

ఆ మిథ్యాలాపం రాజు చెవిని బడింది దానికి ఓర్చుకోలేక పోయాడు దుఃఖం ముంచుకొని వచ్చింది దుఃఖంవల్ల అతని జ్వరతీవ్రత తగ్గింది. స్వాస్థ్యం చేకూ రింది. ముక్త ఆ మయుడై (వ్యాధి వదలి పోయి) ముక్తామయమైన (ముత్యాలవంటి) మందహాస కాంతులు విరజిమ్ముతూ, మళ్ళీ రాణిని కలుసుకొన్నాడు.

'మహారాజా, భర్తహితాన్ని కోరే సాధు శీలలయిన పుణ్యాంగనలు భర్త అభ్యుద యాన్నే మనస్సులో జీవితాలంబనంగా చేసు కొని ఇలా దుఃఖాన్ని సహిస్తారు'

మహామంత్రి మాటలు మహారాజుకు తాకాయి. సిగ్గుతో కొంచెంగా తలదించు కున్నాడు దేవి వాసవదత్త మనస్సును అనవసరంగా నొప్పించాము— అని ఆలోచనలో పడ్డాడు యౌగంధరాయణుడేమో 'ఏమి చేయను? రాజకార్యాలు కఠోరమైన నిరం తర దుఃఖానికి కారణ మవుతాయి'— అని నిర్వేదం పొందాడు.

రతి నాథుడైన మనోభవుడు యౌవన మనే ఉద్యానవనంలో అడుగుపెట్టి మహో త్సవు కలిగించినట్లు, రతి (అనురాగ) నాథుడైన వత్సరాజు యౌవనోద్యానంవంటి ఇద్దరు దేవేరులు సహవాసంతో మహో త్సవం పొందాడు.

వత్సరాజు వార్తలన్నీ తెలిసినతర్వాత, తనకుమార్తె పద్మావతి ఎలాఉందో తెలుసు కుందామని మగధాధిపతి ప్రద్యోతునికి ఉత్కంఠ కలిగింది. సంగతి సందర్భాలు తెలుసుకొని రమ్మని కౌశాంబికి ఒకదూతను పంపాడు పద్మావతి వత్సరాజు పై ప్రణ యంతో, అతని ప్రేమకు పాత్రమై ఉన్న దని సవతిఅయిన వాసవదత్తకూడా ఆమెను తన సోదరిగా చూచుకుంటున్నదని దూత మగధకు తిరిగివచ్చి ప్రద్యోతునికి విన్నవించాడు. అప్పుడు ప్రద్యోతునికి ధైర్యం కలిగింది.

వసంతకుడు వటువేషం వదలి మునుపటి లాగే తన వినోదచేష్టలతో అందరినీ నవ్విస్తూ, కవ్విస్తూ వున్నాడు ఒకనాడు వాసవదత్తాదేవి, అతనిని ఏదైనా కథ చెప్పి వినోదం కలిగించమని కోరింది. వసంత కుడు ఇలా ప్రారంభించాడు:—

మహారాజ్ఞీ, ఈ కథ చిత్తగించండి. పూర్వం పాటలీపుత్ర నగరంలో ధర్మగుప్తు డనే వర్తకుడు ఉండేవాడు. అతనికి సోమ ప్రభ అనే కుమార్తె ఉండేది ఆమె నవ్వితే తెల్లని కాంతులు ప్రసరించేవి సోమప్రభ పుట్టీ పుట్టగానే స్పష్టమైన పదాలతో, అర్థం అన్వయం సొసగేట్టు మాట్లా డడం ప్రారంభించింది. 'తండ్రీ, నేనుపెరిగి పెద్దదాననయిన తర్వాత, నన్ను ఎవ్వరికీ ఇచ్చి పెండ్లి చేయవద్దు' అని ఎలు గెత్తి చెప్పింది.

మొదట్లోనే ఆశ్చర్యపడిన ధర్మగుప్తుడు ఆమె మాటలకు మరింత గాభరాపడి, ఆమెను రహస్య గృహంలో దాచాడు తన కుమార్తె మరణించిందని వదంతి పుట్టిం చాడు. సోమప్రభ రహస్య మందిరంలో పెరుగుతూవుంది. మాధవీ లత వసంత కాలంలో పుష్పించినట్లు, యౌవనంలో ఆమె సౌందర్యం వికసించింది.

ఒకనాడు ఇంద్రోత్సవం జరుగుతున్నది. ఇంద్రుని విగ్రహాన్ని ఊరేగిస్తూ ఉత్సవం చేస్తున్నారు సోమప్రభ రహస్య మందిరం వాతాయనంలో నిలబడి ఇంద్రోత్సవయాత్రా జనాన్ని చూస్తున్నది. గుహచంద్రుడనే వైశ్యకుమారుడు ఆమెను చూచాడు. అతడు గుహసేనుడనే శ్రేష్ఠుని పుత్రుడు. సోమప్రభను చూడగానే, మన్మథుడు తన బాణవర్షంతో అతని బుద్ధిని చిత్తు చిత్తుగా కొట్టాడు. ఆ బాణవర్ష ధారకు అతడు తట్టుకోలేక పెద్దగా ఉచ్ఛ్వాస నిశ్వాసాలు వదలుతూ ఇల్లు చేరాడు ఆ ఉచ్ఛ్వాస నిశ్వాసాలు చూస్తే, మన్మథుని బాణాలకు కట్టిన ఈకల హోరా అన్నట్లు అనిపించింది.

ఇంటికివచ్చిన గుహచంద్రుణ్ని గుహ సేనుడు చూచాడు అతడు స్మరోన్మాదానికి వశుడయ్యాడని గ్రహించాడు. కుమారుడిని అడిగాడు, ఏమిటీ స్థితి అని అతడు తండ్రికి సంకోచపడుతూనే తనస్థితిని వివరించాడు

...బృహత్కథామంజరి

ధర్మగుప్తుని ఇంటికివెళ్ళి తన కుమారునికి కొమార్తెనిచ్చి పాణిగ్రహణం చేయవలసిందని కోరాడు 'నాకు కుమార్తె లేదే ? లేని కుమార్తెను ఎక్కడ ఇవ్వంటావు ?' అని ధర్మగుప్తుడు గుహసేనుణ్ణి బుకాయించాడు

గుహసేనుడు ఆలోచించాడు ఇతడిని లొంగదీయడం ఇలా కాదనుకొన్నాడు రాజుకు తెలియజెప్పి, అతని సాహాయ్యంతో పని సాధిద్దామని నిశ్చయించుకున్నాడు రాజుకు రత్నాలు బహూకరించి తనగోడు, తన కుమారుని స్థితి నివేదించాడు రాజు కనికరించి తన భటవర్గాన్ని అతనికి సహాయంగా పంపాడు

గుహసేనుడు రాజబలంతో తిరిగిరాగానే ధర్మగుప్తుడు గత్యంతరం లేక తన కుమార్తెను అతని కుమారుడు గుహచంద్రునికి ఇచ్చి వివాహం చేశాడు కాని, 'ఈమెను మాత్రం తాకి పాడుచేయకండి' అని పెండ్లికొడుకును వియ్యంకుని హెచ్చరించాడు

గుహచంద్రునికి ఈమాటలు భయం కలిగించాయి కాని తండ్రి ధైర్యం చెప్పగా, సంతోషపడుతూ కన్యాగృహానికి వెళ్ళాడు కాని, ఆశ్చర్యం! పెళ్ళికూతురు భయంకరంగా బొమముడిపెట్టింది దానిని చూచి గుహచంద్రుడు అదరిపోయాడు సోమప్రభ పెనుకోపంతో వ్రేళ్ళు తిప్పుతూ మామగారైన గుహసేనుణ్ని ఎత్తి కింద పడేసింది అతడు ఆకోపానికి చిచ్చులో పడ్డవాడు భస్మమయిపోయేట్లుగా కమలిపోయాడు.

తండ్రి మరణించినమీద గుహచంద్రుడుగాని, అతని అనుయాయులుగాని సోమప్రభను చూడడం మానివేశారు. ధగధగ వెలిగే అగ్నిశిఖను చూడలేనట్టు, తాకలేనట్టు ఆమెను చూడలేక, తాకలేక, చివరకు ఆ వ్యక్తి ఉన్నట్టుకూడ భావించలేకపోయాడు. ఇంట్లో శత్రుసేన వున్నట్టు, పెనుపాము ఇంట్లో చొరబడి కాటువేయడానికి సిద్ధంగావున్నట్టు నిరంతరం భావిస్తూ, దుఃఖాగ్నితో ఉడికిపోయాడు.

ఇలా ఎంతోకాలం గడిచింది గుహచంద్రుని ఇంటికి ఒక మంత్రవేత్త అయిన బ్రాహ్మణుడు అభ్యాగతుడై వచ్చాడు. అతనిని గుహచంద్రుడు సంతోషపెట్టి తన దీనావస్థను తెలుపుకొన్నాడు అతడు కరుణించి, అతని ఇష్టార్థసిద్ధికి అగ్నిమంత్రం ఉపదేశించాడు. గుహచంద్రుడు వ్రతదీక్షితుడై ఆ అగ్ని మంత్రం జపించి, అగ్నిదేవుని యజ్ఞంతో సంతోషపెట్టాడు అగ్నికుండంనుంచి బ్రాహ్మణవేషంతో ఒక దివ్యపురుషుడు వెలువడ్డాడు.

ఆ దివ్యపురుషుడు గుహచంద్రుని సత్కారాలు స్వీకరించినమీదట ఇలా అన్నాడు: 'కుమారా, నేను ఈ రాత్రి నీ ఇంట్లో ఉంటాను భోజనానంతరం అందరూ నిద్రపోయిన తర్వాత నీకు ఒక వినోదం చూపుతాను అప్పుడు నీ భార్య ఎవ్వరో నీకు తెలుస్తుంది నీవాంఛ సిద్ధిస్తుంది' అని అన్నాడు. గుహచంద్రుడు మహాప్రసాదమన్నాడు

రాత్రి కొంత గడిచింది సోమప్రభ చీకటిలో బయలుదేరింది. దివ్యపురుషుడు గుహచంద్రుణ్ణి పిలిచి అతని ఒక భ్రమరంగామార్చి, తనునుకూడా ఒక భ్రమరంగా మార్చుకుని సోమప్రభను అనుగమించాడు సోమప్రభవెళ్ళి ఒక దేవకన్యల బృందంతో కలిసింది దివ్యపురుషుడు ఈ విచిత్రాన్ని గుహచంద్రుడికి చూపాడు. ఇద్దరూ ఆమె ఇంటికి తిరిగివచ్చేలోగా ఇల్లు చేరుకున్నారు

ఆదివ్యాంగన వశంకావడానికి కావలసిన మంత్రం దివ్యపురుషుడు గుహచంద్రుడికి ఉపదేశించాడు

ఆ మంత్రబలంతో సోమప్రభ గుహచంద్రుడికి ప్రియురాలయింది అతడు వద్దువద్దు అంటున్నా స్వయంగావే అతనిని కౌగిలించుకోసాగింది. తనభార్య ఈవిధంగా తనకు వశవర్తినికాగా, గుహచంద్రుడు ఆనందించాడు. ధన్యులయిన వారికి దేవతా సమాగమం కలుగుతుంది.

అవంతి రాజతనయా, నీవూ పద్మావతీదేవీ నిజంగా వ్రతదీక్ష గ్రహించిన దేవతలు మీ యిద్దరితోను వత్సభూమిపతి ధన్యుడయ్యాడు తాముచేసిన సత్కర్మలతోనే మానవులకు ఇలాటిస్థితి కలుగుతుంది. తద్విరుద్ధంగా దుష్కర్మలు చేసినవారికి శాపం దుఃఖం భయం, కష్టాలు మొదలయినవి అనుభవించవలసి వస్తుంది దీనికి ఒక కథ చెబుతాను.

'పూర్వం గౌతముడనే మహర్షి వుండేవాడు అతనిభార్య అహల్య ఆమెను ఇంద్రుడు కామించాడు ఆ అభాగ్యురాలు అతనికి లోబడింది. ఒకమారు ఇంద్రుడు మార్జాల రూపంతో గౌతముని ఆశ్రమానికి వచ్చాడు జ్ఞానలోచనుడయిన గౌతముడు ఇది గ్రహించాడు 'ఆశ్రమంలో ఎవరు ప్రవేశించింది?' అని ప్రశ్నించాడు. అహల్య జంబారి అయిన ఇంద్రుడిని కామిస్తున్నది గనుక దానిని మరుగుపరచి 'మజ్జారం వచ్చింది లెండి' అని అపభ్రంశ భాషలో సమాధానం చెప్పింది. అపభ్రంశ భాషలో మార్జాలం మజ్జారం అవుతుంది. దానిని మజ్జారనా రంకు మగడు అని సంస్కృతంలో విరచి అర్థం చెప్పవచ్చు అహల్యనిజం దాచదలచినా తన అపభ్రంశ భాషా సమాధానంతో దాచలేకపోయింది.

"గౌతమునికి కోపంవచ్చింది. ఇద్దరినీ శపించాడు ఇంద్రుడు శాపంతో యోనిసహస్రాంగుడయ్యాడు. మునిపత్ని రాయి అయింది. గౌతముడు ఇద్దరికి శాపమోక్షంకూడా అనుగ్రహించాడు— ఇంద్రుడు తిలోత్తమను చూడగానే సహస్ర యోనులుపోయి సహస్రాక్షుడవుతాడని, అహల్య రాఘవుణ్ని దర్శించగానే స్వస్వరూపం పొందుతుందనిన్నీ గొప్పవారికికూడా చెడు పనులతో ఆపదలు వస్తుంటాయి'

వసంతకుని కథలువిని ఇద్దరు దేవేరులూ సంతసించారు

ఉదయనుడు, ఒకమారు పద్మావతీ ముఖాంభోజ మధుపంగాను, మరొకమారు అవంతీ తనయ అయిన వాసవదత్త వదనేందు సుధాంబుధిగాను అవుతూ ఆనందించాడు వాసవదత్తకు ఈర్ష్యతోను, విరహ స్మరణతోను ఒకచు సంతాపంకలిగేది. కాని, 'ఇది నేనుచేసినపనే చింతపడడం అనవసరం' అనుకుంటూ ఆమె ధైర్యం కలిగించుకొనేది.


అవంతి నరపాలుడు, మాగధాధిపతి తమ కుమార్తెలపై వత్సరాజు చూపుతున్న ప్రేమనూ, అతని ప్రీతికి తమ కుమార్తెలు ప్రౌఢమైన ఆలంబనంగా ఉండడమూ దూతలవల్ల తెలుసుకున్నారు వారికి చాల సంతృప్తి కలిగింది. (ఇంకా ఉంది)

జీవితంపై విసుగెత్తి ఏడుగురు పిల్లలకి విషం పెట్టి తాను తిన్న తండ్రి

జీవితం అంటే ఏమిటో సరిగ్గా అర్థం అయితే అసలు ఆ జీవితాన్ని వెళ్ళబుచ్చడం కష్టం. జీవితం అంటే విసుగెత్తిన ఒకాయన చల్లని పానీయంలో విషం కలిపి, తాను తాగి, తన ఏడుగురు పిల్లలకూ యిచ్చాడట. ఇది పోయిన నెల 30 వ తేదీన గుంటూరు జిల్లాలోని ఇర్లపాడు గ్రామంలో జరిగింది. ఇర్లపాడేగాదు—ఏ పాడు గ్రామంలో అయినా ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. ఆ తండ్రి, ఏడుగురు పిల్లలూ—చనిపోయారట.

* * *

తన భార్యతో పోట్లాడుతున్న పక్కింటి వారిని జానకి అమ్మాళ్ అనే ఆవిడ కత్తితో పొడిచి చంపింది. పిల్లలు ఆడుకుంటుండగా వచ్చిన చిన్నా



పోట్లాటలో పెద్దలు తలదూర్చి వీరావేశం ఎత్తారట. దాంతో జానకిఅమ్మాళ్ యింట్లోంచి కత్తి తెచ్చి కుసుక్కున పొడిచేసిందట. ఇది తమిళ నాడులో కదికనాడ్ అనే వూళ్లో జరిగింది.

తండ్రికొడుకుల తగాదా

మంగళం అనే వూళ్లో 55 ఏళ్ళ పొన్ను స్వామికి, 30 ఏళ్ళ మణ్ణి అనే అతని కొడుక్కీ మొన్న మూడో తారీఖు న పోట్లాట వచ్చిందట. తండ్రి కొడుకును ఇనుపకర్రతో బాదితే, కొడుకు తండ్రిని కత్తితో పొడిచేశాడట.

నిరాదరణ

కాట్పాడిలో మునుస్వామి అనే అతను తండ్రి తిట్లను, నిరాదరణను భరించలేక గాజు పెంకు ముక్కలు నూరి, నీళ్లలో కలుపుకుని తాగేశాడట. ఇతనికి పెళ్ళవడమేగాక, ఒక పిల్లాడు కూడా ఉన్నాడట. పదహారేళ్ళు దాటిన కొడుకును స్నేహితుడిగా చూసుకో అని పెద్దలన్నమాటలు పెద్దలే ఆచరించకపోతే వచ్చే అనర్థాలతో యిలాంటి చావులే!

భార్యని నరికిన భర్త

అరిశాడు అనే పట్నంలో 28 ఏళ్ళ రంగస్వామి అనే అధికారి 23 ఏళ్ళ వత్సలం అనే తన భార్యను నరికేశాడట. ఆవిడతో పోట్లాడి, పుట్టింటికి వెళ్ళి తిరిగి రాగానే యిలా ఘన కార్యం చేశాడటాయన. వీరికి పలువురు పిల్లలట—పాపం.



పెళ్లి కాలేదని ఆత్మహత్య

చక్కగా వివాహం చేసుకోవాలనీ, సంసారాన్ని చక్కగా దిద్దుకోవాలనీ కోర్కె పెంచుకుని, అది తీరలేదని, తనను ఎవరూ వివాహం చేసుకోడానికి ముందుకు రాలేదని నిరాశ చెంది చిన్నప్పొణ్ణు అనే 19 ఏళ్ళ అమ్మాయి మీద పెట్రోలు పోసుకుని, అంటించుకుని—మే 31 న టీనగర్ (మద్రాసు)లో చనిపోయిందట. దేశంలో వివాహ సమస్యలు ఇలా స్థితిలో ఉన్నాయి.

వింత పెళ్లి

జూన్ 3 వ తేదీ కొచ్చిన్‌లోని ఓ చర్చిలో వింత పెళ్ళయ్యిందట. కుంటి కాలు బ్యాండేజితో, స్ట్రెచర్ మీద వచ్చి అతను సాఫీగా పెళ్ళి చేసుకున్నాడట. అంతకు సరిగా ఓ యిరవై నాలుగు గంటలు ముందు తన ప్రాణ స్నేహితునికి పెళ్ళి శుభలేఖ చేరలేదని తెలుసుకుని, మోటారు సైకిలు మీద సదరు స్నేహితుణ్ణి స్వయంగా ఆహ్వానించడానికి వెళుతుండగా యాక్సిడెంటయి కాలు విరిగిందట. కాలు విరిగినా మిన్ను విరిగినా పెళ్ళి ఆగదు అని పెళ్ళి చేసుకుని, నేరుగా ఆసుపత్రికి వెళ్ళిపోయాడట.

* * *

"అయ్యో, లూప్ పెట్టించుకున్నావా! అది పెట్టుకుంటే బ్రతకరు" అని తన స్నేహితులు చెప్పారని భయపడి శకుంతల అనే 25 ఏళ్ళ అమ్మాయి తన ముగ్గురు పిల్లలనూ చెర్లో పడేసి, తనూ దూకి ఆత్మహత్య చేసుకోబోతుండగా పట్టుబడిందట. పిల్లలు పోయారు. ఇది విల్లుపురంలో జరిగింది.

కరెంటు స్తంభాన్ని తాకిన అమ్మాయి మరణం

మద్రాసు మింట్‌లో వుద్యోగం చేస్తున్న హంసా అనే 22 ఏళ్ళ అమ్మాయి బస్సుకోసం నిరీక్షిస్తూ వస్తున్న కరెంటు స్తంభం మీద చెయ్యేసి,

కెవ్వున కేకవేసి, బాహోయిందట. అరగంట 75 ఏళ్ళ చిన్నకులన్ గౌండర్ అనే అతను రోడ్డుమీద కరెంటు స్థంభాన్ని తాకి వెంటనే చనిపోయాడట— ఏం? ఎందువలన?? కరెంటు స్థంభంలో కరెంటు ప్రవహిస్తుందన్నమాట. ఎందుకు? జనాన్ని చంప డానికి. కరెంటు పనివారేం చేస్తున్నారు...హావాహ్!

వడదెబ్బకి వరుని మరణం

తన పెళ్ళికి, తన అన్నగారి పెళ్ళికీ సరుకులు కొనడానికి గుడియాత్తం వెళ్ళి, మండుటెండలో సైకిలు మీద తిరుగు ప్రయాణం చేస్తున్న బాలచందర్ అనే అతను వడగాడ్పు దెబ్బకి తట్టు కోలేక, రక్తం కక్కుకుని చనిపోయాడట. తల తిరిగినట్టయి, ఒకచోట ఆగి, మంచి నీళ్ళు తాగా



రుట. కళ్ళు తిరిగి పడిపోయి, వాంతి చేసుకుని, చని పోయాడట. వేలూరు నుంచి అలంకుప్పయేకి చేరుకుంటున్న పెళ్ళి కూతురు సాక్షీవారు దారిలోని యీ విద్యూరాన్ని చూడడానికి ఆగారట. వాళ్ళతో పాటు దిగిన పెళ్ళి కూతురు యీ దృశ్యాన్ని చూసి, కెవ్వున కేకవేసి, పెళ్ళి కొడుకుశవం మీదపడి, మూర్ఛపోయిందట. రెండో కొడుకు చనిపోయిన కారణంతో పెద్ద కొడుకు పెళ్ళి అవసవరం లేదని ఆ తండ్రి పెద్ద కొడుకు పెళ్ళి జరిపించా డట— బిలీవిట్— యస్.... రియల్లీ.

(అలంకుప్పంలో జరిగింది దారుణం.)

అంతా హాంఫట్టా—!

హృషీకేశంలో మహర్షి మహేష్‌యోగిఆశ్రమంలో కొన్నాళ్ళుండి, వెళ్ళిపోయిన బీటిల్స్ న్యూయార్క్ వెళ్ళి నాలిక్కరుచు కున్నారట. మహేష్‌యోగి మానవాతీతుడనీ, అధిక శక్తి సంపన్నుడని తాము అనుకున్నామనీ— తీరాచూస్తే ఆయనా సామాన్య మానవుడేనని వారన్నారట. ముఖం కడుక్కోడంలా ఏదో తమాషాగా వుందని ఆశ్రమంలో చేరినట్టు వారు చెప్పారట. తీరాచూస్తే అక్కడేం లేదన్నా రట— హోర్నీ!!

*　　*　　*


కతిదాకం అనే వూరులో వో నూతిలో రెండు శవాలు దొరికాయట. తల్లీ పిల్లా శవాలని తేల్చారు. తల్లి క్షయతో బాధపడుతోందని గుర్తించారు. ఇంట్లో ఏదో సంఘర్షణ జరిగింది కనుక బహుశా యిది ఆత్మహత్య అయ్యుండొచ్చునీ పోలీసుల కథనం.

ఐకమత్యంతో చిరుతపులి వధ

ఐకమత్యమే బలం అనే ముక్క వుత్తినే పోలేదు. ఖాట్మండు వద్ద సింధూర్‌పాల్‌ఛోక్ ప్రాంతంలో ఆరుగురు కలిసి ఒక చిరుత పులిని చంపి పారేశారు. నిరాయుధులుగా వున్న వీరి మీదకు ఆ పులి లంఘించిందట. దాంతో వారారుగురూ కలబడి దాన్ని చంపేశారట. వీరికి కొంచెం గాయాలయ్యాయి.

—ఫాలాక్షుడు





ఆ రోడ్డే పోతే పోలీసుస్టేషన్ వస్తుంది రోడ్డు కిరువైపులా విశాలంగా పరుచుకున్న ఎత్తయినచెట్లున్నాయి సుమారు అయిదువేల మంది ఆరోడ్డుమీద కోలాహలంగా నడుస్తున్నారు 'సతీమాతాకు జై!' 'సతీమాతాకు జై!!' అని దిక్కులు పిక్కటిల్లేలా అరుస్తున్నారు

వారిమధ్య ఒక శవవాహనం వుంది దాని వెనువెంటనే ఒక 20 యేళ్ల యువతి విచారభారంతో క్రుంగిపోయి తల,గామిలోనికి దించుకుని నడుస్తున్నది. ఆమె పసుపుపచ్చని ఉత్సవసంబంధమైన వస్త్రాలు ధరించివుంది ఆమె ప్రతి రెండు మూడు అడుగులకు ఒకసారి ఆగుతున్నది. ఆగేటప్పుడల్లా జనం తండోపతండలుగా ఆమె కాళ్లమీదపడి మొక్కరిస్తున్నారు ఆమె పాదధూళిని శిరస్సుపై జల్లుకుంటున్నారు.

ఇది 1928వ సంవత్సరం నవంబరు రెండవ తారీఖున జరిగిన వృత్తాంతం బీహారుకు పాట్నాకు సమీపంలో వున్న బెర్హ్నా అనే వూరులో జరిగింది

ఈ వూరేగింపు పోలీసుస్టేషన్ చేరుకొడానికి అరగంట పట్టింది. అక్కడవున్న ఇద్దరు పోలీసులు ఇది గమనించారు. వూరేగింపు సబ్‌డివిజనల్ కోర్టుఆఫీసు మీదుగా స్మశానం చేరుకున్నది పోలీసులిద్దరూ రైటరు దగ్గరకి వెళ్లి జరుగబోయే ఘోరాన్ని ఏకరువు పెటారు. కొద్ది సేటపటిలో ఆ యువతి అన్యాయంగా బలైపోతుందని హెచ్చరించారు.

వాళ్లు స్మశానం దగ్గరికి వెళ్లారు. చనిపోయిన భర్తతోపాటు ఇరవయ్యేళ్ల యువతీ దగ్ధమై పోవడానికి సిద్ధంగావుంది హెడ్‌కానిస్టేబుల్ మూక్షని ఉద్దేశించి ఈపని నేరమని గట్టిగా చెప్పాడు కాని, అతని మాటని ఎవరూ లక్ష్యపెట్టలేదు వాళ్ల ఏర్పాట్లు వాళ్లు చేయడానికి సిద్ధంగా వున్నారు. జమేదారు ఈపని తగదని వారిని ప్రార్థించాడు లయినా లాభంలేక పోయింది. తనమాట వినని పక్షంలో ఆ యువతిని అరెస్టుచేసి తక్కిన వాళ్లని కూడా ప్రాసిక్యూట్ చేసి కేసు పెట్టవలసి వస్తుందని జమేదారు వాళ్లని భయపెట్టాడు

యువతిని అక్కడున్నవాళ్లు ఇంటికి తీసుకుపోవడం చూచి జమేదారు సంతృప్తితో ఆస్థలాన్ని విడిచిపెట్టాడు ఆమె బంధువులు ఆమెని విడిచిపెట్టలేదు. తిరిగి ఆమెని స్మశానానికి తీసుకు వచ్చారు. మళ్లీ 'సతీమాతాకి జై!!'అనే నినాదాలు మిన్నుముట్టాయి. ఈసారి జమేదారు ఎంతగా ప్రార్థించినా ఆయువతి వినిపించుకోలేదు బంధువులామెకు సహగమనంలో గల పరమార్థాన్ని నూరిపోయడమే అందుకు కారణం పోలీసు బలగం సహగమనాన్ని ఆపు చేయటానికి చేసిన ప్రయత్నమంతా వృధా అయిపోయింది జనం పోలీసుల్ని పక్కకినెట్టివేశారు.

యువతి గంగానదిలో స్నానం చేసింది చెలికత్తె ఆమెని సహగమనానికి సరిపడగా అలంకరించింది. కాళ్లు ఆరబెట్టింది. ఆభరణాలు తొలగించింది గోళ్లు తీసేసింది ఈ తతంగమంతా పూర్తయిన తర్వాత యువతి చితి మీదకు వెళ్లి భర్తతలని ఒడిలో పెట్టుకుని కూర్చుంది జనంలోనుంచి బంగారం, నాణాలు ఆమెమీద వర్షం లాకురిసాయి యువతి బంధువులు వాటిని ఏరుకోవడం ప్రారంభించారు.

జనం చితి చుట్టూ చాలా దగ్గరగా గుమిగూడారు ఎవరికీ తెలియకుండా యువతి బంధువుల్లోఒకరు యువతి చీర కొంగుకు నిప్పంటించారు. చితిమీద మంటలు లేచాయి.

"అద్భుతమైన పవిత్ర జ్వాలలు ఇవే" అంటూ జనం హాహాకారాలుచేశారు జైజై ధ్వానాలు చేశారు. చాలమంది ప్రార్థనాపూర్వకంగా తలలువంచి

పరమశిక్కారాలు పెట్టారు.

యువతి కొంతసేపటివరకు వాలి నిగ్రహించుకున్నది. ఇక ఆగలేక బాధతో అరుస్తూ పరుగెత్తుకెళ్ళి ప్రక్కనున్న నదిలో దూకింది. అదను చూసుకున్న పోలీసులు బోటుమీద వెళ్ళిఆమెని రక్షించి హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళారు.

రెండు పగళ్ళు రెండు రాత్రుళ్ళు హాస్పిటల్లో ఆమె యమబాధ ననుభవించింది. చివరికి ఆమె బాధకి తట్టుకోలేని పరిస్థితిలో లోకాన్ని విడిచి పెట్టింది.

ఈ దురదృష్ట వంతురాలు పేరు సంపత్‌కౌర్. ఒక కాయస్థుల ఇంట్లో జన్మించింది. కొంత చదువు కూడాచదువుకుంది. ఆమెకు చిన్నతనంలోనే తండ్రి పోయారు. మురళీధర్ పాలడే అనే ఒక సోదరుడున్నాడు గాని అతను మరీ ఛాందసుడు. భర్త పేరు సిద్ధేశ్వర్. భర్తపోయినప్పుడు ఆమె దుష్టులైన భర్త బంధువుల చేతుల్లో పడింది. అందులో మగవారంతా ఆమెని చాలా బాధించారు. రఘుసింగ్ అనే పురోహితుడుకూడా ఆమెని హింసించాడు. ఈ సహగమనానికి కారకులు కూడా వారే.

రఘుసింగ్, యువతిఅన్న, భర్త బంధువులు అందరూ కోర్టుకు ఈడ్చబడ్డారు. పాట్నాలో సెషన్స్ జడ్జివద్దకు కేసు పెట్టారు. మురళీధర్‌కి అయిదేళ్ళు, రఘుసింగ్‌కి, ఆమె భర్త బంధువులు ఒక్కొక్కరికీ పదిపదేళ్ళు కఠినశిక్ష పడింది.


అందరూ పాట్నా హైకోర్టుకు అప్పీలు చేసుకున్నారు.

హైకోర్టు జడ్జి కర్ట్‌నె ఫ్రెరెల్ మహానుభావుడు. అతను నిందితులఅప్పీలును త్రోసిపుచ్చుతూ కళ్లనీళ్లెంచుకొని జడ్జిమెంటును చదివారు.

"ఇటువంటి ఘోరఘాతకాల్ని చేసేవారిని గట్టిగా శిక్షించాలి. అమ్మాయిల్ని హింసించే వాళ్ళున్నంతకాలం అమ్మాయిలు ఇలానే బాధపడుతూ వుంటారు. ఈ హంతకుల్ని శారీరకంగా బాధించడం తేలిక. వారిలో మానసిక పరివర్తన తీసుకురావడం ముఖ్యం. ఈ జీవితమై పోయిన తర్వాత మరో జీవితం గురించి నాకు నమ్మకంలేదు. మనం దయ, ధర్మం అనే వాటిని బాగా అర్థం చేసుకునేటు భగవంతుడు చేయగలిగితే మానవజన్మల పాపాలకి ప్రాయశ్చిత్తం తప్పక ఇది అని తెలుస్తుంది. సంపత్‌కౌర్ అన్యాయంగా బలైపోయింది. ఆమె బూడిదను తలమీద వుంచుకుంటే భ్రష్టులు తప్పకుండా పావనమవుతారు."

1929 మార్చి 20న ఆయన జడ్జిమెంటు చదివి ఈ దారుణానికి కారకులయిన వారందరికీ కఠిన శిక్ష విధించారు. ●





వారఫలం

21-6-1968 శుక్రవారంమొదలు 27-6-1968 గురువారం వరకు

మేషం: మీ ఆత్మవిశ్వాసమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం ఆఖరులో లాభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం: వారం ప్రారంభంలోనే వృత్తివ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. అధికవ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మిధునం: వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వారంమధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి మీ తాలూకు వస్తువు పోయే ప్రమాదం ఉంది సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

సింహం: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. సమయానికి యేదోఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— నూతన విషయాలను తెల్సుకొంటారు. దైవకార్యాలు నెరవేరుతాయి.

కన్య: కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. వ్యాపారంలో లాభనష్టాలు సమకలుగుతుంది. వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. అధికవ్యయం జరుగుతుంది.

తుల: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో అనుకోని చికాకులు యేర్పడతాయి. సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాల్లో ప్రయాస అధికంగా ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం: ఇతరులమీద ఆధారపడి యేవ్యవహారమూ ప్రారంభించడం తగదు. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

ధనుస్సు: వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతోకూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాటివారితో మాట పట్టింపులు తగవు. రాజకీయవ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి అధికవ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది బంధుమిత్రులను కల్సుకొంటారు.

మకరం: మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.


కుంభం వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. కొన్ని వ్యవహారాల్లో మొగమాటాలుకు లొంగిపోయే ప్రమాదం ఉంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది

మీనం వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులులేకుండా నెరవేరుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత లభించగలదు. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అనుకూల వార్తలను వింటారు

—మహేష్



క్రొత్త సూత్రం 'గోయా' మీరు కనే
కలల టాల్కం పౌడరు. తక్కిన
టాల్కులకన్న ఇది తేలికగా.
ఆహ్లాదకరంగా ఉంటుంది.

ఇంకను, 'గోయా' నిపుణుల
సాయంతో. సుగంధితమైన యీ
'టాల్క్' రోజంతా హాయినిస్తూ.
పరిమళాన్ని వెదజల్లుతుంది.

అందాల 'బ్లాక్ రోస్' పువ్వుల్లా
పరిమళించే గార్డీనియా. 'మురిపించే'
'పాస్‌పోర్ట్'లలో మీక్కావలసింది
ఎన్నుకోండి!

జ్ఞాపకం వుంచుకోండి. ఈ మూడున్నూ
చిరకాలం మన్నే క్రొత్త నిడుపాటి
డబ్బాలలో దొరుకుతున్నాయి.

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్.

(ఇంగ్లండులో స్థాపితం)




క్రొత్త సూత్రంతో తయారయిన
ఆహ్లాదకరమైన టాల్క్ ఇప్పుడు
పొడుగైన క్రొత్త టిన్నులలో
లభిస్తోంది

AGC-5 TE

సుగంధముతో గూడిన టాల్కు తయారుచేసే

గోయా

పారిస్
లండన్
న్యూయార్క్



సీరియల్



జరిగిన కథ

కృష్ణమోహన్‌కి కళ్ళు కనిపించవు. అతని గుడ్డితనాన్ని కప్పిపుచ్చి చెల్లెలు భానుమతిని యిచ్చి పెళ్ళిచేస్తాడు రవికాంత్. నిజం తెలిసిన తర్వాత కూడా భానుమతి చలించదు. భర్తని దైవంగా కృష్ణమోహన్‌ని పూజిస్తూ అతని ఆదరణలో మురిసిపోతూ వుంటుంది. కృష్ణమోహన్ చెల్లెలు మాధవి. భానుమతిలో సహనశక్తి, మనో నిబ్బరం మాధవిని ఆశ్చర్యపరుస్తుంది. ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా వుంటుంటారు.

3

భానుమతి వచ్చిన దగ్గరనుండీ, మాధవీ, కృష్ణమోహన్, భానుమతీ ముగ్గురూ కలిసి ప్రతి సాయంత్రమూ పార్కుకు వెళ్ళసాగేరు. ఎంతో వుత్సాహమైన కబుర్లతో కాలాన్నిట్టే దొర్లించేది భానుమతి. ఒక్క రోజున కూడ పార్కుకు వెళ్ళడం మానరు వాళ్ళు. అందుకు ప్రోత్సాహం యిచ్చిన వ్యక్తి భానుమతి.

అప్పుడప్పుడు మాధవి యింటి దగ్గర తండ్రితో క్యారమ్స్ ఆడుతూ కూర్చునేది. ఆయన 'నాకేం వచ్చునమ్మా!' అని గోల పెడుతున్నా పట్టి బలవంతాన ఆడించేది. క్యారమ్స్ ఆడ్డం అంటే ఆమెకెంతో యిష్టం. ఆ ఆట నుంచి ఆమెనెవరూ లేపలేరు. అవతలి వాళ్ళకు చేతులు నొప్పిపుట్టి లేస్తే తప్ప.

పార్కులో ఆ విషయాన్ని గురించి చెప్తూ యిలా అన్నాడు కృష్ణమోహన్.

'మాధవిలో ఎంత కోపం వుందో అంత అమాయకత్వం వుంది అందుకే మాధవి నంతగా ప్రేమిస్తారు నాన్నగారు'

'మీరు మాత్రం ఏం తక్కువ?' అన్నది భానుమతి.

'తక్కువెలా అవ్వగలను భానూ? నాకీ అంధత్వం ప్రాప్తించింది మొదలు నా మనస్సున మనస్సయి పోయింది మాధవి. పసిబిడ్డకన్నా ఎక్కువగా మృదువుగా లాలించింది నన్ను తల్లిలా. అన్నాయ్! అంటూ ప్రతిక్షణం వెంటే తిరిగేది. వంట చేస్తున్నా 'ఇలారా అన్నాయ్! పీటమీద కూర్చో! నాకొక్క దానికేం తోచదీ వంటింట్లో' అనేది ఒక సంగతి చెప్తితే నువ్వు కదిలిపోతావ్!'

'ఏమిటది? చెప్పండి' అన్నది భానుమతి కుతూహలంగా.

'నాన్నగారి ఆఫీసులోనే పని చేస్తున్న ఒకతను మన యింటికి వచ్చాడొకనాడు. మాధవిని చూచిన తర్వాత పెద్దవాళ్ళ ద్వారా వివాహం చేసికొంటానని కబురం పాడు. అందమైనవాడే గాక కాస్తో కూస్తో ఆస్తి కూడ వుంది. నెలకు రెండువందలు తెచ్చుకుంటున్నాడు. బుద్ధిమంతుడు. అందుకని నాన్నగారు యిష్టపడి నన్నడిగారు.'

'క్షణం సేపు ఆగిపోయి బరువుగా నిశ్వసించాడతడు.

'మాధవి మనస్సులోని మాట తెలుసుకోవాలి. కానీ నాన్న, నేనూ యిద్దరమూ మగవాళ్ళం. అదీగాక మా కళ్ళముందు లేడిపిల్లలాగ గంతులేస్తూ, సెలయేరులా పరుగులు పెడుతూన్న ఆ అమాయిక హృదయంలో ఏముందని అడగడానికి అమ్మ ...లేదు' గద్గదమైందతని కంఠం.

'నేనే పిలిచాను సాయంత్రం. ఎలా మొదలు పెట్టాలో నాకెంత సేపటికీ అర్థంగాలేదు. చివరి కన్నాను సాహసించి.'

'మాధవీ! నాన్నగారు వివాహం చేయాలనుకుంటున్నారని. కానీ అడగవలసిన తీరు అది కాదని తెలుసు. మరి అంతకన్నా మృదువుగా స్త్రీ హృదయాన్ని సమీపించడం మగవాళ్ళకు చేతగాదు.'

'ఎవరికిరా అన్నాయ్! పెళ్ళి?' అన్నది.

'నీకే' అన్నాను శ్వాస బిగబట్టి అంతే పెద్దగా ఏడవసాగింది.

'ఒరే! అన్నయ్యా! అమ్మలేదని నాకీనాడు తెలిసిందిరా! అమ్మే వుంటే నువ్విట్లా అడగ్గలిగే వాడివేనా?

అయినా నేనంత బరువై పోయానా నాన్నకూ నీకూ? ఎవరన్నా వింటే నవ్విపోతారు. అన్నా కళ్ళు లేవు. తండ్రి ముసలివాడు. అమ్మ లేనే లేదు. కానీ చెల్లెలికి పెళ్ళిగావాలి. ఏరా! అన్నాయ్! అంతేగదూ? సరే! నాకో పట్టెడన్నం పెట్టడం బరువనుకుంటే, చెల్లెలిగా

విన్నాదుకోడానికర్హత లేకపోతే నానిండుగా ప్రేమే పొంగిపొగలు గ్రక్కుతోందని అనుకుంటే మీ యిష్టం వచ్చినట్టే చేయండి' అంటూ బావురు మన్నది వా మీద వాలిపోయి'

భానుమతి కళ్ళల్లో నీటి బిందువులు మెరిశాయి పైట చెరగుతో కళ్ళు వత్తుకుంది

కృష్ణమోహన్ మోకాళ్ళమధ్య తల వుంచుకుని అలాగే వుండిపోయాడెంతోసేపు.

తరువాత ఆయిరువురిమధ్యా సంభాషణ జరగలేదు మౌనంగా లేచి గృహోన్ముఖులయ్యారు

మాధవి భానుమతిని గుమ్మంలోనే నిలబెట్టేసింది

'అన్నాయ్! వదినవెంట యిలా తిరగడం నాకెంతమాత్రమూ నచ్చలేదు' అన్నది గంభీరంగా.

'మీరుకూడా తిరిగిన రోజులున్నాయని జ్ఞాపకం వుంచుకోండి మాధవిగారూ!' అన్నది—భానుమతి మందహాసం చేస్తూ

'నేనడిగింది మా అన్నయ్యను' అన్నది మలొకవైపుకు ముఖం త్రిప్పి

'నేను చెప్పింది ఆ అన్నయ చెల్లెలికి,'

'ఆహా! మాటలు నేర్చావులే వదినా!' అంటూ మాధవి పిడపడి పోయినంతగా కుదిపివేసిందామెను

వదిన చెవిలో రహస్యం వూదిందేదో

భానుమతి అంగీకరించినట్లు తల వూపింది.

భోజనా లయినతర్వాత భర్తకు వక్కపొడి అందించి అన్నదామె

'ఈ రోజు మాధవి నన్ను రానీయదట'

'అయితే యీరాత్రి నాకు జాగరణే'.

'ఎందుకని ?'

'ఏదో క్షమించరాని అపరాధం చేసి వుంటాడీ శిష్యాణువు' అన్నాడతడు జాలి వుట్టిపడే స్వరంతో.

కానీ శిక్షించడం ఆ మీ దేవికి రాదనుకుంటాను.'

'అందుకే యింతధైర్యం అంటూ భానుమతిని దగ్గరకు తీసికొన్నాడు కృష్ణమోహన్.

'భానూ! నిజంగా నేనింత అదృష్టవంతుణ్ణని కలలోకూడా వూహించలేదు

ఒకమహాకవి వ్రాసిన పదాలు గుర్తుకొస్తున్నాయి—

ఏమిటవి?.. ఆ..

'కనులు లేవని కలతపడవలదు,

నాకనులు నీవిగా జేసికొని చూడు' అని,

కాని అంతకన్నా మించిపోయావు నువ్వు—

నా మనసున మనస్సయి, బ్రతుకున బ్రతుకై నాలోని వూపిరివై నా హృదయ స్పందనగా—మారి పూర్తిగా నువ్వే మోస్తున్నావు నన్ను'

'ఆ! ఆఁ! ఆపండిక! ప్రశంసలు సరే, మరి నే వెళ్తున్నాను' అన్నదామె భర్త కౌగిలినుండి విడివడి.

'వుహూ! వెళ్ళనీయను' అన్నాడతడు మళ్ళా కౌగిలిలో బంధించి

'అయితే! ఆ అల్లరిపిల్ల యిల్లెగిరిపోయేట్లు అరుస్తుంది' అన్నదామె.

'నిజమే! అసలునచ్చి నీమీ దెక్కుతుంది' అంటూ వదిలేశాడు

నవ్వుకుంటూ వెళ్ళింది భానుమతి.

మాధవి వదిన రాకకోసం చూస్తోంది. ప్రక్కన కూర్చోగానే ...



రాగమయి

'నిజంగా నాకు అన్నయ్యను చూస్తే అసూయగా వుంది.'

భానుమతి ఎందుకని ప్రశ్నించలేదు వుద్దేశ్య పూర్వకంగానే

'మరీ పసిపిల్లాడిలా ఏమిటా యిది? కళ్ళు పూర్తిగా తెరవనింకా వేనప్పటికి. ఆ మహారాజు బద్ధకంగా కదులుతూనే 'భానూ! భానూ!' అని కలవరింత మేల్కొనే.

అప్పటికే యీ దేవతామూర్తి ప్రత్యక్షమై వుంటుంది. సరే! చేయి వూతగా యిచ్చి మంచంమీదినుంచి భద్రంగా క్రింద కాలు పెట్టిస్తుంది టూత్‌బ్రష్ అందిస్తుంది పోటిసి తర్వాత కాఫీ టిఫిన్ రెడీ అవుతుంది వెంటనే ఎత్తుకోవడు సాధ్యంగాదు గనుక పాపం! కూర్చోబెట్టి తినిపిస్తుంది.

ఇక తియ్యనికబుర్లు కొంతసేపు. మళ్ళీ భోజనం మధ్యాహ్నం పుస్తకం చదివి విన్పించాలి. పాటపాడాలి గొంతులెయ్యాలి ఎత్తుకుని నిద్రపుచ్చాలి. ఛా! ఛా! రాత్రి ప్రవేశించిందో యిక భానుమతీదేవి దర్శనం బంద్! తెల్లవారి అయిదింటికి ధర్మదర్శనం రాత్రి దర్శించుకోవాలన్న భక్తుడు టికెట్ కొనాల్సిందే

ఏం కర్మరా! భగవంతుడా!' అన్నదామె విట్టూరుస్తూ, నవ్వును పెదవుల మధ్య బిగించి.

'ఉపన్యాసం పూర్తయిందా? వాడి కూడా 'ఓ చిన్నమాట' అన్నది భానుమతి వినమ్రంగా.

'ఒకటేమిటి?! లక్ష చెప్పుకోవచ్చు నిక' అంటూ మాధవి చేతులను భానుమతి నడుము చుట్టూ వుంచి ముఖాన్నామె ఒడిలో దాచుకుంది

పసిపాపలా ఒడిలో ఒదిగిపోయిన ఆ నిర్మల హృదయం వంకచూసి అనురాగంతో వాడిపోయింది భానుమతి

ప్రేమగా మాధవి ముంగురులు సర్దుతూ అన్నది.

'రేపు మా తమ్ముడొస్తున్నాడు'

'తమ్ముడా? ఎవరా మనిషి?'

'మా పెద్దమ్మగారబ్బాయి పేరు సారథి. డాక్టరు ఫారిన్ రిటరన్డ్'

'ఆగు వదినా! ఆగు! అయితే ఆ మహానుభావు డెందుకు వస్తున్నట్లు?'

'మీ అన్నగారిని చూడ్డానికి — అదే కాదనుకో—మరో కారణంకూడా వుంది'

'ఏమిటది' కుతూహలం జనించిందామెలో.

'ఇప్పుడు చెప్పను'

'దాచుకో, నాకేం లఖ్ఖర్లేదులెవే!' అంటూ ఒడిలోంచి లేచి పడుకున్న దామె.

'ఎవరికి అక్కర్లేదో తరువాత తెలుస్తుందిలే సరే నుంక వెళ్ళొచ్చా?'

'వెళ్ళగూడదు'

'ఏం?'

'వర్జ్యముంది'

'ఎంతవరకో?'

'గొంతువరకు'

'ఏంజేస్తే పోతుందో?'

'గొంతులేస్తే'

'వస్తా నయితే' అంటూ లేచి నిల్చుంది. భానుమతి

'ఎక్కడికి' పైటచెరగు పట్టుకుని [illegible] మాధవి

[illegible] మీ అన్నగార్ని, మరింకా [illegible] తీపి కొస్తాను'

'ఎందుకూ?'

'గొంతులెయ్యడానికి'

'ఫో! నీతో గెలవలేం బాబూ' అంటూ పెద్దగా నవ్వింది మాధవి

భానుమతి ఎవ్వకుంది వెళ్ళిపోతూ.

* * *

వదినతోపాటు మాధవికూడా సారథి నాహ్వానించడానికోసమే స్టేషన్‌కు వెళ్ళింది. ఆ యిరువురూ రిక్షా దిగుతూ ఉండగానే రైలువచ్చింది హడావిడిగా లోనికి ప్రవేశించారు

మాధవికా నూతనవ్యక్తి రూపురేఖలను గురించి ఆతురత అధికమౌతోంది క్షణక్షణానికి

'ఇటు! ఇటు! అక్కా!' అన్న పిలుపు విన్పించి భానుమతి వెనుదిరిగింది.

మాధవి, భానుమతి వెనుక నిలబడిపోయింది

పచ్చని ఛాయ, విశాల ఫాలభాగం, పొడవైన ముక్కు, కాంతివంతమైన పెదాలు అచ్చు భానుమతి తమ్ముడు అన్నట్లున్నాడు.

అనుకున్నది మాధవి లోలోన.

'ఎంత చిలిపిగాచూస్తున్నాయ్ ఆకళ్ళు!' సిగ్గుపడింది మాధవి.

'రఘీ! ఎన్నాళ్ళకురా? కన్పించింది' భానుమతి ఆప్యాయంగా సారథి చేయిపట్టుకుని నడవసాగింది.

'అవునక్కా! ఆరేళ్ళయింది' అన్నాడు సారథి భానుమతి వంక తదేకంగాచూస్తూ.

'ఏమిట్రా చూడలేక యిదయ్ పోతున్నావ్? అక్కలో ఏంమార్పు వచ్చిందా అనా? లేక వెనుకనున్న అందాలరాశి ఎవరా అనా?' అన్నదామె.

'వ్రాశావేమో నీకు? మా ఆడపడుచు మాధవి' అన్నదామె తిరిగి.

'అలాగే అనుకున్నాను నమస్కారం మాధవిగారూ!' అన్నాడతడు.

తల వంచుకొనే నమస్కరించింది మాధవి

సారథిరాక వెంకట్రామయ్యగారి కెంతో సంతోషాన్ని కలుగజేసింది

'నాకెంతో ఆనందంగా వుందమ్మా! భగవంతుని కరుణవల్ల అబ్బాయికి దృష్టి రప్పించగలడన్న విశ్వాసం కల్గించాడని చూడగానే' అన్నారాయన కోడలితో.

'మీ విశ్వాసం ఫలించాలనే నా ప్రార్థన' అన్నది భానుమతి సమాధానంగా

'అమ్మా వాళ్ళు బావున్నారన్నాడాతల్లీ!'

'ఆ కులాసాయేనట'

ఆయన వెళ్ళబోయారు భానుమతి పిలిచి చిన్నచందువాపెట్టె ఒకటి మామగారి చేతికిచ్చి అన్నది

'అమ్మ డబ్బు పంపించింది.'

'అహ! అయితే నాకెందుకు? నీవగ్గరే వుంచమ్మా!' తిరిగి యివ్వబోయారాయన.

'ఇంటి యజమానులు మీరు అయినపుడు డబ్బు దాయడం మీకే శోభస్కరంగా వుంటుంది' క్షణమాత్రం ఆగి అన్నదామె మళ్ళా—

'ఏవో అప్పులున్నా యనుకుంటాను— అవన్నీ సర్దెయ్యండి'

'ఈ డబ్బుతోనా?' ఆశ్చర్యం ప్రకటించారాయన.

'అవును మామగారూ! దీనితోనే! ఏం? యిది అందుకు వుపయోగించ కూడదా?' అన్నదామె విస్మయాన్నేమాత్రం కన్పించనీయకుండా.

'అదిగాదమ్మా' ఆయన ఏదో చెప్పబోయారు.

'మీ వుద్దేశ్యం నా కర్థమైంది. కానీ నా మాటకూడా పాటించమని ప్రార్థన మనం ఎవరికెంత యివ్వాలో నా కుతెలియదు తెలియవలసిన అవసరంకూడా లేదు ఎందుకంటే అన్నింటికీ మీరున్నారు. ఏవిధంగా చేస్తే యీమీ పిల్లలకు క్షేమమో ఆలోచించి చేయగల సామర్థ్యం వుంది మీకు.

ఈ గృహంలో అడుగుపెట్టిన క్షణాన్నుంచీ మీ బిడ్డల్లో నేనూ ఒకదాన్నయి పోయాననుకున్నాను కాలేదని మీరనలేరు అందుకే యీ డబ్బు మీదే అవుతుంది' అన్నదామె.

'అమ్మా!' ఆపైన మాట్లాడలేక పోయారాయన.

'ఇంత అదృష్టం వుండుతుందనుకోలేదీ గృహంలో. మీ అత్తయ్యే వున్నట్లయితే—' ఆ తర్వాత ఆనందంతో నిండిపోయి చిన్న శబ్దం కూడా వుచ్చరించలేక పోయారు.

'ఆ' సరే! వెళ్ళమ్మా' తమ్ముడికేం గావాలో చూడు నాకలాంటి వేమీ తెలియవు ఈ వయస్సులో ఆట్టే భారాన్ని వహించలేక పోతున్నానమ్మా! ఎవరికేమి అవసరమో నీకు చెప్పనవసరం లేదు' అని నిష్క్రమించారాయన కళ్ళు తుడుచుకుంటూ.

'అమ్మ దొంగా! ఎంత [illegible] మాడావ్? సారథిగారితో డబ్బు తెప్పించావన్నమాట. వదిలింది ఆ రంజని పీడ. లేకపోతే తండ్రిని పంపించి పెద్దగొడవ జేద్దామను కుంది. నిన్న ఆయనవచ్చి వాళ్ళ కివ్వవలసిన రెండువేలూ యివ్వమని కూర్చున్నా డొదినా! సమయానికి నాన్నగారి పరువు కాపాడావు?'

అన్నది మాధవి.

'సరే! పద. వంట యింకా పూర్తి గాలేదు' అంటూ వంటింట్లోకి దారి తీసింది భానుమతి.

లోపల కృష్ణమోహన్, సారథీ మాట్లాడు కుంటున్నారు.


భోజనాలు పూర్తయిన తర్వాత భానుమతి, సారథినితీసికొని డాబాపైకి వెళ్ళింది.

'వూ! అయితే' నా వుత్తరం అందటంవల్లనే నువ్వు ఇటలీనుంచి వచ్చావన్నమాట' అన్నదామె కుర్చీలో కూర్చుంటూ.

'అవునక్కా! ఎందుకో మనదేశం రావాలన్పించలేదప్పటివరకు కానీ నీజాబు చూసేసరికి నేనేదో పొరపాటు చేశానన్పించి యిక క్షణంకూడా అక్కడ వుండలేనన్పించింది'

'అంతగా కదిలించిందా రఘీ నీనా జాబు?'

'అందులో చివరవ్రాశావు. ఏమిటది? ఆ—సారథి! అమ్మ జ్ఞాపకందాని అర్భకుడైన తమ్ముడొక డున్నాడంటే యీ సి



అక్కయ్యకు ఎంతో బాధగా వుందిరా !' విజంగా ఏడ్చేశానక్కా ఆ వాక్యం చదవ గానే. అవును. పుట్టి పెరిగిన దేశాన్ని కాదని ఆ విదేశంలో మనవిగాని ఆచారాల మధ్య ఎంతకాలం అలావుండాలి ? నా

మాతృదేశానికి నా స్వల్ప విజ్ఞానాన్నెందుకు పంచగూడదు అనుకున్నాను'

'వూ ! అమ్మా వాళ్ళేమంటువ్నారు'

'ఒక్కగా నొక్క కొడుకును తల్లికి చేరువగా వుంచ గలిగినందుకు నీ కెంత గానో ఋణపడి వున్నానని చెప్పమంది అమ్మ' అన్నాడు సారధి.

'అన్నయ్యదగ్గర కెళ్ళావురా రధీ ?'

'లేదు. అన్నయ్యే వచ్చాడు. నాతోపాటు యిక్కడికి రావాలనుకున్నాడు. మళ్ళీ ఎందు కనో రాలేనురా ! అని ఇంగా వుత్తరం నీ కివ్వమన్నాడు' అంటూ సారధి జాబును భానుమతి చేతికిచ్చాడు.

ఆమె మడతవిప్పి సారధికిచ్చి చదవ మన్నది.

'భానూ !'

ఎందుకు నీ అన్నయ్య రాలేకపోతున్నాడో గ్రహించ గలవనుకుంటాను. ఈ నా అప రాధానికి శిక్ష విధించవు నువ్వు. జరిగిన సంగతి యిది.

మొదట ఏలూరులోనే కృష్ణమోహన్ వాళ్ళ కుటుంబం వుండేది. ఏడవతరగతి నుంచి కృష్ణ, వేమూ క్లాస్‌మేట్స్ మయ్యాం. అన్ని సబ్జక్టుల్లోనూ ఫస్టు వచ్చేవాడు కృష్ణమోహన్. అదీగాక ఎంతో శ్రావ్యంగా పాడేవాడు, రానురాను మా యిద్దరి మధ్యా మైత్రి ప్రగాఢమైంది. రాత్రి వాళ్ళయింటికి వెళ్ళి చదువుకుని ఒకోనాడు అక్కడే నిద్రపోయేవాణ్ని.

తర్వాత తొమ్మిదవ తరగతిలో వుండగా హైద్రాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ వచ్చి కృష్ణ విడిపోయాడు ఎంతో బాధగా. కానీ మామధ్య వుత్తరాలు ఆ మనోవ్యధను కొంతవరకు తగ్గించాయి.

యస్. యస్. యల్. సి. లో తనకు ఏవిధంగా దృష్టి పోయిందీ చెల్లెలిచేత వ్రాయించాడు. నాకీ లోకమంతా అంధ కారమయం అన్పించిందాసంగతి తెలియగానే.

ఎంతో తెలివిగలవాడు. ఉజ్జ్వల భవి ష్యత్తు వున్నవాడు. ఇలా అంధుడిగా కృంగి పోతున్నాడే అని బాధతో విలవిల లాడి పోయింది నా హృదయం.

గుమాస్తాగా యీ ప్రపంచంలో జీవి తాన్ని గడుపుతూన్న వాళ్ల నాన్నగారికిది అశనిపాతమే అయ్యింది.

వెళ్ళి వాడిని చూడాలని తహతహ లాడింది మనస్సు. కళ్ళనిండుగా విజ్ఞాన తృష్ణ' అన్నట్లు మెరిసేవి వాడికళ్ళు. కానీ యిపుడా కళావిహీనమైన కళ్ళను చూచి బ్రతకలేనేమోనని ఎంచి ఆగి పోయాను. ధైర్యం చెబుతూ జాబు

ప్రాణాను. కానీ ఒకసారి వెళ్ళక తప్పలేదు

కృష్ణ చెల్లెలు మాధవి వివాహం చేసికోనని పట్టుబట్టింది. కారణం కృష్ణకు తోడు ఎవరూ లేరని తండ్రి వృద్ధుడయ్యాడనీ తండ్రి ఏమీ అనలేక బాధను దిగ్రమింగాడు కానీ కృష్ణ సహించలేక పోయాడు.

'ఒరే! రవీ! యీ గ్రుడ్డివాడి కోసం పచ్చని జీవితాన్ని చేజేతులా నాశనమై పోవడం నా కిష్టంలేదురా!

అటు నాన్న, యిటు మాధవి! యిద్దరి జీవితాలు నా ఒక్కడికోసం నలిగిపోవటం భరించలేను నన్నెక్కడైనా అనాథ శరణాలయంలో చేర్పించరా! నీకాళ్ళకు మ్రొక్కుతాను!' అని వలవల ఏడ్చాడు

'ఇంకా నీ రవికాంతుడు బ్రతికేవున్నాడురా! నీ కంత దుస్థితి రానీయను మా చెల్లాయి భానుమతి నిస్తాను' అనేశాను

ఎందుకలా అన్నానో, అసలెలా అనగలిగానో నాకే తెలియదు కానీ అన్నాను ఇక మాట త్రిప్పగా లేదు ఆలోచించిన కొద్దీ పిచ్చివాణ్ణి అయిపోతూన్నట్లనిపించింది సాహసించి వివాహం జరిపించాను

భానూ! నిరాశతో నిండి కుమిలి పోతూన్న కృష్ణ హృదయాన్ని లాలించి నవ్వించి, మనిషిగా రూపొందించగలనన్న విశ్వాసంతో చేశానా పని కానీ అందుకు నా కర్హతలేదు అందుకే యింతగా బాధపడిపోతున్నాను

క్షమించమని అడగడానికూడా అర్హత లేదేమోనాకు?

శుభకాంక్షలతో

అన్నయ్య

సారథి కళ్ళు వత్తుకున్నాడు రుమాలుతో లేఖను మడుస్తూ.

'జరిగిందే జరిగిపోయింది. ఇపుడు బాధపడడంవలన వచ్చేదేమీలేనపుడు బాధపడకూడదురా రవీ!',

సరే! ఆపరేషన్‌వల్ల దృష్టి వస్తుందని నమ్మకం వుందా రవీ?'

ఆమె తిరిగి మామూలుమనిషిగా ప్రశ్నించింది.

'నిజాన్ని దాయడం కొన్నిసార్లు మంచిదిగాదక్కా! నాకేమంతగా ఆశ కన్పించడంలేదు. పైగా ఆపరేషన్‌వల్ల ప్రమాదంకూడా జరుగుతుందనిపిస్తుంది.. ఆయినా—ప్రయత్నిద్దాం. ఇక్కడే మా ప్రిన్సిపాల్ హాస్పిటల్ ఓపెన్ చేశారని వ్రాశారు ఆయన ఐ స్పెషలిస్టు ఎన్నో సంవత్సరాలు నేత్రవ్యాధులను గురించి విదేశాల్లో వుండి పరిశోధనలు చేశారు' అన్నాడు సారథి

కొంతసేపటివరకూ భానుమతి మౌనంగా వుండిపోయింది.

'సరే! పెళ్ళి, గిళ్ళి వద్దనుకుంటున్నావా రవీ!' అన్నదామె స్నిగ్ధంగా హాస్యం చేస్తూ

ఆమె సంయమనశక్తికి ధన్యవాదాలర్పించాడు సారథి లోలోన

'అందుకింకా నీతమ్ముడు అర్హుడేనన్న విశ్వాసం నీలోవుందా అక్కా?'

'అక్క పిలుపును ఆజ్ఞగా భావించివచ్చిన తమ్ముడెందుకు పనికిరానివాడంటే ఎవరూ విశ్వసించరు'

ఆమెవంక ముగ్ధుడై చూస్తూ అన్నాడతడు

'నాకింత తరగని విలువైన అనురాగ సంపద వున్నదని నేనాడూ వూహించనేలేదు'—

'అయితే ఒకషరతు'

ప్రశ్నార్థకంగా భానుమతి అతనివంక చూసింది

'ఆ అమ్మాయి నీకు నచ్చాలి'

'కాపురం చేసేది అక్కగాదురా!',

'కావచ్చు—ప్లానుగీసిన వ్యక్తికి భవనం నచ్చితే అందులో వుండవలసిన వాళ్ళకూ నచ్చుతుంది' అన్నాడతడు

'అంత ప్రగాఢ విశ్వాసం వుంటె రెండు నెల లిక్కడేవుండిపో రవీ!'

'అయితే—'

'ఇక షరతు అంగీకరించబడవు—' అని భానుమతి ఏదో అంటూండగానే మాధవి వచ్చి పిలిచింది.

'వదినా! వీరా స్నేహితురాలు శ్యామల..'

'వచ్చిందా! రవీ! వస్తానివ్వాడే రాత్రికి వస్తున్నానని స్టేషనుకు రమ్మని వ్రాసింది. వెళ్ళలేకపోయాను.

అగ్ని గుండమైపోతుందిక అసలే ఆగ్రహానికి తోబుట్టువు మాధవి! రవికి ప్రక్క అదివేసి, మంచినీళ్ళు పెట్టరా' అంటూనే భానుమతి మెట్లు దిగి వెళ్ళిపోయింది

మాధవికి వదినపైన ఆగ్రహం నిండుకొచ్చింది

'రండి! మాధవీ! కూర్చోండి' కుర్చీ యువతలకు జరిపాడు సారథి.

జీవితంలో కుర్చీమీద కూర్చోవడం అదే మొదటిసారయినట్లు కూర్చున్నది మాధవి.

'అరే! ఏమిటంత సిగ్గుపడుతున్నారు? మహాగడుసుదరకం అని వ్రాసిందే అక్క'

మాధవి నోటికెవరో వాగ్బంధనం చేసినట్లయింది

'అక్కనాకు పెద్దశిక్షే విధించింది. రెండునెలలు వీ యింట్లోవుండి పొమ్మంది' అన్నాడతడు.



పాపం వాడలా ఎలా ఇంటికి వెళతాడ్రా? డ్రైవరూ బస్సును మాత్రం ఇచ్చేద్దాం!

రాగమయి

'మంచిదే' అని అనగలిగింది మాధవి ఎంతో ప్రయత్నంమీద.

'ఏది మంచిదంటారు? నన్నలా శిక్షించడమా?'

తింటూ నవ్వేశాడతడు.

మాధవి పెదవులపై చిరునవ్వు మెరిసింది.

'ఎందుకని శిక్ష అనుకోవలసి వచ్చిందో చెప్పమంటారా? ఉదయం ఏడుగంటలగ్గాని నిద్రలేవలేని ఈడాక్టరు ఇక్కడ అయిదింటికేలేచి స్నానసంధ్యాదులన్నీ పూర్తిగావించుకోవాలి. లేకపోతే కాఫీ గాదుగదా నీటిచుక్క గూడా యివ్వదక్క.

ఒకవేళ ఆలస్యంగా మేల్కొన్నా ననుకోండి. ఇక అక్క నా ముఖంవంక చూడదు. రఘీ! అని గాదుగదా — డాక్టరుగారూ అని కూడా పిలువదు. 'ఏమండీ?' అని ఏ దూరపు బంధువునో పరామర్శించినట్లు పలకరిస్తుంది.

అసలు అక్క మనస్తత్వం చిన్నతనం నుంచీ యింతే-చిన్నతనంలో ఏం జరిగిందో తెలుసాండీ!'


అతడు వుత్సాహంతో చెప్పకుపోతున్నాడు.

'అక్కా నేనూ కలిసి వెళ్ళేవాళ్ళం స్కూలుకి. ఒకరోజున మా క్లాసులో మాష్టారు నిద్రబోతున్నారు. నాకోకొంటె ఆలోచన కలిగింది. లేచివెళ్ళాను. ఆయనకు పిలకలేదు. అందుకని చక్కగా చాచుకుని వున్న ఆయన రెండుకాళ్లనూ టేబుల్ క్కట్టేశాను. తర్వాత మాష్టారు లేవబోయారు. ఎలాలేస్తారు? కుర్చీతోపాటే క్రిందబడ్డారాయన. ఈ కొంటెపని అక్కకు తెలిసింది.

తర్వాత నాతో సరిగ్గా వెలరోజులు మాట్లాడ లేదనుకోండి. నా వంకచూస్తే పాపం చుట్టుకుంటుందేమో అన్నట్లు వే యెదురవగానే తలవంచుకుని వెళ్ళిపోయేది. ఇక వుండలేక ఒకనాడు ఏడ్చేశాను, తప్పే చేశానక్కా! క్షమించు. ఇంకెప్పుడూ అలా చేయనని. 'అప్పటిగ్గానీ అక్కమనస్సు కరగలేదు' అన్నాడతడు.

'నిజమే వదినకు హద్దుమీరడం నచ్చదు' అని మాధవి లేచి దుప్పటిపరచి, మంచినీళ్ళకూజా, గ్లాసూ దగ్గరుంచి వెళ్ళిపోయింది. (ఇంకావుంది)

బలము మరియు శక్తి కోసం—బోర్న్‌విటా!



బోర్న్‌విటా రుచి సాటిలేనిది..



ఇందుకు కిటుకు—కోకో!


కోకో, పాలు, పంచదార మరియు మాల్ట్‌తో విశ్లేషితమైన పద్ధతి ప్రకారం మిశ్రణము చేసిన ఫలితము. అధిక శక్తి నిచ్చే పానీయము—బోర్న్‌విటా! బోర్న్‌విటాను వేడి పాలలో కలపండి. ఈ రుచికరమైన పానీయము వలన శక్తి మరియు బలము పొందండి.

బలము, శక్తి మరియు రుచి కోసం

క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా

మల్లన్న మంత్రి పట్టపుటేనుగు

కౌశల్య



ఒకప్పుడు రాజు కొద్దిమంది భటులతో కలసి వేటకు వెళ్లాడు. అడవిలో దక్షిణదేశపు సైనికులు రాజును ఆకస్మికంగా ముట్టడించి బంధించివేశారు. వారు రాజును తమ రాజధానికి తీసికొని వెళ్లారు రాజును నిర్బంధంలో నుంచి తప్పించడానికి మల్లన్న మంత్రి ప్రయత్నిస్తాడని దక్షిణదేశపు రాజు ఊహించాడు. అందుచే రాజును దూరదేశానికి పంపివేయడానికి దక్షిణదేశపు రాజు నిర్ణయించాడు.

రాజును తీసికొని ఆగ్నేయదేశానికి వెళ్లవలసినదిగా దక్షిణదేశపురాజు కొంత మంది భటులకు ఆజ్ఞ యిచ్చాడు. రాజును తీసికొని బయల్దేరే ముందు దక్షిణదేశపు భటులతో యిలాగ అన్నాడు.

'దారిలో రాజును తప్పించడానికి మల్లన్న మంత్రి ప్రయత్నం చేయవచ్చును. అటువంటి ప్రయత్నం యేదైనా జరిగితే వెంటనే వీరు రాజును చంపివేయాలి'


ఈ సంగతి అంతా మల్లన్నమంత్రికి తెలిసింది. రాజును దూరదేశానికి తీసికొని వెడుతున్న దక్షిణదేశపు సైనికులను ముట్టడిస్తే రాజుకు ప్రమాదం జరుగుతుంది. కనుక యుక్తిమార్గాన్నే అనుసరించా లనుకొన్నాడు మల్లన్న మంత్రి.

దక్షిణదేశపు సైనికులు రాజును తీసికొని ఒక అడవిగుండా వెడుతున్నారు. వారికి అక్కడ బంగారపు నాణేలు ఉన్న సంచులు కన్పించాయి. ఆ సంచులు గుట్టలు గుట్టలుగా పడి ఉన్నాయి. దక్షిణదేశపు సైనికులు ఆ బంగారపు నాణేలను తీసుకోవడంలో ఉండిపోయారు.

రాజుకు కాపలా కాస్తూ యిద్దరు భటులు మాత్రం రాజువద్ద ఉన్నారు. ఇంతలో ఒక యేనుగు ఘీంకారం చేస్తూ అక్కడకు వచ్చింది. ఆయేనగు సరిగ్గా తమ వైపే రావడాన్ని రాజుకు కాపలాగా ఉన్న భటులు చూసి భయపడ్డారు వారు యేనుగుకు రాజును వదలివేసి దూరంగా పారిపోయారు. అప్పుడు ఆ యేనుగు రాజును తొండంతో చుట్టి వెనుకకు తీసికొని పోయింది.

ఈ అవకాశం కోసమే కాచుకొని మల్లన్న మంత్రి సైనికులతో సహా అక్కడ దాగుకొని ఉన్నాడు. తమ పట్టపుటేనుగు రాజును దూరంగా తీసికొని వెళ్ళిపోగానే వారు దక్షిణదేశపు సైనికులను ముట్టడించారు. దక్షిణదేశపు సైనికులు తక్కువగా ఉండడం వలన వారు మల్లన్న మంత్రికి లొంగిపోయారు. మల్లన్నమంత్రి సైనికులు అంతకు ముందు తాము అక్కడ ఉంచిన బంగారపు సంచులను స్వాధీనం చేసుకొన్నారు.

మల్లన్న మంత్రి, రాజు, భటులు పట్టపుటేనుగుతో తమ పట్టణానికి సురక్షితంగా తిరిగి వచ్చారు. రాజు మల్లన్న మంత్రి ఉపాయాన్ని మెచ్చుకొన్నాడు. ●



కష్టాల వల్లనే మేలు



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

వెనకటికి ఒక వూళ్లో ఒకసభ జరపడానికి ఏర్పాటుచేశారు మొదట దైవ ప్రార్థన చెయ్యడానికి ఆ వూళ్లో ఒక విద్వాంసుణ్ణి ప్రార్థించారు. అతడు స్వార్థపరుడు చీకూ, చింతా లేనివాడు, అన్నాడుగదా—'ఏవో కష్టాల్లో వున్న వాళ్లు అవి తొలగిపోడానికి దేవుణ్ణి ప్రార్థించాలి గాని, నా ఖర్మం ఏంకాలింది దేవుణ్ణి స్తుతించడానికి? దానివల్ల నాకేమైనా ప్రయోజనం వుండాలి రెండు రూపాయలిస్తే మీరు కోరినట్లు దైవ ప్రార్థన చేస్తాను' అని

అతన్ని మనం తిట్టుకున్నా, ఆ మాటలో కొంత వాస్తవం లేకపోలేదు ఆపదలు సంభవించినప్పుడే దేవుణ్ణి ప్రార్థిస్తూవుండడం, భక్తిని ప్రదర్శించడం జరుగుతున్నది ఆపదలు తప్పిపోవడానికి ఎలాటి మొక్కులయినా చెల్లించడానికి పూనుకుంటుంది జనం తిరుపతి వెంకటేశ్వర స్వామికి వెల్లుబడి అవుతున్న మొక్కుబళ్లే దీనికి తార్కాణం

ఒక యథార్థ భక్తుడన్నాట్ట—

'విపదః సంతు నః శశ్వ

ద్యాసు సంకీర్త్యతే హరిః—అని.

(మనకు తరుచుగా కష్టాలు వస్తూవుండడమే మంచిది ఏమంటే—కష్టాలు వచ్చినప్పుడే భగవంతుణ్ణి స్తుతించడానికి వీలుంటుంది) అందువల్లనే భగవంతుడు తన భక్తులకు కష్టాలు కలిగిస్తూ వుంటాడని పెద్దలు అంటారు

కుచేలుడు నిర్భాగ్య దరిద్రుడు ఆతనికి సంతాన సంపదమాత్రం సమృద్ధిగా వుంది బిడ్డలకు ఒకపూట అయినా కడుపునిండా తిండి పెట్టలేనితల్లి వాళ్లను చూసి పడే పరితాపం యింతా అంతా కాదు. తండ్రిమాత్రం ఏమీ పట్టించుకునేవాడు గాదు ఎప్పుడూ భగవంతునే ప్రార్థిస్తూ తమకు ఎంత ప్రాప్తమో, అంతే లభిస్తూవుంటుందని భార్యను సముదాయించేవాడు


ఆమె యెంతకాలం సహిస్తుంది? పతికి ఎదురాడి యెరగని ఆ యిల్లాలు ఒకనాడు 'మీ రిలాగున 'మనప్రాప్తం యింతే' అని అనుకుంటూ కూర్చుంటే లాభం యేమిటి? యాదవ ప్రభువైన శ్రీ కృష్ణుడు మీకు సహాధ్యాయి కదా! ఆయనవద్దకు వెళ్లి మన పరిస్థితులు తెలిపితే యేమైనా యిస్తాడుగదా!' అని బలవంతంగా ద్వారకకు ప్రయాణం చెయించింది విధిలేక [illegible] కుచేలుడు ద్వారకకు వెళ్లాడు శ్రీ కృష్ణుని దర్శనం అవుతుందనికూడా అతడు [illegible]. శ్రీ భగవానుడు ఎక్కువ ఆప్యాయంతో గొప్పగా గౌరవించాడు. కుచేలుడు తాను వచ్చినపనిని నోరువిప్పి చెప్పలేకపోయాడు. శ్రీకృష్ణుడు 'వచ్చినపని యేమిటి?' అని అడగనూ లేదు.

తాను బయలుదేరినప్పుడయినా ఏమయినా ఇస్తాడేమో అని అనుకున్నాడు కుచేలుడు! 'పోయివస్తా' నని అనగా 'సరే' అని సాగనంపాడు కానీ— ఏమీ యివ్వలేదు.

తిరిగివస్తూ కుచేలుడు అనుకున్నాడు— 'నా సంగతి శ్రీ కృష్ణుడు తెలిసికొనలేదా? నే చెప్పవలెనా? తెలిసీకూడా — ఏమీ యివ్వకుండా పంపివేశాడంటే — ఇందులో రహస్యం వుంది. నాకు ఐశ్వర్యాన్ని అనుగ్రహిస్తే — ధనమదాంధుడనై తన్ను స్మరించడం మానివేస్తానేమో అనే సందేహంతోనే—ఏమీ యివ్వడం మానివేశాడు! చాలా మంచిపని చేశాడు. నాకు భగవత్స్మరణ ముఖ్యం, సంపదకాదు' అని

కుచేలుని ఊహ ఎంతో ఉచితమైనది!

భక్తుని కష్టాలు చూడలేక—కుచేలునికి తెలియకుండానే సంపదతో తులతూగించిన విషయం వేరు! ●




నారయ్య నిరాహార దీక్ష
తాళ్లూరు
నాగేశ్వరరావు

బస్తీమీద సవాల్ చేయదగ్గ మనిషి ఛేర్మన్ గారు తమన్న అరచేతిలో అరటిపండు లాగ ఆడించ గల అధికారిణి ఆయనగారి భార్యామణి "లక్ష జనాభా గల ఈ బస్తీకి [illegible] చక్రవర్తిని నేనే" అని ఛేర్మన్‌గారు అనుకుంటే, ఆ చక్రవర్తికి ముక్కుతాడులాంటిది తను అని ఆవిడ అనుకోవడంలో ఆశ్చర్యం లేదు. వీళ్ళిద్దరూ వైకుంఠయాత్ర చేస్తూనుంటేగా ఎర్రబోసుకుపోడానికి ఒక చెయ్యి వంటే కారణమని నారయ్య అనుకోవడంలో కూడా మరి అబ్బురం లేదు.

అరవై యేళ్ళ పండు వయస్సులో, వస్తర పీనుగాయ రంగులో, కొంగ ముక్కుతో, కోతి కళ్ళతో, కుమ్మ మోపులతో, పొందూరు ఖద్దరు దుస్తులతో ఛేర్మన్‌గారు నిరుమల బస్తా బరువుంటే అంతకు అయిదేళ్ళ తక్కువ వయస్సులో, మేలిమి బంగారు రంగులో, సూదిముక్కుతో, సోగ కళ్ళతో, సొగసైన కంఠంతో, కంచి పట్టు దుస్తులతో ఛేర్మన్‌గారి భార్య ఎంపెదార బస్తా బరువున్నది. ఈ రెండు బస్తాలనూ మించిన బరువు వంట మనిషి నారయ్యది. రెండేళ్ళ క్రితం దూది ఏకులా ఆ ఇంట్లో ప్రవేశించి, ఇప్పుడు దుక్క ముక్కలా తయారైనాడు.

ఆ సాయంత్రం— సూర్యుడు పడమటి దిక్కున దిగజారుతున్నాడు. మెత్తని తెల్లని ఎండ పిస్సగిల్లులాంటి కొబ్బరి చెట్ల నీడలు పొడుగ్గా పెరిగిపోతున్నాయి. మేడముందు గార్డెన్‌లో రంగు రంగుల పువ్వులన్నీ టింగురంగా నవ్వుతున్నాయి. వాటి మధ్య ఛేర్మన్‌గారు ప్రేంకుర్చీలో కూర్చుని పిల్లవయ్యుర్ని ఫలహారం చేస్తూ పేపరు చదువుకుంటున్నారు. ఆ వేళప్పుడు నారయ్యను వంటగదిలోంచి బయటకు విసిరి వేసింది ఛేర్మన్‌గారి సతీమణి పుచ్చు వంకాయను విసిరి వేసినట్టుగా.

ఛేర్మన్‌గారు పేపర్లోంచి మొహం తప్పించి చివుక్కున చూశారు. మెత్తని తెల్లని ఎండ మరీ తెల్లమొహం వేసింది. పడమటి దిక్కున దిగజారే సూర్యుడు క్షణం సేపు నిలబడి చూశాడు. కొబ్బరి చెట్ల నీడలు క్షణంలో సగం సేపు స్తంభించాయి. గార్డెన్‌లోని రంగు రంగుల పువ్వులన్నీ నవ్వడం నిలిపివేశాయి. ప్రేంకుర్చీ ప్రక్కమాపులు చూసింది.

"ఛీ! వెధవా! మళ్ళీ ఇంట్లో అడుగుపెట్టావా నీ ఎముకల్లో సున్నం రాలుస్తాను. ఈ దొంగపని ఎన్నాళ్లనుంచి సాగిస్తున్నావ్?" అంటూ ఛేర్మన్ గారి ధర్మపత్ని నారయ్య మాటా మాట్లే మటిక్కి మారెడు ఎదంగా విసిరి కొట్టింది.

ఆ మాటా మురెడు చంక నొక్కుకొని, జుత్తు ముడిని బిగించి, లోపల్నించి మెడకు గాలంగా కట్టుకొని పరిచరలాడుతూ బయటి కెళ్ళాడు నారయ్య. నన్ను ఉద్యోగంలోంచి తీసి వేయడానికి వీళ్ళెవరు అధికారం ఉన్నదనుకుంటూ.

"ఏం జరిగిందే సుందరం?" అన్నాడు ఛేర్మన్ గారు కుచ్చు మీసాల్ని విలాసంగా దిద్దుకుంటూ. — "ఇంకా ఏం జరగాలి! వాడొక్క దొంగ వెధవ. కూరగాయల్లో కమీషన్ కొడుతున్నాడు. బంగాళా దుంపలు కిలో రూపాయిన్నర అన్నాడు. బెండ కాయలు కిలో రూపాయి అరవై పైసలన్నాడు. వంకాయలు కిలో రూపాయి పావలా అన్నాడు. నేను ఫోను చేసి కనుక్కుంటే— బంగాళాదుంపలు కిలో రూపాయీ, బెండకాయలు రూపాయి పది పైసలూ, వంకాయలు రూపాయీ! ఇట్లా ఎన్నాళ్ల నుంచి కాజేస్తున్నాడో! ఇంట్లో వంట సరుకులు కూడా కట్టె పుల్లల్లా తరిగిపోతున్నాయి. కిలో జీడిపప్పు వారం రోజులు రావడం లేదు. కిలో పంచదార మూడు రోజులు రావడం లేదు. బియ్యం, ఉప్పులూ, పప్పులూ అన్నీ ముందుగానే అయిపోతున్నాయి. వీడేదో మారు బేరం పెట్టి మన కళ్లల్లో కొత్తకారం కొడుతున్నాడు. ఇంకా ఈ దొంగ వెధవ మన ఇంట్లో వుంటే ఇల్లు నేలా నికి రాక తప్పదు. అందుచేతనే వెధవను బయటికి వెళ్లగొట్టాను" అన్నది ఛేర్మన్‌గారి చిన్నది ఆసలు పెడుతూ.

ఛేర్మన్‌గారు ఆవిడ చేసిన పనికి ఆమోదముద్ర వేస్తున్నట్టుగా చిన్నగా నవ్వి వూరుకున్నారు.

ఇంకా— సూర్యుడు పడమటి దిక్కున సొంతం నిష్క్రమించ లేదు. ఎండపొడలు జరగడం మాన లేదు. గార్డెన్‌లో ప్రేంకుర్చీల్లో ఛేర్మన్‌గారూ, ఆయన భార్యగారూ కూర్చునే ఉన్నారు. ఛేర్మన్ గారి మేడ ముందు నుంచి చైనావాళ్ళ తుపాకులు పేల్చినట్టుగా ఒక్కసారి నినాదాలు వినిపించాయి.

"ఛేర్మన్‌గారి అధికార దౌర్జన్యం నశించాలి"

"ఛేర్మన్‌గారి అన్యాయాన్ని అరికట్టాలి"

"నారయ్యను మళ్లీ పనిలోకి చేర్చుకోవాలి"

"వంట మనుషుల హక్కుల్ని కాపాడాలి"

"నారయ్యకూ జై"

చెట్టంత మనిషి ఛేర్మన్‌గారు చెక్క తుపాకీ లాగ ఎగిరి పడ్డాడు. అలివేణి బాణలాంటి ఆయన భార్య నీటి బుడగలాగ నీరసపడి పోయింది.

మేడముందు ఎండప్పైన ప్రహరీగోడ ఉంది ఆ గోడకు ఒకటే పెద్ద గేటు ఉంది. ఆ గేటు ముందు నారయ్యా, మరి పదమూడు మంది వంట వాళ్ళూ నిలబడ్డారు. భారీ ఎత్తున గేరావ్ ప్రారంభించారు.

"వెధవ మొహాలు పిచ్చి బుద్ధులు. గోల చేస్తే వాడికి మళ్ళీ ఉద్యోగం యిస్తారనా? కాకుల్లా అరిచి అరిచి కొంగల్లా వాలిపోతారు" అన్నాడు ఛేర్మన్‌గారు విసానం మవ్వుకున్నంత తేలిగ్గా.

"వాగి వాగి గొంతునొప్పి పుట్టి వాళ్ళే పోతారు. ఛస్తే మనం వాణ్ణి ఇంట్లోకి అడుగుపెట్టనివ్వొద్దు" అన్నది ఛేర్మన్‌గారి భార్యారత్నం గరిట తిప్పే చేతిని గాలిలో ఆడిస్తూ.

ఛేర్మన్‌గారి మేడ గేటుముందు జనం ఎక్కువయ్యారు. మునిమాపు ముదిరే వేళకు ఆపట్నం వంటమనుషుల సంఘానికి చెందిన సభ్యులంతా ఏవంటగదిలో పనిని ఆవంటగదిలో వదిలేసి, ఫోనుల మీద కబురు అందుకుని, అర్ధగంటలో రెక్కలు కట్టుకుని అక్కడకొచ్చి వాలారు. ఆపట్నం వంట మనుషుల సంఘానికి నారయ్యే ప్రెసిడెంటు. ఆ ప్రెసిడెంటుకు జరిగిన అన్యాయానికీ, అక్రమానికీ, అవమానానికీ ఏ సభ్యుడు సహించ గలడు? కాబట్టి ఆ అసోసియేషన్‌కు చెందిన ముప్పైముగ్గురు వంటొచ్చిన మగవాళ్లంతా ఒక్కమాటమీద నిలబడి, ఒక్క బాటలో నడవాలని నిశ్చయించుకుని, గేటుముందు గగ్గోలు పెట్ట సాగారు.

ఛేర్మన్ గారికి ఖద్దరు లాల్చీ క్రింద చెడపుడు గుండె, చలిచీమలూ, తోక దోమలూ మొదలైన పురుగుజాతి బారులు తీర్చి ప్రాకినట్టైంది. ఫోను తీశారు ఎస్. ఐ. ఇనస్పెక్టరును పిలవడానికి.

"ఆ! మీదంతా చోద్యమండీ! పిచ్చుకమీద బ్రహ్మాస్త్ర మన్నట్టు యీ మాత్రం దానికి ఎర బుట్టల సహాయం కావాలా? చెవుల తోక కుక్కల్లా అరిచి అరిచి గొంతు నొప్పి చేసి వాళ్లే తోకలు ముడుచుకు పోతారు" అన్నది ఛేర్మన్ గారి సహధర్మ చారిణి, వొంటిమీద వాలినగుడ్డి ఈగను తోలినట్టు.

భార్య సలహాను పాటించి ఛేర్మను గారు ఫోను క్రింద బెట్టారు.

అర్ధరాత్రి ఎనిమిది గంటలకు పట్నం వంట మనుషుల సంఘంవారి ఆందోళనా, అల్లరీ జడివాన కురిసి పాడివెన్నెల కాసినట్టు సద్దు మణిగింది.

"కుక్కలు అలిసి పోయాయి" అనుకున్నాడు ఛేర్మన్ గారు.

"కుక్కలు తోక ముడిచి వెళ్ళాయి" అనుకుంది ఛేర్మన్‌గారి అర్ధాంగి.

కాని కుక్కలు అలిసి పోలేదనీ, తోక ముడవ లేదనీ మరునాడు ఉదయం ఎనిమిది గంటలకు ఛేర్మన్ గారికీ, ఆయన అర్ధాంగి గారికీ తేట తెల్లంగా తెలియ వచ్చింది. నారయ్య మూలా కొత్త పన్నాగం పన్నింది. ఆందోళనా, అలజడి కొత్త దార్లు తొక్కాయి.

ఛేర్మన్‌గారి మేడగేటు దురాగ్గా మ్యూనిసిపలిటీ వారి రోడ్డు దాటా [illegible] వేపచెట్టు చుట్టూ ఖాళీ దేశమున్నది. ఆఖాళీ ప్రదేశంలో కదాచిత్తూ [illegible], కొత్త బిచ్చగాళ్ళూ, ఎదురింటి వాళ్ళ గేదెలూ వుండటం కద్దు. ఆరోజు ఆ ఖాళీ ప్రదేశం [illegible] అందులో ఓచిన్న పాక వెలిసింది. నాలుగు వెదురు బొంగులు పాతి పైన [illegible] అడ్డంగా వేసి, వాటిపైన [illegible] తాటాకులు కప్పి, ఓ అట్టముక్క బోర్డు తగిలించాడు. తాటికాయంత అక్షరాలతో "ఛేర్మన్‌గారి దౌర్జన్యానికి నిరసనగా నారయ్య నిరాహారదీక్ష" మరి కొన్ని బోర్డులు కూడా పాక చుట్టూ ప్రేలాడ గట్టారు. ఆబోర్డు లేమిటంటే "నారయ్యను వెంటనే పనిలోకి చేర్చుకోవాలి" "వంటమనుషుల హక్కుల్ని గుర్తించి, గౌరవించాలి" "దేశానికి వంట మనుషుల సేవ అవసరమైనది"

పాకలో ఒంటి నిండా వెల్లవేసి, దానిపైన తెల్లటి దుప్పటి కప్పి, ఆ దుప్పటిపైన నారయ్య బాసెపెట్టు వేసి కూర్చున్నాడు. నీటి ఎద్దుకొంగ కొంగవాలే

అటని కిరు ప్రక్కలా నలుగురు వంటమనుష్యులు కూర్చున్నారు భజన చెక్కలు పుచ్చుకుని.

అందరికంటే ముందుగా అదృశ్యాన్ని ఛేర్మన్-గారి ఇంటిముందు కసిపూడ్చే ఓ పాకీవాడు చూశాడు. అతగాడు వెళ్లి చేర్మన్ గారింట్లో పనిచేసేవాళ్ల మేస్త్రీ చెవిలో దోమలాగ వూదాడు. ఆ మేస్త్రీ అమ్మగారితో విన్న వించుకున్నాడు. అమ్మగారు మేడ ఎక్కి, పిట్టి గోడచెంత నిలబడి, కళ్లంతా వళ్లు చేసికొని చూసి, అయ్యగారి చెవి చకున కొరికింది. అయ్యగారు మేడ మీదుండి దృష్టిం పారించి చూసి, తృప్తి తీరక మేడదిగి గేటుదాకా వెళ్లి మరీ కళ్లారా కళ్లల్లో పొగలు చెలరేగేకోపం కొద్దీ చూశారు. గిరుక్కున ఇంట్లో కొచ్చారు. గడ్డం క్రింద అరచేయి ఆనించుకుని.

"వీళ్లేదో పెద్ద ఎత్తులోనే ఉన్నారు. మనల్ని ఓవూపు వూపాలని చూస్తున్నారు. వీళ్లను పుట్టించిన బ్రహ్మ దిగిరావాలి. ఏమనుకుంటున్నారో వెధవలు!' అన్నాడు ఛేర్మన్‌గారు కుచ్చుమీసాల్ని కసిగా మెలి పెడుతూ.

"గాటాకు చప్పుళ్లకు కుందేళ్లుకాదు భయ పడేది! ఈచమురు కాళ్ల పెద్దమ్మలు మనల్నిరచ్చ కెక్కించ డానికి చూస్తారా? వీళ్ల అంతు చూడా ల్సిందే!" అన్నది ఛేర్మన్ గారి వీరపత్ని కత్తె గ ఎండలా మండి పడుతూ.

తనభార్యకు గోదావరి వరదలాంటి కోపం వచ్చిం దని ఛేర్మన్ గారు గ్రహించారు. ఆవిడకు కోపం వచ్చిందంటే గోడమీద గడియారం గం టలు కొట్టడం మానివేస్తుందనీ, మూడంత స్థుల మేడకూడా ఉయ్యాలవలె అటూ ఇటూ వూగి పోతుందనీ, ఎండా నీడా వెన్నెలా, చీకటీ, చెట్లూ, చేమలూ అన్నీ తమ ధర్మాన్ని మర్చిపోయి విస్తుపోయి చూస్తాయనీ ఆయనకు తెలుసు. అంచు చేతనే వెంటనే పోలీసు స్టేషనుకు ఫోను చేశాడు. పది మంది పోలీసులతో, ఆయుధాల్ని వెంటబెట్టు కుని, అర్జంటుగా ఇంటిముందువచ్చి వాలమని సబ్ ఇనస్పెక్టరుకు ఛేర్మన్ హోదాలో, వ్యక్తిగత మైన పరిచయంతో ఫోనులో చెప్పాడు. ఆక్షణం నుంచీ మేడమీద వరండాలో ప్రేం కుర్చీలు వేయించుకుని, భార్యను సరసన కూర్చోబెట్టు కుని, పోలీసు జీప్‌కోసం ఒక్కొక్క నిముషం ఒక్కొక్క గంటగా ఎదురు త్రోవలు చూడ సాగాడు చేత్రబోలు చుట్టను నోట్లో నిలువుగా పెట్టుకుని.

కాని యస్పై నాయుడు ఆర్చుకుని తీర్చుకుని మందీ మార్బలంతో అట్టహాసం పట్ట పగలుగా ఛేర్మన్‌గారి మేడదగ్గర కొచ్చేసరికి పరిస్థితి గోటితో తీసివేసేంత తేలిగ్గా లేకపోగా, గొడ్డళ్ళు ఉపయో గించినా అదుపులోకి వచ్చేట్టు లేకపోయింది.

మ్యునిసిపల్ కౌన్సిల్‌లో ఛేర్మన్‌గారికి ఎదురు పార్టీ వాళ్లు ఈ అవకాశాన్ని ఎంచక్కా ఉపయో గించు కోవటానికి నిశ్చయించుకున్నారంటే తమ స్వంత పిమల్నీ స్వంతలాభాల్నీ మానుకొని, నార య్యను బలపర్చటానికి నడుంకట్టి, ముందుకొచ్చి మీసాలు దువ్వి ఎలతో నిలబడ్డారు. ఎదురుపార్టీ

నారద...

నాయకుడు అభయహస్తమిచ్చాడు. మీ హక్కుల్ని పరిరక్షించడానికి మాపార్టీ అన్ని విధాలాతోడ్పడు తుందని.

అంతకంటె ఇంకేం కావాలి. నారయ్యకూ, పట్టణ వంటమనుష్యుల సంఘానికీ!.

ట్యూబునిండా గాలికొట్టి బడ్డటు, ఆట బొమ్మకు 'కీ' యిచ్చినట్టు, ఆరిపోబోతూన్నదీపా నికి చమురు పోసినటు అబలంతో,ఆసరాతో,అండతో పటణ వంటమనుష్యుల సంఘ సభ్యులు హెచ్చుగా రెచ్చిపోయి, ఆందోళననూ అలజడినీ అంతకంతకూ అధికం చేశారు. నినాదాలు నింగినీ నేలనూ ఒకటి చేశాయి. అరుపులూ చప్పట్లూ ఆరోద్నము గజ గజలాడిస్తున్నాయి. ఆ టవునుకంతా ఆప్రదేశం మ్యాగ్‌నెట్ ముక్క అయింది. పటణంలోని వంట మనుషులే కాకుండా పనీపాటా లేని ప్రజలూ, అల్లరీ ఆగడంపట్ల ఆసక్తిగల గుంపూ, రౌడీలూ, ఆడుక్కునే వాళ్లూ, మోసగాళ్లూ, మొదలైన జనమంతా అక్కడ చేరారు. అద్దెకు ఓమైకుతెచ్చి ఊరంతా వినపడే స్పీకర్లు పెటి అందులో ఉపన్యా సాలూ, కేకలూ, కోర్కెలూ, జేజేలూ, పాటలూ, పద్యాలూ, ఇల్లాయి నదాలూ క్షణం తీరికలేకుండా ఏక టాకీన దంచ సాగారు.

యస్పై నాయుడూ, పదిమంది పోలీసులూ కాకీదుస్తుల్లో లాఠీకర్రలు పుచ్చుకుని ఉత్సవ విగ్రహాల్లా నిలబడి కళ్యాణంగాచూడటం మినహా యించి ఏమీ చేయలేక పోయారు. లాఠీ చార్జీచేయ డానికీ, బాష్పవాయువును ప్రయోగించడానికీ, లాక ప్పులో పెట డానికీ వీల్లేకుండా నారయ్య నిరాహార దీక్ష శాంతియుతంగా జరుగుతున్నది. మైకులో గొంతులకు చిల్లులు పడుతున్నాయి గానీ చట వ్యతిరేక మైన గోల ఏమీ చేయడం లేదు... వందలకొద్దీ జనం గుమి గూడినా అరాచక చర్యలు కెవ్వరూ దిగడం లేదు.

ఆకాకిగోలనూ, సందడినీ, ఎదిరి పక్షంవారు కొమ్ముకాయడాన్నీ, ఆచిన్న విషయం పటణా న్నంతా ఇటే ఆకర్షించడాన్నీ చూసి ఛేర్మన్‌గారికి చలి జ్వరం వచ్చినంత పనైంది. కాని ఛేర్మన్‌గారి ఆదర్శ పత్నిలో మటుకు అహం, ఆగ్రహాలు హిమాలయ సరిహద్దుల్ని అధిగమించాయి. తొమ్మిది మూడైనా మూడు తొమ్మిదైనా సరే—వాడిన వూతప్పంలాంటి ఆవంటవాడికి లొంగరాదు అని ఆవిడ ఖరా ఖండీగా అన్నది. చేర్మన్‌గారు "అవు నవును" అంటూ గాలి కుంటు తగిలిన గంగిరెద్దులా తల ఆడించారు.

బంగారానికి మెరుగుపెట్టినట్లున్న ఎండ పాద రసంలా తళతళలాడ జొచ్చింది. ఆకాశంలో మబ్బు తునక మచ్చుకైనా లేదు. అంతా కడిగిన గచ్చులా ఉంది.

నారయ్య నిరాహార దీక్ష పూనిన పాకదగ్గరజనం అంతకంతకూఅవగింజవేస్తే రాలనంతగా గుమిగూడు తున్నారు. ఎప్పుడు ఏచిన్న గలాటా అవుతుందా, అప్పుడు జనాన్ని పిట్టల్లా రెల్లు గడ్డిలా చెదర గొటాలా అని పోలీసులు కళ్లల్లో ఆవేశకావేశాల్ని పెంచుకుంటూ కాచుక్కూర్చున్నారు. కాస్త పొగ రేగితే చాలు— గంగాళానికి సరిపడే నీళ్లను గుమ్మరించడమే!

మేడపై పిట గోడప్రక్కగా నిలబడి, అదిరే గుండెతో, బెదిరే ధైర్యంతో మేడముందు గుంపు కేసి చూస్తున్న ఛేర్మన్ గారికి గల గలమంటూ ఫోను గంట మ్రోగడం వినిపించింది. గబుక్కున ఫోనెత్తి చెవిలో దూర్చాడు.

"ఏమిటండీ చేర్మన్‌గారూ! న్యూసెన్సు! వంట వాడు నిరాహారదీక్షేమిటి? ఏదో త్వరగాసర్దుబాటు చేయండి. టవున్లో వంటవాళ్లంతా నిరవధికంగా సమ్మెచేస్తున్నారు. మావంటవాడూ ఆసమ్మెలో పాల్గొన్నాడు. ఇవాళ మా ఆవిడ అవస్థ వర్ణనా తీతం." అంటూ మ్యునిసిపల్ కమీషనరు ఫోనులో అరిచాడు.

అదేవిధంగా ఓగంటలో— డి. వై. యస్. పీ, ఇనకం టాక్సు ఆఫీసరు, గవర్నమెంటు డాకరూ, సబ్‌జడ్జీ,కోర్టు మున్సబూ, ఫ్యాకరీ ఇనస్పెకరూ, లేబరు ఆఫీసరూ, ఆర్. డి.వో, తహశీలుదారూ, కాలేజీ ప్రిన్సిపాలూ, ఇద్దరుముగ్గురు కౌన్సిలేర్లూ ఛేర్మన్ గారికి ఫోను చేశారు, వెంటనే వ్యవహా రాన్ని పరిష్కరించ వలసిందిగా , నిరాహారదీక్ష విరమించే ఏర్పాట్లు చేయించ వల్సిందిగా, తద్వారా వంటవాళ్ల సమ్మెను మానిపించ వల్సిందిగా. లేదా తమ భార్యల వంటలతో తమ ఆరోగ్యాలు పాడవు తాయనీ, ఆమీదట ఆఫీసులకు సెలవులుపెటాల్సి వస్తుందనీ, పరిపాలనా వ్యవహారాలూ, ప్రజాజీవిత కార్యక్రమాలూ కుంటు బడతాయనీ.

ఛేర్మన్‌గారు ఆమధ్యాహ్నానికి గాలి పోయిన రబ్బర్ బెలూన్‌లా చప్పగా కుర్చీకి అంటుకు పోయారు. పెద్దసమస్య వచ్చి పడింది. కౌన్సిలేరుగా ఫారం వేసినప్పుడూ, గెలవడానికి ఇనప్పెటె న నుంచి కరెన్సీనోట్ల కటలు తీస్తూన్నప్పుడూ, ఆకరెన్సీ నోట్లను ప్యాంపెట్లలా ఓటర్లమీద వెదజల్లి నప్పుడూ, చేర్మన్‌గా నిలబడదామని నిశ్చ యించుకున్నప్పుడూ, మళ్లీ ఇనుప్పెటె తెరిచి ఒక్కొక్క కౌన్సిలర్‌ను ఇరవైవేల చొప్పున కొన డానికి పైకం తీసినప్పుడూ, ఆడబ్బును తన చేతుల మీదుగానే పువ్వుల్లో పెటి వాళ్ల ఓట్ల కోసం యిచ్చినప్పుడూ, కౌన్సిల్ మీటుంగుల్లో తన చేత ఎదురు పక్షంవాళ్లు ముప్పతిప్పలు పెటి మూడుచెరువుల నీళ్లు త్రాగించినప్పుడూ తను యింతగా బాధపడలేదు. అలజడి పడలేదు. ఆలోచించలేదు. కాని ఇప్పుడేం చేయాలి? అదే ప్రశ్నను భార్యను అడిగాడు ఛేర్మన్‌గారు.

"మీకెందుకు మీరు నామాట మీదనిలబడి గటిగా వుండండి. ఇంతపెద్ద బస్తీకి మీరు ఛేర్మన్ అయివుండి, వెధవది ఓవంటవాడికి లొంగి పోతే — మన పరువుప్రతిష్ఠలు తిరగ మోతలో కరివేపాకు రెబ్బల్లా మాడిపోవూ! ఇంకా మీరు ఛేర్మన్ గిరీ చేసిన లాభమేమిటి, ఛేర్మన్‌గారి భార్యగా నేను బ్రతికి మటుకు ప్రయోజనమేమిటి".

అంటూ ఛేర్మన్‌గారి కళత్రం కాఫీ రాగంలో దీర్ఘం తీసింది

ఛేర్మన్ గారు గుండె ధైర్యానికి అర్జీ పడేసి, గమ్మున కూర్చున్నారు గుండెను గుప్పెట్లో పెట్టుకుని భార్యమాట జవదాటే దమ్మూ, ధైర్యమూ ఆయనకు లేవు ఆయనపని నిజంగా ఎట్లావుం దంటే అడకత్తెరలో పోక అంటారే, అట్లా ఉంది అక్షరాలా!

ఆరోజు సూర్యుడు పడమటి దిక్కు మొహం చూడగానే పట్టణంలో పెద్ద ఊరేగింపు బయలు దేరింది అందులో పట్టణంలోని వంటవాళ్ళూ, సానుభూతిపరులూ, సలహాదారులూ, సహాయకులూ మొదలైన వారంతా పాల్గొన్నారు కేకలతో, అరుపులతో, నినాదాలతో సందడి సందడి చేశారు ఒక్కొక్క వంటవాడూ ఒక్కొక్క అట్టముక్క చేతబట్టుకున్నాడు— చేర్మన్‌గారి అన్యాయాన్నీ, దౌర్జన్యాన్నీ బట్టబయలు చేస్తూ, ఊరేగింపు అనంతరం చేర్మన్ గారి మేడ ముందు వేపచెట్టు క్రింద, నారయ్య నిరాహార దీక్ష పూనిన చోట దగ్గర గొప్ప బహిరంగసభ చేయబడింది ఆ సభలో, మ్యునిసిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష సభ్యుల నాయకుడూ, సంజకెంజాయ రంగు జెండా ప్రతినిధీ, చుక్క పార్టీ సభ్యుడూ, అధికారం కోల్పోయిన ఓ అనధికారీ, కాఫీనీళ్ల కోసం కలంపట్టిన ఓ జర్నలిస్టూ, సిగిరెట్టు పిక్కల కోసం నాటకాల్లో చిన్నవేషాలేసే ఓ పాతనటుడూ, పట్టణ వంట మనుషుల సంఘపు కార్యదర్శి మాట్లాడారు— నారయ్య నిరాహారదీక్షను సమర్థిస్తూ, హక్కుల కోసం వాళ్ల పోరాటాన్ని బలపరుస్తూ, ఛేర్మన్ గారి అక్రమ ప్రవర్తననూ, అన్యాయపు చర్యనూ, అధికార దౌర్జన్యాన్నీ, ముక్కలుగా, చెక్కలుగా ఖండిస్తూ, విలువ్గా, నారయ్యను వెంటనే పనిలోకి చేర్చుకోవాలని హెచ్చరిస్తూ, లేని పక్షాన రాబోవు పరిణామాల్ని ఉగ్గడిస్తూ, ఆ సభకొచ్చిన ప్రసంగాలన్నీ ఛేర్మనుగారూ, ఆయన శ్రీమతీ మేడ దిగకుండానే మాట వాళ్లపోకుండా, విస్పష్టంగా ప్రతిధ్వనించేలా వినిపించారు.

ఛేర్మన్‌గారు చిక్కంలో చిక్కుకున్న పిట్ట లాగ గిలగిల కొట్టుకుని విలవిల్లాడిపోయారు కాని చేర్మన్‌గారి శ్రీమతి మటుకు చెక్కు చెదర లేదు పట్టు విడువలేదు

మరునాడు వార్తాపత్రికల్లో నారయ్య నిరాహార దీక్ష వివరాలూ, సభలోని విశేషాలూ వచ్చాయి

ఛేర్మన్‌గారికి వొంటి మీద గుడ్డలు నిలువలేదు తన పేరూ వూరూ ఆ రకంగా దేశం మీదకు ప్రాకడం ఇష్టంలేదు మేకపోతు గాంభీర్యమంతా జారిపోయి ఒట్టి మేకలాగ మెత్తబడ్డాడు కాని ఆయన భార్య మటుకు మరమేక లాగ బిర్ర బిగుసుకునే ఉంది!

ఆమరునాడు కూడా పట్టణ వంట మనుష్యులు సంఘ సభ్యులంతా సమ్మె చేశారు టవున్లో వున్న ఆఫీసర్లంతా మళ్లీ ఫోనులో చేర్మన్‌గారి చెవిలో బూజును దులిపారు ఛేర్మన్‌గారి పార్టీ మనుషులూ, స్నేహితులూ, శ్రేయోభిలాషులూ, సానుభూతిపరులూ అంతా వ్యవహార పరిష్కారావశ్యకతను తెలియజేశారు.

చేర్మన్‌గారి గుండె నీటిలో పడ్డ ఉప్పు గడ్డయ్యింది కాని చేర్మన్‌గారి భార్య గుండె నల్లరాతి బండ లాగానే ఉండిపోయింది

ఆ రాత్రి తొమ్మిది గంటలకు ఛేర్మన్‌గారు కొండ దిగారు—తన భార్య కొండ పైనే కూర్చున్నా. మరి తప్పలేదు ఛేర్మన్‌గారు తను ఛేర్మన్ గావడానికి ముఖ్యంగా సహాయపడిన వ్యక్తుల్లో ఓ మంత్రిగారున్నారు ఆరోజు రాత్రి తొమ్మిది గంటలకు మంత్రిగారి దగ్గర్నుంచి ఛేర్మన్‌గారికి ఫోను వచ్చింది ఆ ఫోనులో మంత్రిగారు తారక మంత్రం బోధించారు దాని ప్రకారం ఛేర్మన్ గారు వెనుక చూపు చూడక తప్పలేదు అది ఎలా జరిగిందంటే హైద్రాబాద్‌లో మంత్రిగారి ఇంట్లో హెడ్‌కుక్కు నారయ్యకు దగ్గర చుట్టం. అతగాడు మంత్రిగారి కాళ్ళూ గడ్డమూ పట్టుకొని ఆవిధంగా ఛేర్మన్‌గారికి ఫోను చేయించాడు

ఆరాత్రి పదకొండు గంటలకు ఛేర్మన్‌గారు నారయ్యను ఇంటికి పిలిపించారు నారయ్య ఎగిరి గంతేసి వచ్చాడు ఆతనికి వత్తాసుగా మరి ఇద్దరు వంట మనుషులు కూడా వచ్చారు

"నారయ్యా! అయిందేదో అయిపోయింది రేపట్నుంచీ పనిలోకి రా" అన్నాడు ఛేర్మన్‌గారు మొహాన్ని కాశీ చెంబంత చిన్నది చేసికుని

ఛేర్మన్‌గారి భార్య మొహంపై మొక్కజొన్న గింజలు పేలాలుగా పేలాయి.

"అంతకంటేనా బాబూ!" అన్నాడు నారయ్య సంతోషంతో ఆకాశంలో సగానికి ఎగిరి

ఆమరునాడు నారయ్య నిరాహార దీక్షా విరమణ చేసి ఛేర్మన్‌గారి మేడలో అడుగుపెట్టాడు

వంట మనుష్యుల సమ్మె కూడా విరమించడం జరిగింది అందరూ తమ తమ యజమానుల గృహాల్లో చిరునవ్వుల్ని చిలకరిస్తూ చేరారు

పట్టణ వంట మనుష్యుల సంఘంవారు తమ విజయానికి గర్వంగా తల ఎత్తుకు తిరిగారు ఒక్క పూట సవాల్ చేయదగ్గ మనిషిని చిత్తుగా ఓడించడం మరి మాటలా?

ఈ కథ యింతటితో అయిపోయినట్లే'— అనుకున్నాడు నారయ్య పట్టణ వంట మనుష్యుల సంఘపు సభ్యులు కూడా అట్లానే అనుకున్నారు

కాని ఛేర్మన్‌గారు అట్లా అనుకోలేదు ఛేర్మన్ గారి భార్య అంతకంటె పదిరెట్లు ఎక్కువగా అట్లా అనుకోలేదు తను లొంగిపోయినట్టూ, ఓడిపోయినట్టూ, నలుగురి నగుబాటుకూ గురియైనట్టూ, ఛేర్మన్‌గారు ముప్పాతిక మువ్వీసం అవమానాన్ని భరించలేకపోగా, ఛేర్మన్‌గారి భార్య ఏమాత్రం సహించలేకపోయింది ఆవిడ గుండెలో ప్రతీకార జ్వాలలు గాడిపొయ్యి మంటల్లాగానే వెలరేగుతున్నాయి.

ఆ జ్వాలల తీవ్రతకు వారంరోజుల్లోనే నారయ్య బలిగాక తప్పలేదు అదెట్లా జరిగిందంటే, ఓ సాయంత్రం ఛేర్మన్‌గారి భార్య తాలూకు, ముత్యాల నెక్లెసు అద్దాల బీరువాల్లో అమాంతంగా పట్టపగలే మాయమైంది బయట నుంచి ఏదొంగా రాలేదు ఇంట్లోనే ఓ దొంగ తేలాడు ఆదొంగ నారయ్యేనని రూఢిపర్చడానికి తగిన సాక్ష్యాన్ని ఛేర్మన్‌గారి భార్య పోలీసులకు దాఖలా పర్చింది తోడేలుకు మేకపిల్ల చిక్కినట్టుగా యస్సై నాయుడికి నారయ్య చిక్కాడు చేతులకు బేడీలు తగిలించి నారయ్యను కటకటాల వెనుక కాపురం చేయమన్నారు

"నేనే పాపమూ ఎరుగను బాబూ! ఇది అన్యాయం అక్రమం ఘోరం. దారుణం!" అంటూ నారయ్య నెత్తీ నోరూ బాదుకున్నాడు.


"మరి ఆ నెక్లెసు నీ సంచీలో ఎట్లా దాక్కున్నది?" అన్నాడు హెడ్డు లాఠీతో నారయ్య పక్క టెముకల్ని పూజ చేస్తూ

"అది నాకు తెలియదు బాబూ! ఎవరో దుర్మార్గులు నాపై కక్ష బట్టి చేసిన పని బాబూ!" అంటూ నారయ్య భోరున ఏడ్చాడు దెబ్బల బాధకు ఓర్చుకోలేక

యస్సై నాయుడు నిండుగా నవ్వాడు ఆ నవ్వు వెనుక ఛేర్మన్‌గారి చిరునవ్వు బలం ఉంది ఛేర్మన్ గారి చిరునవ్వుకు ఆ బలం రావడానికి ఆయన భార్యే కారణమని వేరే చెప్పాలా?

ఈ కథ ఇక ముగిసినట్లే!

ప్రశాంతంగా, నిశ్చలంగా వున్న చెరువులో ఓ గులకరాయి వేస్తే— చెరువులో నీళ్లన్నీ అలలు అలలుగా చెదిరిపోతాయి కాని అంతమాత్రంచేత ఆ చెరువుకు కలిగే చెరుపేముంటుంది? గులకరాయి చెరువులో మునిగిపోవాల్సిందే గదా! ●



మీరు పుట్టిన యింగ్లీషు తేదీని అనుస

జననకాలమందు చంద్రుడు ఉన్నరాసి, మన దేశంలో జన్మరాశిగా పరిగణింప బడుతుంది ఉదా: అశ్విని, భరణి, కృత్తిక 1 పా. మేషం. అనగా జన్మనక్షత్రాన్ని అనుసరించి జన్మరాసి నిర్ణయింప బడుతుంది.

పాశ్చాత్య దేశాల్లో జనన కాలమందు సాయన సూర్యుడు ఉన్నస్థానం జన్మరాసిగా వ్యవహరింప బడుతుంది. ఉదా — మార్చి 22 వ తేదీ మొదలు ఏప్రిల్ 20 వ తేదీ వరకు మేషం.

ఏ సంవత్సరంలో నైనాసరే, యే సమయంలో నైనాసరే అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం చేరి మేషరాసి అవుతుంది అలాగే యే సంవత్సరంలో నైనా మార్చి 22 వ తేదీ మొదలు ఏప్రిల్ 20 వ తేదీవరకు మేషరాసి కాగలదు.

ఈ సాయన సూర్యుని అనుసరించే భారత ప్రభుత్వం శక సంవత్సరాన్ని నిర్ణయించింది అందుచేతనే శక సంవత్సరం యేసంవత్సరంలో నైనాసరే మార్చి 22 వ తేదీనే ప్రారంభ మవుతుంది ఏ సంవత్సరంలో నైనా సరే మార్చి 22–ఏప్రిల్ 20 తేదీల మధ్య పుట్టినవారిని మేష రాశియందు జన్మించిన వారిగానే వ్యవహరించవలసి ఉంది అలాగే వృషభం, మిధునం వగైరా దీనికి జన్మనక్షత్రంతో నిమిత్తం లేదు

మనదేశంలో జననకాలమందు చంద్రుడు ఉన్నరాశిని అనుసరించి, పాశ్చాత్యదేశాల్లో సాయన సూర్యుడు ఉన్న స్థానాన్ని అనుసరించి జాతకుని గుణగణాలు సంవత్సర ఫలం మాసఫలం మొదలైన గోచార ఫలితాలు చెప్పబడుతున్నాయి.

మొత్తం రాసులు పన్నెండేకాబట్టి ఒక్కొక్కరాసిలో కొన్నికోట్లమంది జన్మించడం జరుగుతుంది కొన్ని కోట్లమందికి కలిసి ఒకే ఫలితాన్ని చెప్పినప్పుడు అది యెంతవరకు రుజువుకాగలదు? అనేప్రశ్న తరుచుగా వినబడుతుంది ఈప్రశ్నపూర్తిగా సహేతుకమే అయినప్పటికీ, ఏలి నాటిశని, చంద్రాష్టమం వంటి గోచారస్థితి వ్యక్తుల దశాంతర్దశలతో నిమిత్తంలేకుండా ఫలితాన్ని యివ్వడం జరుగుతుంది కాబట్టి ముఖ్యమైన వ్యవహారల్లో గోచారానికికూడా తగినంత ప్రాధాన్యత యివ్వవలసి ఉంది. అందుచేత తమ జననకాలస్థితిని బట్టి జాతక ఫలాన్ని తెల్సుకొన్నవారు కొంతవరకును, తమ జననకాలాన్ని తెలియనివారు పూర్తిగాను తమ భవిష్యత్తును తెల్సుకోవడానికి గోచారంమీద ఆధారపడక తప్పదు.

ఏ సంవత్సరంలోనైనా సరే యీక్రిందిగువ తేదీలమధ్య జన్మించినవారు ఆయారాసుల్లో జన్మించినవారుగా పరిగణింప బడాలి.

మార్చి 22–ఏప్రిల్ 20–మేషం
ఏప్రిల్ 21–మే 22–వృషభం
మే 22–జూన్ 21–మిధునం
జూన్ 22– జులై 22–కర్కాటకం
జులై 23–ఆగస్టు 22–సింహం
ఆగస్టు 23–సెప్టెంబరు 22–కన్య
సెప్టెంబరు 23–అక్టోబరు 22–తుల
అక్టోబరు 23–నవంబరు 21–వృశ్చికం
నవంబరు 22–డిశంబరు 21–ధనుస్సు
డిశంబరు 22–జనవరి 20–మకరం
జనవరి 21–ఫిబ్రవరి 19–కుంభం
ఫిబ్రవరి 20–మార్చి 21–మీనం

దీనికి జనన సమయంతోకాని జన్మ నక్షత్రంతోగాని నిమిత్తంలేదు.

మన భాషలో యీ పద్ధతిని అనుసరించి ఫలితాలను చెప్పడం దాదాపుగా జరగ లేదని చెప్పవచ్చును అందుచేత జన్మ నక్షత్రంతో నిమిత్తం లేకుండా, యింగ్లీషు తేదీనిబట్టి జన్మరాశిని నిర్ణయించడం చాలామందికి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది కాని యీ విధానాన్ని అనుసరించి వ్రాసిన ఫలితాలను చదివినతరువాత యిందులోని వాస్తవికతను పాఠకులు అంగీకరించ గలరని నా విశ్వాసం.

జన్మనక్షత్రాన్ని బట్టి ఒకరాశి, జన్మించిన యింగ్లీషు తేదీనిబట్టి మరొక రాశి కావచ్చును. ఈ ఫలితాలను చూసేటప్పుడు యింగ్లీషు తేదీప్రకారం వచ్చిన రాసినే అనుసరించాలి. జననకాలమందు చంద్రుడు ఉన్నరాశికి అనగా నక్షత్రాన్నిబట్టి వచ్చిన రాశికికూడా యీ ఫలితాలు కొంతవరకు సరిపోవచ్చును.

మేషం:

ఇది రాసులలో మొదటిది ప్రతి సంవత్సరం మార్చి 22 వ తేదీ మొదలు ఏప్రిల్ 20వ తేదీ వరకు సాయన సూర్యుడు మేషమందు ఉంటాడు కాబటి యీ సమయంలో పుటినవారు మేష రాశి యందు జన్మించినవారుగా పరిగణింపబడు చున్నారు. ఏ సంవత్సరంలోనైనా సరే యీ తేదీల మధ్యను పుటినవారికి మేషరాసి ఫలితాలే వర్తిస్తాయి దీనికి జననకాలంతో కాని జన్మనక్షత్రంతో గాని నిమిత్తంలేదు.

ఈ రాశి ప్రారంభంలో అనగా మార్చి 22—25 తేదీల మధ్యను జన్మించిన వారి మీద అంతకు ముందు ఉన్న మీనరాశి ప్రభావం కూడా ఉంటుంది అలాగే రాశి ఆఖరున అనగా ఏప్రిల్ 17—20 తేదీల మధ్యను పుటినవారి మీద రాబోయే వృషభరాశి ప్రభావం కూడా ఉంటుంది.

మేషం అనగా పొటేలు అని అర్థం. ఇది చరరాశి. అగ్నికి సంబంధించిన రాసుల్లో యిది మొదటిది యుద్ధకారకుడైన కుజుడు యీరాశికి అధిపతి.

ఈ రాశి యందు జన్మించినవారు నాయక లక్షణాలను కలిగియుంటారు వీరికి ఆలోచన కంటే ఆవేశం అధికంగా ఉంటుంది వారికి గల సాహసం చేతను, ఉత్సాహం చేతను ప్రజలు ఆకర్షింపబడుదురు తమకు యేమాత్రం పరిచయం లేని రంగంలోనైనా నిర్భయంగా వీరు ప్రవేశించ గలరు.

తాము తలపెటిన కార్యంలో విశ్రాంతి అనేది లేకుండా వీరు కృషి చేస్తారు. అవకాశం కోసం యెదురు చూడడం వీరికి యిష్టం ఉండదు. తామే అవకాశాన్ని కల్పుకోవడానికి వీరు ప్రయత్నించడం వలన యిబ్బందులకు గురికాగలరు. ఇతరులు యేపనినీ తొందరగా చేయలేరని వీరి దృఢమైన విశ్వాసం అందుచేత ప్రతి పనినీ తామే చేయాలని కోరుతుంటారు

ఏ విషయంలోనైనా, వీరు చాలా తొందరగా ఒక నిర్ణయానికి రాగలరు ఆ నిర్ణయాన్ని కూడా త్వరతోనే మార్చుకొనగలరు. వీరి తొందరపాటు వలన జీవితంలో కొన్ని అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉంది

'తమ అభిప్రాయమే సరియైనది' అనే విశ్వాసం వీరికి దృఢంగా ఉంటుంది అందుచేత యితరుల అభిప్రాయాలను గ్రహించడానికి వీరు ప్రయత్నించరు. అందుచేత తమ సన్నిహితులతోనే తరుచుగా వీరికి భేదాభిప్రాయాలు వస్తుంటాయి.

వీరికి గల స్వతంత్రాభిప్రాయాలు అహంకారంగా మారడం వలన వీరి పతనానికి దారి తీయును. నిదానంగా వ్యవహరించడం వలన జీవితంలో అభివృద్ధిని సాధించగలరు.

రించి మీ స్వభావం? మీ మిత్రులు?

ద్రేక్కాణఫలం

మేషరాశిలో మొదటి ద్రేక్కాణానికి (మార్చి 22—31 తేదీల మధ్యకాలం) కుజుడు అధిపతి ఈ సమయంలో పుట్టినవారు పోరాటానికి వెనుకంజ వేయని వారు, యితరులకు లొంగనివారు అగుదురు. ప్రతి వ్యవహారంలోను పట్టుదల అధికంగా ఉంటుంది సైనిక విషయాల్లోను, రాజకీయ వ్యవహారాల్లోను, ప్రజాహిత కార్యక్రమాల్లోను ఆసక్తి అధికంగా ఉంటుంది వీరి తొందరపాటు వలన జీవితంతో అనుకోని మార్పులు వ ్టాయి. వీరికి అనేక విషయాల్లో ప్రవేశం ఉంటుంది.

రెండవ ద్రేక్కాణానికి (ఏప్రిల్ 1—10 తేదీల మధ్యకాలం) సూర్యుడు అధిపతి ఈ సమయంలో పుట్టినవారు ఇతరుల మీద అధికారాన్ని చలాయించగోరువారు, న్యాయవర్తనులు అగుదురు. వీరికి మితిమీరిన ఆత్మవిశ్వాసం కూడా ఉంటుంది అదే ఒక్కొక్కసారి గర్వంగా కూడా పరిణమిస్తుంది వీరు ఉదారస్వభావులు, అధిక వ్యయం చేయువారు కాగలరు వీరు ముక్కుకు సూటిగా పోవు వారు కావడం వలన అడ్డదారులు తొక్కుటకు యిష్టపడరు వీరు యితరులను గౌరవించెదరు. తాము కూడా అట్లే గౌరవింపబడగోరుదురు ప్రభుత్వోద్యోగాల్లోను రాజకీయ వ్యవహారాల్లోను వీరికి ఆసక్తి అధికంగా ఉంటుంది

మూడవ ద్రేక్కాణానికి (ఏప్రిల్ 11—20 తేదీల మధ్యకాలం) గురుడు అధిపతి ఇది మిక్కిలి అదృష్టమైన సమయంకాదు ఈ సమయంలో పుట్టినవారి స్వభావం చాలా తీవ్రంగా ఉంటుంది చురుకైన స్వభావం, ఉత్సాహం వీరి సొత్తు. సుఖాలను పొందాలనే కోరిక వీరికి అధికంగా ఉంటుంది. ఇతరుల యెడల వీరు చాలా దయతో ప్రవర్తిస్తారు కాని తరుచుగా ఉద్రేకానికి లొంగిపోవడం వలన వీరి మంచి గుణాలు రాణించక పోవచ్చును మొత్తంమీద వీరు తమ సామర్థ్యం వలన స్నేహితులను ఆకర్షించగలరు ప్రయోజనకరమైన విషయాల మీద కంటే సరదాల మీద వీరికి మోజు యెక్కువగా ఉంటుంది సాధారణంగా వీరికి పట్టుదల తక్కువ కావడం వలన అప్పుడప్పుడు చికాకులకు గురి అగుదురు సాహిత్య కళారంగాల్లో వీరికి ఆసక్తి యెక్కువ

మేషరాశియందు జన్మించిన భర్తతో వ్యవహరించడం యెలాగ ?

పొగడడం ద్వారా వీరి చేత యేపనినైనా చేయించవచ్చునుగాని అధికారం చలాయించి ప్రయోజనం ఉండదు. వీరు చాలా గొప్పవారని భావిస్తున్నట్లుగా భార్య వ్యవహరించడం అన్యోన్యతకు దారి తీస్తుంది. వీరికి అసూయను కల్గించడం మంచిదికాదు. వీరి అహంకారాన్ని దెబ్బతీయడం వలన తీవ్రపరిణామాలు సంభవించవచ్చును. వీరి నిర్ణయాలను అనుసరించినా, అనుసరించకపోయినా ప్రతి విషయాన్ని వీరితో సంప్రతించడం వీరికి సంతృప్తిని కలిగిస్తుంది వీరు అన్ని విషయాల్లోను తొందరపడడం వలన భార్య నిగ్రహంతో వ్యవహరించడం అవసరం

మేషరాశి యందు జన్మించిన భార్యతో వ్యవహరించడం యెలాగ?

తమ రంగంలో తాము చాలా గొప్పవారమనే అభిప్రాయాన్ని యీమెకు కలిగించడం అవసరం ఎప్పుడూ 'తాము యితరుల కంటే గొప్పవారమనే అభిప్రాయం వీరికి దృఢంగా ఉంటుంది కాబట్టి యితరులతో పోల్చి యే విషయాన్నీ చెప్పకూడదు వీరితో వాదప్రతివాదాలకు దిగడం కంటే తాత్కాలికంగా వీరితో యేకీభవించినట్లు నటించడం మంచిది వీరు ఆకస్మికంగా కలిగే ఉద్రేకానికి లొంగిపోయే ప్రమాదం ఉంది కాబట్టి అటువంటి సమయాల్లో వీరి మాటలను పట్టించుకొనకూడదు అన్నివిషయాల్లోను వీరు ధైర్యసాహసాలతో వ్యవహరిస్తారు. ధైర్యసాహసాలు గలవారిని వీరు గౌరవిస్తారు.

మేషరాశియందు జన్మించినవారికి మిత్రులు యెవరు ?

మేషరాశి యందు జన్మించిన మిత్రులును వీరును ఒకే స్వభావాన్ని కలిగి ఉంటారు కాబట్టి వీరి స్నేహం చాలాకాలం ఉంటుంది వీరి మధ్య యేవిధమైన బేదాభిప్రాయాలు ఉండకపోవచ్చును కాని ఒకరు చెప్పిన దానిని యింకొకరు వెంటనే అంగీకరించడం వలన వీరి మైత్రి ఉత్సాహకరంగా ఉండదు

మేష రాశియందు జన్మించినవారికి వృషభ రాశి (ఏప్రిల్ 21— మే 21) యందు జన్మించిన వారికి మైత్రి సాధారణంగా ఉంటుంది మేష రాశివారు తొందరగా వ్యవహరించేవారు, వృషభ రాశివారు నిదానంగా వ్యవహరించేవారు కావడం వలన ఒకరి లోపాలను ఒకరు సరిదిద్దగల అవకాశం ఉంది వీరి మైత్రివల్ల ప్రయోజనం ఉండదు కాని సరదా మాత్రం బాగా ఉంటుంది. వీరి స్నేహం యెప్పుడూ అత్యంత సన్నిహితంగా ఉండదు కాని మామూలు స్నేహంగా ఉండడానికి ఆటంకాలు యేర్పడవు

మేష రాశియందు జన్మించినవారికి మిధున రాశి (మే 22—జూన్ 21) యందు జన్మించిన వారికి మైత్రి చాలా అరుదుగా ఉంటుంది మేషరాశి వారు తమ అభిప్రాయాలను యెదుటి వారి మీద రుద్దడానికి ప్రయత్నిస్తారు మిధున రాశివారు ఆ ప్రయత్నాన్ని తమ వాదబలంతో యెదుర్కొంటారు. వాద ప్రతివాదాల్లో తరుచుగా మిధున రాశివారిదే పైచెయ్యి కావడం వలన మేష రాశివారు వారిని తప్పించుకొని తిరుగుతుంటారు. బలమైన కారణం వలన వీరు మిత్రులు అయినా. ఆ మైత్రి హృదయపూర్వకంగా ఉండకపోవచ్చును,

మేషరాశి యందు జన్మించినవారికి, కర్కాటక రాశి(జూన్ 22—జూలై 22) యందు జన్మించిన వారికి సాధారణమైన స్నేహం ఉంటుంది. కర్కాటక రాశివారు చాలా సున్నితమైన మనస్సు కలవారు కావడం వలన మేషరాశి వారి దుడుకు ప్రవర్తనను సహించలేరు. కర్కాటక రాశివారు సాధారణంగా మేషరాశి వారికి లొంగి ఉన్నా, ఆకస్మికంగా యెదురు తిరిగి దెబ్బతీసే అవకాశం ఉంది వీరి స్నేహంలో అవగాహన కంటే అభిప్రాయభేదాలే అధికంగా ఉంటాయి కేవలం పరిచయస్థులుగానే వీరు ఉండడం వలన యిద్దరకూ ప్రయోజనం ఉంటుంది

మేషరాశి యందు జన్మించినవారికి సింహరాశి (జూలై 23—ఆగస్టు 22) యందు జన్మించిన వారికి స్నేహం బాగా ఉంటుంది. వీరి యిరువురి స్వభావం ఒకే మాదిరిగా ఉన్నా, ప్రవర్తనలో భేదం ఉంటుంది మేషరాశి వారి స్వేచ్ఛాప్రవర్తన సింహరాశివారికి నచ్చదు. ఇద్దరూ నాయకత్వాన్నే కోరడం వలన అప్పుడప్పుడు వారిద్దరి మధ్యను సంఘర్షణ కలుగుతుంది. అయినా, ఒకరి మీద ఒకరికి ఉండే అభిమానానికి భంగం ఉండదు.

సాధారణంగా జన్మ నక్షత్రాన్ని బట్టి జన్మరాసిని నిర్ణయించి ఆ వ్యక్తి భవిష్యత్తుని చెప్పటం అన్నది మనదేశంలో ఉన్న ఆచారం అయితే పాశ్చాత్యులు జన్మ నక్షత్రాన్నిబట్టి కాకుండా జన్మతేదీ ననుసరించి వారివారి రాసులని నిర్ణయిస్తారు. అలా నిర్ణయించిన రాసులలో జన్మించిన వారి గుణ విశేషాలు, యిష్టా యిష్టాలు మొదలగు వాటి గురించి శ్రీ మహేష్ ఈ శీర్షికలో రాశారు. వారానికి ఒక్కొక్క రాసి వంతున 12 వారాలు నడిచే ఈ శీర్షిక పాఠకు లందరికీ ఆసక్తి కరమైనదిగా, ఉపయోగ కరమైనదిగా ఉంటుందని ఆశిస్తున్నాము.

—సం.

మీరు పుట్టిన...

ఒకరినొకరు అర్థం చేసికొని ప్రవర్తించినట్లయితే యీ యిరువురి మైత్రి ఉభయ ప్రయోజనకరంగా ఉంటుంది

మేషరాశి యందు జన్మించినవారికి, కన్యారాశి (ఆగస్టు 23—సెప్టెంబరు 22) యందు జన్మించిన వారికి గల మైత్రి చిత్రంగా ఉంటుంది ఒకరికొకరు దూరంగా ఉన్నప్పుడు దగ్గరగా, ఉండాలనీ, దగ్గరగా ఉన్నప్పుడు దూరంగా ఉండాలనీ కోరుతుంటారు కన్యారాశి వారు, తమ లక్ష్యం కోసం వేచి ఉండేవారు కాబటి మేషరాశి వారి ఆతృతను సహించలేరు వీరి యిద్దరి స్వభావంలోను చాలా భేదం ఉంది. కాని ఆ భేదమే ఒక్కొక్కప్పుడు ఆకర్షణను కలిగించవచ్చును

మేషరాశి యందు జన్మించిన వారికి తులారాశి (సెప్టెంబరు 23—అక్టోబరు 22) యందు జన్మించిన వారికి సహజమైన మైత్రి ఉంటుంది మేషరాశి వారి చురుకుతనానికి తులారాశి వారు తమ చాకచక్యాన్ని జోడించి తమ పనులను సాధించుకొనగలరు. వీరు యిద్దరూ కలసి హృదయపూర్వకంగా ప్రయత్నించిన యెడల యే పనినైనా సాధించగలరు తులారాశి వారి ఆలోచనలను మేషరాశివారు అమలు జరిపి విజయాన్ని సాధిస్తుంటారు కాని వారు యిరువురి మధ్యను యితరుల మూలంగా భేదాభిప్రాయాలు రానడానికి చాలా అవకాశాలు ఉన్నాయి.

మేషరాశి యందు జన్మించినవారికి వృశ్చికరాశి (అక్టోబరు 23— నవంబరు 21) యందు జన్మించిన వారికి గౌరవపూర్వకమైన మైత్రి ఉంటుంది వీరి మధ్య తరుచుగా భేదాభిప్రాయాలు వస్తుంటాయి కాని అవసరానికి వీరు యేకము కాగలరు ఒకరి మీద ఒకరు అధికారాన్ని చలాయించడానికి ప్రయత్నించడం మంచిదికాదు వీరి మైత్రి సమాన హోదాలో ఉన్న యెడల మిక్కిలి ప్రయోజనకరంగా ఉంటుంది కారణాంతరాల వలన వీరు విడిపోయినా, ఒకరి యెడల మరి యొకరు గౌరవాన్నే ప్రదర్శించెదరు వీరు తమ మధ్యను మూడవవ్యక్తి ప్రమేయాన్ని సహించడం మంచిదికాదు

మేషరాశి యందు జన్మించినవారికి ధనూరాశి (నవంబరు 22—డిశంబరు21) యందు జన్మించిన వారికి మైత్రి బాగా ఉంటుంది వీరు యిద్దరును సాహస స్వభావం కలవారే కాని మేషరాశి వారివలె ధనూరాశి వారు తొందరపడరు ధనూరాశి వారికి గల పటుదల, ఆత్మవిశ్వాసం మేషరాశి వారికి తరుచుగా లోపిస్తాయి కాబటి మేషరాశివారు ధనూరాశివారి నిర్ణయాలను అమలు జరపడం మంచిది వీరు యిద్దరూ కలసి ప్రయత్నించిన యెడల కష్టతరమైన పనులు కూడా సాధ్యం కాగలవు వీరు యిద్దరూ కొంచెం నిగ్రహంతో ప్రవర్తించిన యెడల వీరిమైత్రి ఆదర్శప్రాయం కాగలదు

మేషరాశి యందు జన్మించినవారికి మకరరాశి (డిశంబరు 22— జనవరి 20) యందు జన్మించిన వారికి సన్నిహితమైన సంబంధం చాలా అరుదుగా ఉంటుంది. మకరరాశి వారు యెదుటివారిని సాధారణంగా విశ్వసించరు కాబటి అది మేషరాశి వారి అహంభావాన్ని దెబ్బతీస్తుంది మేషరాశివారు యే ప్రయత్నాన్నైనా బహిరంగంగా చేస్తుంటారు. మకరరాశి వారు తమ ప్రయత్నాల్ని రహస్యంగా చేస్తుంటారు. అందుచేత వీరి మైత్రికి యేక్షణంలోనైనా భంగం కలగవచ్చును. వీరు యెక్కువ సన్నిహితంగా ఉండడానికి ప్రయత్నించకపోవడం యిద్దరకూ శ్రేయస్కరం

మేషరాశియందు జన్మించినవారికి కుంభరాశి (జనవరి 21— ఫిబ్రవరి 19) యందు జన్మించిన వారికి కొన్ని పరిస్థితుల్లో స్నేహం బాగా ఉంటుంది కుంభరాశివారు ఉదారస్వభావులు కాబటి మేషరాశి వారి దుడుకుతనాన్ని చాలవరకు సహిస్తారు కుంభరాశి వారి ఉదారత్వాన్ని వారి బలహీనతగా పరిగణించడం మంచిదికాదు మేషరాశి వారి వద్ద సాధారణంగా లోపించే దూరాలోచన కుంభరాశివారి వద్ద ఉంటుంది కాబటి మేషరాశివారు కుంభరాశి వారి సలహాను తీసికోవడం మంచిది. మేషరాశివారు కుంభరాశి వారిని యెప్పుడూ గౌరవంగా చూడడం మంచిది

మేషరాశి యందు జన్మించినవారికి మీనరాశి (ఫిబ్రవరి 20—మార్చి 21) యందు జన్మించిన వారికి స్నేహం బాగా ఉంటుంది వీరి మధ్యను ఆకర్షణ బలంగా ఉంటుంది కాబటి వీరి మైత్రి చిరకాలం ఉంటుంది వీరు యే విషయంలోను యేకాభిప్రాయానికి రాలేరు కాని అది వీరి మైత్రికి భంగాన్ని కలిగించదు వీరి మైత్రిలో మేషరాశి వారిదే పైచెయ్యిగా ఉంటుంది కాని వారు మితిమీరి ప్రవర్తించిన యెడల, అత్యవసర పరిస్థితిలో మీనరాశి వారు మేషరాశి వారిని వదలివేసే ప్రమాదం ఉంది మేషరాశి వారు కొంచెం నిగ్రహంతో ప్రవర్తించిన యెడం వీరి మైత్రి ప్రయోజనకరంగా ఉంటుంది

ఆరోగ్యం వగైరా

వీరికి ఆరోగ్యం బాగా ఉంటుంది శారీరక శక్తి అధికంగా ఉంటుంది తరుచుగా వీరికి కోపం వస్తుంది శిరస్సుకు సంబంధించిన వ్యాధులకు గురి కాగలరు వీరు ధనాన్ని అధికంగా ఆర్జించి అధికంగా ఖర్చు చేస్తారు

వీరికి అదృష్టాన్ని కలిగించేవి

రంగు—ఎరుపు

ధరించవలసినవి— కెంపు, పగడం

వారాలు—మంగళవారం

నెలలు—మార్చి 22 మొదలు ఏప్రిల్ 20
జూలై 23 మొదలు ఆగస్టు 22
అక్టోబరు 23 మొదలు నవంబరు 21
నవంబరు 22 మొదలు డిశంబరు 21

సంవత్సరాలు (వయస్సు) 9, 18, 27, 36, 45, 54, 63 వగైరా.

(వైవారం వృషభ)

—మహేష్

ట్రేడ్-మార్కులో ఏముంది?



చాలా వృత్తాంతముంది

చాలామందికి, ట్రేడ్‌మార్కు అంటే ఒక వర్తకుని లేక వ్యాపారియొక్క గుఱుతు మాత్రమే. వాస్తవంగా, దానిలో ఇంకా చాలా వృత్తాంతముంది. ఉదాహరణంగా, పైన మీరు చూచే ట్రేడ్‌మార్కు తీసుకోండి. అది ఏడు బట్టల మిల్లులు కలిసిన లాల్‌భాయ్ సమూహానికి చెందినది - శ్రీ కస్తూర్‌భాయ్ లాలాభాయ్‌తో చేరినది. ఈ శతాబ్దం మొదటి నుండి యీ మిల్లులు శ్రేష్ఠమైన బట్టలను ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ ట్రేడ్‌మార్కు వారి ఐక్యతకు, అనుభవానికి, అభివృద్ధికి గుఱుతు.

ఇంకొక ముఖ్యవిషయం గమనించండి. లాల్‌భాయ్ ట్రేడ్‌మార్కు సర్వోత్కృష్టమైన బట్టలు, సరసమైన ధరలకు దొరుకుతాయని మీకు గ్యారంటీ యిస్తుంది.

లాల్‌భాయ్ గ్రూప్

ది అర్‌విండ్ మిల్స్ లిమిటెడ్.
ది రాయ్‌పూర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్.
ది అశోక మిల్స్ లిమిటెడ్.
ది సరస్‌పూర్ మిల్స్ లిమిటెడ్.
ది అరుణా మిల్స్ లిమిటెడ్.
ది అహమ్మదాబాద్ న్యూ కాటన్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.
ది నూతన్ మిల్స్ లిమిటెడ్.



సీరియల్

మోగని పాదాలు

గంటి వెంకటరమణ

2

గుండ్రంగా తిరిగేస్తోంది కాలచక్రం పరుగులు పెట్టేస్తూ.

అప్పుడే గోపాలం పెళ్ళి అయిపోయి యేడాది దాటిపోయింది

శ్రీనివాస్ మెట్రిక్ పరీక్ష కూడా పాసయ్యాడు.

'ఎప్పుడు చదివావురా !' గోపాలానికి ఆశ్చర్యంవేసింది.

శ్రీనివాస్ సిగ్గుపడ్డాడు యేడాది కాలంలో గోపాలంలో రావలసిన మార్పే వచ్చింది చెంపల పక్కగా నెరిసిన జుట్టు అతని పెద్దతనాన్ని సూటిగా చూపిస్తోంది. కొడుకుని అతను మరీ మరీ చూస్తున్నాడు తనంతటివాడై పోయిన కొడుకుని చూస్తూంటే అతను కొత్తగా రకరకాల మానసికవేదనకి గురి అయిపోతున్నాడు. 'అరె! చేయను, చేయను' అంటూనే తను యెంతపని చేశాడు? తెలివితక్కువగా ముక్కుపచ్చలారని ఆడపిల్ల గొంతు సునాయాసంగా మరీ అడ్డంగా ఎలా కోయగల్గాడు? తనకీ జన్మకి నిష్కృతి వుంటుందా ? జానకిని ప్రేమించి చేసుకుని యేడుపులో దొర్లించిన ఆవిడ బ్రతుకుని అందులోనే శిధిలం చేశాడు. ఆ రోజుల్లో లాగే యిప్పుడూ జానకి పోయిన తరువాత గడిపి వుంటే యెంత బాగుండిపోయేది? అతనిలో పశ్చాత్తాపం మింటికి ఎగసి పడుతోంది. తనుకోలుకుల్లో విలిచిన బొట్టు కొడుక్కి కనిపించనీయలేదు

'నాన్నగారూ! నేను పై చదువులు చదవాలనుకుంటున్నాను కనీసం బియ్యే అయినా బ్రతుక్కి వొక అర్థం వుంటుందేమో అని ఆశ'

విచిత్రంగా నవ్వాడు గోపాలం! 'మాడు శ్రీనివాస్ నేను బియ్యే చదివి యెంత పరమార్థం సాధించానంటావు?'

'అంటే?' శ్రీనివాస్ గుండెల్లో రాయి పడింది అతనికి కొడిగట్టని దీపం లాంటి ఆశ వుంది పై చదువు మీద. కానీ తండ్రి యిలా నిరుత్సాహపరుస్తూంటే యికపైన ఆలోచించలేకపోయాడు.

'మెట్రిక్ పాసయ్యావు నిజంగా సంతోషంగావుంది నాకు ఈ చదువు నువ్వు యెలా చదివావో నాకు తెలీదు యేదైనా గవర్నమెంటు వుద్యోగం చూసుకో—'

శ్రీనివాస్ తల వాల్చేశాడు. 'రాజమండ్రీ వెళ్ళి అక్కడ ట్రైనింగ్ అవుతాను నాన్నగారూ'

'నీ యిష్టం నీ అంతటివాడివి నువ్వు అయ్యావు ఇక నిన్ను ఆపేందుకు నాకే యెలాగో వుంది,' గోపాలం వాలు కుర్చీలో వెనక్కి చేరగిలబడి కళ్ళు మూసుకున్నాడు.

రాత్రి పది దాటాక చీకట్లో మంచం మీద పడుకుని ఆకాశంలోకి చూస్తూ ఆలోచిస్తున్నాడు శ్రీనివాస్. తను ఈ ట్రైనింగ్ పూర్తిచేసి యేదో సంపాదనలోకి దిగి మంచి మనిషిని వెతికి సరస్వతి పెళ్ళిచేసే వరకూ వెళ్ళిపోయాయి ఆలోచనలు.

కాళ్ళదగ్గర కూర్చుని సరస్వతి వెక్కి వెక్కి యేడుస్తూంటే ఆ శబ్దానికి త్రుళ్ళిపడ్డాడు. ఇంత రాత్రి సరస్వతి యెందుకు యేడ్చుకుంటూ వచ్చిందో అర్థం కాలేదు. చెల్లెలి భుజాలు పట్టుకుని దగ్గరగా తీసుకుని బుజ్జగిస్తూ అడిగాడు 'ఏం జరిగింది సరస్వతీ? యిప్పుడు నిన్ను యెవరేమన్నారు?'

సరస్వతి యేడుపు అంతకంతకు అధికం అయిపోయింది. చాలా సేపటికి గొంతు విప్పింది. 'నువ్వు యిలా మోసం చేస్తావనుకోలేదన్నయ్యా. నాకు మాట ఇచ్చావు యెక్కడికీ నన్ను విడిచి వెళ్ళను అని. అప్పుడే అన్నీ మరచిపోయావు. ఛీ! పక్కన పుట్టిన నువ్వే యిలాచేస్తే నేను యెవరికీ చెప్పుకోను ?'

శ్రీనివాస్ అన్నాడు 'సరస్వతీ నువ్వు అర్థం చేసుకుంటే అంతే చాలు. యిన్నాళ్ళు యెలాగడిపావో జీవితాన్ని నీకు తెలీదు. ఆ కష్టాన్ని భరించలేక యీ చదువు పూర్తి చేశాను ఎలాగో ?

'రెండేళ్ళు వోపికపడితే ట్రైనింగ్ అయిపోతుంది. నా గురించి ఆలోచించేందుకుగానీ, నన్ను పట్టించుకునేందుకు గానీ యెవరూ లేరు. కష్టపడి చదివితే నెలసరి జీతంతో మనం సుఖంగా బ్రతకగలం.

సరస్వతి అతనివైపుచూస్తూ ఆ మాటల్లో నిజాన్ని అర్థంచేసుకోవాలని

తెచ్చుకుంటోంది. 'చూడన్నయ్యా నువ్వు యిూ యేడాదిలో పిన్నితో అసలు మాట్లాడ లేదేం? పిన్ని యెంత బాధపడ్తోందో నీకు తెలుసా?'

'యెందుకు?'

'నువ్వు నాతోనే మాట్లాడడం ఆవి డకు కష్టంగా వుంది. ఈ యింట్లో ఆ మనిషి విలువ గుర్తించినవాడివి నువ్వే. ఆవిడ అప్పుడప్పుడు అంటోంది, నాన్న తనగొంతుక్కోసినట్లు నా గొంతు మరొకరు కోస్తే తెలిసివస్తుందిట'

'యెంతమాట అంది పిన్ని?'

'తప్పేం వుంది? నాన్న యింతకన్నా తక్కువేమీ చేయలేదు. పోనీ నువ్వు చూసుకుంటున్నావు అయినా పిన్ని నేను అనడంకూడా బాగులేదు. యెవరి ఖర్మ వాళ్లది'

శ్రీనివాస్ యిదేమీ ఆలోచించేవాడో లేదు. ఆ పసిమనసు పూర్తిగా స్వాధీనం తప్పిపోయింది. ప్రశాంతం వున్న ఆలోచనలో అతన్ని పూర్తిగా తనపరం చేసు కుంది యిూ క్రొత్త ఆలోచన — సంస్కారం యెదుపు యేమవుతుందో తెలియని ఉంది.

'శ్రీనివాస్,' ఎప్పుడో చాలాకాలం తరు వాత పిలిచింది. వంచిన తల యెత్త కుండా అలాగే కూర్చున్నాడు.

'భోజనానికి రావయ్యా!' సుభద్ర యేడాది వైవాహిక జీవితంలో పండు అయిపోయింది.

'యిప్పుడు ఆకలిగా లేదండి,' అంటానికి యేకవచన ప్రయోగం వచ్చులేదు.

'ఆకలిగాలేదండి! యేం మాటయ్యా అది నేను నీకు పిన్నిని నన్నుమన్నించడం నా! నాకు బాగులేదు. అయినా సరే యింట్లో , మొదటి నుంచీ వేరు వున్నాను. ఆ ఆధారం నీకు లేదంటే ఆశ్చర్యంగా వుంది నాకు' సుభద్ర కంఠం కొద్దిగా వణికింది. 'ఈ యింట్లో నీ వ్యక్తిత్వానికి సరస్వతి తప్ప మరొకరు కనిపించలేదా? నాబా అమ్మాయిలు లేరు. పడినటు దాని క్రితం జీవితం సరస్వతి కన్నా సుఖంగానే గడిపాను కానీ,' ఆవిడ స్వరం పిన్నదయింది.

శ్రీనివాస్ కుతూహలంగా వింటున్నాడు. అన్నా చెల్లెళ్ల అపురూపబంధం పట్ల ఆవి నికి యెంతో గౌరవం వుంది.

'నాన్న యింతకన్నా మంచి సంబంధం తీసుకురాలేకపోయారు. అంతా రిపట్లా జీవితం ఒకేవిధంగా వుండదు, యింతకీ దురదృష్టం నాది'

'అంటే పిన్ని నవ్వు నటిస్తోందా?'

'మీ నాన్న నిజంగా తెలిసే చేశారో లేక కక్కుర్తిపడ్డారో తెలియదు. నన్ను చేసుకోవ టంలో ఆయన మంచి-చెడ్డా యేదీ ఆలో



మొగలి పొదలు

చింపలేదనుకుంటాను. రెండు సినిమాలతో నాలుగు షికార్లతో కడుపునిండిపోదు.'

'యిప్పుడవన్నీ దేనికండీ'

'ఒక్కమాట అడుగుతాను నువ్వు నిజం చెబుతావా శ్రీనివాస్'

శ్రీనివాస్ తలెత్తాడు. అతనికి అదేదో వినాలనే వుంది.

'సరస్వతికి కూడా మీ నాన్న యిలాగు మనిషిని, అనారోగ్యంతో శిథిలం అయి పోయినవాడిని యేరి కోరితెచ్చి చేస్తావా నువ్వే అయితే'

'పిన్నీ,' అప్రయత్నంగా అనేశాడు శ్రీనివాస్.

'నీకు సుతరామూ యిష్టవుండదు. మీనాన్నకి అసలు ప్రాణం కొట్టుకుపోతుంది. అలాంటి తపన మానాన్నకేవుంటే నాకన్నా పెద్దకొడుకున్న మీనాన్నకి యిచ్చి చేయక పోయేవారు!

'నాకు అన్నంపెట్టండి పిన్నీ!' అంతటితో ఆపేయాలనుంది అతనికి ఆధోరణి.

సుభద్ర వడ్డించేందుకు వెళ్ళిపోయింది. శ్రీనివాస్‌కి యేమీ పాలుపోవడంలేదు.

సుభద్రకి చాలా సంతోషంగా వుంది. తను నాపురానికి కాలు మోపిన యిన్నాళ్ళలో యేనాడూ యింత తృప్తి అనిపించలేదు. భర్తతో కేవలం యాంత్రికంగా గడిపేస్తోంది రోజుల్ని. తన వునికినే వైరాగ్యంతో మరచిపోయిన అతని సమక్షంలో జీవితం మరీ చేదుగా చాలా వెగటుగావుంది. ఇరుగు పొరుగు యిళ్లల్లో తనంటివాడు ఆడవాళ్ళు సాయంత్రం షికారుగా భర్తలవెంట రంగు రంగుల చీరలతో రకరకాల ఫాషన్లతో ముచ్చటగా ముస్తాబై వెడుతూ వెడుతూ తనవైపు వోక్కోచూపు విసురుతూంటే ఆచూపులు నిజంగా వాడిబాణాల్లావచ్చి సుభద్ర హృదయాన్ని ముక్కలుచేస్తున్నాయి చీలికలుగా. తన ముద్దుముచ్చట్లు తీర్చేందుకు గోపాలం యెందుకో ఆలోచించడు. జానకిని ప్రేమించి ప్రాణంపెట్టి, దారిద్ర్యం భరించలేక యెక్కడెక్కడో తిరిగే వాడని తను యెన్నోసార్లు విన్నది. ఆ ప్రేమను తను మాపుకోమనికానీ, తుడుచుకోమనిగానీ అనగలదా? కానీ నలుగురిలా తనకీ భర్త పక్కనే నలుగురిలోకి వెళ్లాలనీ, సినిమాల్లో నాయకీనాయకుల్లా వుండాలనీ అమాయకంగా కోరుకోవడంలో సుభద్ర తప్పేమీ చేయలేదు. అది అత్యాశనికూడా అనిపించలేదు.

చాలాసార్లు సుభద్ర తండ్రి పుట్టింటికి రమ్మని పిలిచాడు. శ్రీనివాస్ యిప్పుడు ఆలోచించాడు ఆమాటలు యింకా రింగు మంటూనే వున్నాయి అతనిచెవుల్లో.

'నాకూ యిల్లువుంది. నేనురాను. మీరు యేమీ అనుకోకు. నిన్ను బాధపెట్టాలని కాదు. కొత్తపెళ్లి కూతుళ్ళకి వుండాల్సిన వేడుకలు నాకేమిటి నాన్న'

'అదేమిటి సుభద్రా నువ్వుకావూ?'

'హుం' సుభద్ర నవ్వింది. 'నేనుకాకేం కొత్త పెళ్లికూతుర్నే. నాదృష్టిలో అమ్మ యిలాడుకూడా కొత్తపెళ్లి కూతుళ్లే'

సుభద్రతండ్రి మరి యెప్పుడూ రావడంకానీ రమ్మని కబురుచేయడంగానీ చేయలేదు.

సుభద్ర అన్నమాటల్లో యెక్కడా అబద్ధం, అతిశయోక్తిలేవు. నిజానికి సుభద్రతల్లి జానకి వాకేంయిాడు వాళ్ళు కావడంలో ఆశ్చర్యం యేముంది ?

'మరి కొంచెం వేసుకోవోయ్ పెరుగు పచ్చడి. నీకుయిష్టం అని సరస్వతి అంది నాతో'

'వొద్దుపిన్నీ నాన్నకి వుంచండి'

సుభద్ర నిట్టూర్చింది. గోపాలం ఈ మధ్య రాత్రిళ్ళు యింటిపట్టున వుండడం లేదు. అక్కడికీ శ్రీనివాస్ తను చిన్నతంనుంచీ యెరిగిన యిళ్ళు వాకబు చేసి మరకొన్ని కొత్తయిళ్లల్లో కూడా మాటవరసకి అడిగి తెలుసుకున్నాడు తండ్రి జాడ. గోపాలం అటువంటి ఛాయలకే రావడం మానుకున్నాడు.

'నాన్న త్వరగానే వస్తారు పిన్నీ. నాకు తెలుసు నాన్న...నాన్న'

'నన్ను మభ్యపెట్టడం యేమిటోయ్. మీ నాన్నకి నేను యెలా కనిపిస్తున్నానో?'

శ్రీనివాస్ చెప్పేశాడు, 'ఆయన చాలా కాలం అయిపోయింది పిన్నీ అటువంటి యిళ్ళఛాయలకివెళ్లి. అమ్మపోయాక మీరు యిలా యింటికి వస్తూ వస్తూ చేసిన మహోపకారాన్ని మరచిపోలేం. నాన్న పూర్తిగా మారిపోయారు. ఆయన రాత్రిళ్ళు

యెక్కడో వుండడం లేదు. పురాణ సప్తాహం శివాలయంలో చేస్తున్నారు ఆయన పనిపెట్టుకుని అక్కడికే వెడుతున్నారు.'

'మీరు అపోహ పడుతున్నారు నాన్న చాలా మారిపోయారు.'

సుభద్ర నమ్మలేనట్టుగా చూసింది.

'ఒట్టు నన్ను నమ్మండి నిజం,' శ్రీనివాస్ అంటూంటే సుభద్ర చిత్రంగా చూసింది అతనివైపు అప్పుడే అనిపించింది. బహుశా చిన్నప్పుడు గోపాలం యిలాగే వుండేవాడేమో? పద్దెనిమిదేళ్ళ వయసు దాటుతున్నప్పుడు నాజూకు కోసం అందరి మగపిల్లలు మాదిరి శ్రీనివాస్ చేస్తే ఆశ్చర్యంలేకపోయేది చిత్రంగా పదే పదే చూడాలనిపించేదికూడా కాదేమో.

కానీ శ్రీనివాస్ తన తల్లికి మహా యిష్టం అని పక్కని మీసాలు పెంచాడు అవి గుబురుగా కాకుండా పై పెదవికి రెండువైపులా పైకిలేచి సవాల్ చేస్తున్నాయి అతని అందాన్ని రెట్టింపుచేస్తూ.

సుభద్ర మనసుని యెవరో కమ్చీతో కొట్టిలేపుతున్నారు శ్రీనివాస్ వెడల్పాటి ఛాతీ చాలా అందంగా ఆకర్షణీయంగా వుంది. రెప్పలు క్రిందికి దింపేసుకుని శ్రీనివాస్ అడిగే మజ్జిగ కంచంలో పోంపేసి 'చూడు శ్రీనివాస్ నువ్వు యేమీ అనుకోకు తలనొప్పి వస్తోంది వున్నట్టుండి. నీ భోజనంకూడ అయిపోయింది కదా. మంచినీళ్ళా యింకా యేమైనా కావాలంటే సరస్వతిని పిలుస్తాను,' అంటూ వెళ్ళిపోయింది

సరస్వతి రావడంతో శ్రీనివాస్ బాతాఖానీ కొడుతూ చాలాసేపు కూర్చుండిపోయాడు వంటయింట్లోనే

* * *

గోపాలం యింటిసందు చివరనుంచి రెండువీధులుదాటితే భీమశంకరం యిల్లు వస్తుంది. భీమశంకరం గోపాలం చిన్నప్పటి నుంచీ స్నేహితులు అంతేకాదు క్లాసుమేట్సు, యిప్పుడు కొలీగ్స్ భీమశంకరం భార్య గోపాలాన్ని 'అన్నయ్యా' అనే పిలుస్తుంది అద్దంలాంటి మనసుతోటి అడపా దడపా భీమశంకరం యింటికివచ్చి పొద్దుపోయేదాకా కూర్చుని మరీ వెడుతూంటాడు గోపాలం అలాంటప్పుడు భీమశంకరం అనేవాడు. 'చూడు గోపాలం మరీ ప్రొద్దుపోయింది. యిక్కడే భోజనంచేసి వెళ్ళు' అని

పార్వతి ఖచ్చితంగా అనేది 'అన్నయ్యా నువ్వు వెర్రివాడివి ఈయనవేసే యెత్తు నీకు తెలిదు నువ్వు కక్కుర్తిపడి కతికేస్తే కొంపముంచీ, చచ్చినా అతకదు!

'నీది వట్టి చాదస్తం పార్వతీ, సరస్వతి వాకు కోడలు కాకపోతే మరెవరికి గుండె లుంటాయి దాన్ని చేసుకుందుకి'

పార్వతి నవ్వి 'భలేవారే అన్నయ్యా యిది మరో యెత్తు నువ్వుమాత్రం భోజనం చేయకు. అయినా నీకుపెట్టేది నేనుకదా,' అంటుంది

భీమశంకరానికి కూడా తెలియని బంధం మరొకటి వుంది పార్వతిని అనురాగ హృదయంతో కట్టేసింది కూడా అదే గోపాలం వరుసకి అన్నయ్యే అవుతాడు నిజానికి. కానీ సంఘం, మనుష్యులూ, కట్టుబాటులూ వీటిమధ్య ఆ బంధాన్ని గోపాలం పూర్తిగా మరిచేపోయాడు కానీ పార్వతి యెప్పటికీ మరచిపోలేదు జానకిని దిక్కులేని వాళ్ళ శవాన్ని యీడ్చి పడేసినట్లు పడేశారని తెలిసిన రోజున గుండెలు అవిసిపోయేలా యేడ్చింది నాలుగు గోడలమధ్య తనలో తనే కుమిలిపోతూ

కానీ భీమశంకరం యిటువంటి వాటిని లెక్కచేయడు అందుకే అటు మింగలేకా, యిటు పైకి కక్కలేకా ఆ బాధని కంఠం మధ్యే వుంచుకుంది పార్వతి జానకిపోయి కూడా మూడేళ్ళు దాటిపోయాయి భీమశంకరం రిటైరయ్యే సరికి గుంటూరునుంచి శ్రీకాకుళం వెళ్ళిపోయాడు స్వగ్రామానికి

సరస్వతి అప్పుడప్పుడు తల్లితో అనే మాటలు విని నవ్వుకునేది పార్వతికి వున్న ప్రేమ గ్రహించి.

'చూడు శ్రీహరి అత్తయ్య నాన్నకు యెన్నిసార్లు చెప్పేదో గుర్తుందా!' సరస్వతి నవ్వి అంది

అందంగా, ఆకర్షణీయంగా నవ్వితే మిలమిలాడుతూ యిట్టే కట్టేసే కళ్ళతో కిలకిలలాడే స్వరంతో సరస్వతి పురుషుణ్ణి బందీని చేసే అందాన్ని సంపాదించుకుంది.


శ్రీహరి నవ్వాడు ప్రతిగా: 'అమ్మ వట్టి పిచ్చిది సరస్వతీ. ఆవిడకి నిన్ను కోడలిగా చేసుకోవాలని దేనికి వుండేదో అర్థంకాదు'

'అంటే ?' చురుగ్గా చూసింది సరస్వతి.

'అట్టే నేను అనేది యేమిటంటే నీకు అందం చదువూ యేవీ లేవని తెలిసీ ఎలా వొప్పుకుందబ్బా అనే సమస్య'

సరస్వతి నేలమీద గీతలుగీస్తూండిపోయింది చాలాసేపు. సంధ్య చీకట్లు నాలుగువైపులా కమ్మేందుకు సిద్ధంగా వున్నాయి సరస్వతి కావాలనే పనిగట్టుకుని శ్రీహరి రూమ్‌కి వచ్చింది

శ్రీహరి చటుక్కున సరస్వతివైపు తిరిగి కొంచెం నిర్ఘాంతపోయాడు సరస్వతికి యింతలోనే కోపం వస్తుందనుకోలేదు 'సారీ సరస్వతీ నీకు కోపం వచ్చిం



ఉసు కుంటాను.'

'నాకేమీ కోపంలేదు. చూడు శ్రీహరీ నీతో ముఖ్యంగా మాట్లాడాలనే వచ్చాను. నువ్వు నాకు మాట యివ్వాలి.'

'యేమిటో అది ?'

'వీల్లేదు. ముందు మాట యిచ్చేకగానీ చెప్పను నేను'

ఘొల్లున నవ్వాడు శ్రీహరి : 'పిచ్చి సరస్వతి. అడిగిందుకు నీకే అంత సమస్యగా వుంటే యింక మాట యివ్వగలనో లేనో దీన్నిబట్టి వూహించలేనా నేను.'

'అంటే నువ్వు మాట యివ్వనంటావు'

'యింక వేరే అనేది యేముంది ?' శ్రీహరి చటుక్కున సరస్వతిని దగ్గరకి లాక్కున్నాడు. సరస్వతి గొంతులో మాటలు మెల్లగా వినిపిస్తున్నాయి. 'ఈ బంధం నువ్వు శాశ్వతంగా చేయాలనీ యిది నాకు యెప్పటికీ స్వంతం కావాలనీ అడిగేందుకు వచ్చాను చెప్పు నన్ను నువ్వు పెళ్లి చేసుకుంటే యేం?'

శ్రీహరి చేతులు పట్టు తప్పాయి, చాలా శాంతంగా అన్నాడు 'అమ్మా నాన్నలకి యిష్టం అయితే నాకు అభ్యంతరం యేముంటుంది? నిజంగా నువ్వంటే నాకు యిష్టం వుండి. చిన్నప్పటినుంచీ వొకే కంచంలో తిని యింత పెద్దవాళ్లం అయ్యాం నేను నిన్ను వదులుకోలేనేమో.'

సరస్వతి తలెత్తింది. 'అమ్మా నాన్నల యిష్టం. చాలా చిత్రంగా మాట్లాడు

మొగలి పొదలు

తున్నావు శ్రీహరీ ఈ కాలంలో కూడా నీలాంటివాళ్లు వుండే వుంటారు. అందుకే నాలాంటివాళ్లు యిలా అధోగతి అయిపో తున్నారు.'

మసక చీకట్లు క్షణంలో వ్యాపించేసి గదిని క్రీనీడలో ముంచెత్తేస్తున్నాయి. నీలి నీలి నీడలు యేటవాలుగా వచ్చేసి గీతలు గీతలుగా సరస్వతి మొహంమీద పడు తున్నాయి. శ్రీహరికి మరీ మరీ చూడా లనిపిస్తున్నా విగ్రహంతో నిలదొక్కు కున్నాడు. సరస్వతి అలాచూస్తుంటే ఆవిడ వేసే ప్రశ్నలకి తను సమాధానం యివ్వ లేడు సరస్వతి తనకు యెంతవరకూ అవ సరమో అర్థంకాకుండా వుంది,

'చెప్పు శ్రీహరీ నీతరఫనుంచి వచ్చే సమాధానంమీద భవిష్యత్ వుంది నాకు. అత్తకి నేనంటే ప్రాణం ఆసంగతీ నీకు కూడా తెలుసును నువ్వే పట్టుపడితే అత్త కాదంటుందంటావా?'

'అదికాదు సరస్వతీ'

'యేదికాదు? బ్రతుకులో మనకి అవసరం అయ్యేది యేమిటో అర్థంచేసికోలేని పాపాయిలం కాదు కదా!'

'అందుకు కాదు సరస్వతీ. నాన్న మండి పడతాడు. మీ అమ్మ కులం కానిదని ఆయనకు చాలా...'

సరస్వతి కళ్ళు యెర్రబడిపోయాయి : 'ఛీ! నీకెంత బుద్ధిలేదు నేను చదువుకో లేదు ఒప్పుకుంటున్నాను. చదువూ సంస్కారం పుట్టుకతోటే వొంటబట్టాయి నీకు. అంతేకాదు. ఆలోచించే శక్తికూడా వుంది అమ్మ కులం కానిది అంటే ఆవిడకు అసలు కులమే లేదనుకుంటున్నావా. ఆమాటకు వొస్తే మా అమ్మకులంకన్నా మీది గొప్పదే లనుకుంటున్నావా?'

'నామాటకాదు సరస్వతీ నాన్న నన్ను నిలువనీయడు సంఘం నన్ను చాలా నీచంగా చూస్తూవుంటే..'

'నువ్వు భరించలేవు అంతేనా చిన్నప్పటి నీమాటలు అప్పటి ఆటలూ అవన్నీ నాట కంలో కొన్నిక్షణాల పాత్రల్లా మిగిలి పోయాయి. పోనీ శ్రీహరీ గొప్పవాన్నే నాకన్నా అన్నిటా మించినదాన్నే చేసు కుంటావు నీకు అన్ని అర్హతలూ వున్నాయి'


'నాకు అందం తప్ప మిగతావి యేమీ లేవు. నాన్న అంతకట్నం యిచ్చుకోలేడు. చదువుకున్నవాడిని చేసుకునేందుకు కనీసం ఎనిమిదోక్లాసు కూడా పూర్తిచేయలేదు నేను


'అయినా నాకుగా నేనువచ్చి నిన్ను అడగడం ఛ! యెంత పొరబాటు చేశాను? వస్తాను. నీదగ్గరికి రానంతసేపూ ఏదో ఆశ. కానీ యిప్పుడు ఆశలేదు కొత్తసంగతి తెలుసుకున్నాను నీవల్ల నన్ను చేసుకుందుకి యెవరూ సాహసించరనే మాట అవన్నీ యెందుకు? నేను వస్తాను,' సరస్వతి వెళ్ళి పోతూంటే శ్రీహరి కిటికీలోంచి చూస్తూండిపోయాడు. అతని గుండెల్ని యెవరో నలిపివేస్తున్నారు కసిగా సరస్వతి యెన్నిమాటలు అంది? తన స్వభావం తెలీదా సరస్వతికి. కొంచెం వుద్రేకంవున్న తనని నెమ్మదిగా యెందుకు తేలేదు రాజీకి? 'సరస్వతీ వొకమాటవిని వెళ్ళు,' శ్రీహరి మనసులో మాటలు యెంత ప్రయత్నించినా పైకిరావడం లేదు

చీకటి కమ్ముతూ సరస్వతి నీడని మింగే స్తూంటే కిటికీ వూచలుపట్టుకుని చూస్తూండిపోయాడు డీలాపడిపోతూ.

* * *

సుభద్ర అద్దంలో చూసుకుంది. వొకటికి రెండుసార్లు – గుండ్రనిముఖానికి మెరిసి పోయే రెండు అందమైన చేపపిల్లల్ని పొందికగా అమర్చివున్నట్లున్నాడు భగవం తుడు, చక్కనికళ్ళల్లో గిరిగీసిన గర్వం




LIFEBUOY
for health
LIFEBUOY SOAP
ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది
లైఫ్‌బాయ్‌తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యమైన హాయి గొలుపుతుంది.
లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన సబ్బులో వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా
ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు.
లైఫ్‌బాయ్ మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది
హిందుస్తాన్ లీవర్ ఉత్పత్తి

కనిపిస్తోంది. లదేలేకపోతే సుభద్రని ప్రపంచం కన్నెత్తిచూడడం మాట అటుంచి పన్నెత్తి పలకరించేది కాదేమో?

తెల్లనిచీర, ఆ తెలుపుకు పోటీపడుతూ ఎర్రరంగు జాకెట్లు తల్లో మల్లెలు ఫక్కుమంటూంటే పలు వరుసలు తళుక్కుమంటున్నాయి సుభద్ర స్త్రీ అందరి ఆడవాళ్ళు చేసేపనే తనూచేసింది అందంగా అలంకరించుకుని భర్తకోసం కాపువేయడంలో తనేవీ కొత్తగా, వింతగా చేయలేదు

ప్రొద్దుపోతూంటె గోపాలం వచ్చాడు. కాళ్ళకు నీళ్ళు అందించి భర్తవైపు చూసింది. గోపాలం హడావడిగా వచ్చేసి వంటయింట్లో పీటమీద కూర్చుండిపోయాడు! 'చాలా ఆకలిగా వుందిసుభద్రా! కొంచెం అన్నంపెట్టు!'

సుభద్ర ఆశ్చర్యంగా అంది: 'ఏటూ కానివేళ యెద్దు ఈనిందన్నట్లుగా కొంచెం ఆగండి శ్రీనివాస్‌కూడా వచ్చేవేళ అయింది. కలిసి తిందురు గాని ?'


గోపాలం తలదించుకుని లోపలికి అడుగు వేశాడు ఆతనివెనకాలే అడుగువేసింది పట్టెమంచం మీద వెనక్కువాలి పడుకున్న భర్తకి దగ్గరగా వచ్చింది సరస్వతి యింకా రానే లేదు. శ్రీనివాస్ చీకటిపడితే గానీ రాడు అయినా ఈడేరిన పిల్లలు సాహసంగా,

మొగలి పొదలు

సంస్కారం లేనట్లుగా రానేరారు అందులో శ్రీనివాస్ విషయం వేరే చెప్పనవసరంలేదు నిశ్చింతగా భర్తవున్న ఆగదిలో ఆలోచిస్తూ కూర్చుంది ఉన్నట్లుండి అతని గుండెల మీద తలఆన్చి వెడమట్లా చేతులువేసి చాలా ఆశగా, ఆత్రంగా చూసింది సుభద్ర. గోపాలం కళ్ళుమూసుకున్నాడు 'ఎంతపని చేశాను నిన్ను యింత పసిదాన్ని కట్టుకుందుకు నాకు మనసు యెలావొప్పింది? యేదేవుడు రాశాడమ్మా నీ ముఖాన యిటువంటి రాత? పోనీ నిన్ను మరెవరైనా..' గోపాలం మరీ సాహసించి ఆలోచించలేకపోయాడు అతని గుండెల్లో భయం అంకురించి శరీరాన్ని మెదడుని ఆవరించేసి అతన్ని మాట్లాడనీయడం లేదు

'యేమండీ వొంట్లో బాగులేదా?' సుభద్ర నెమ్మదిగా అడిగింది.

అతను పక్కకి తిరిగి పడుకున్నాడు 'నిజమే సుభద్రా నాకే ఏమిటో చాలా నీరసంగా వుంది. అందుకే ఆకలి అంటూ వచ్చాను అది ఆకలి కాదేమో అసలు నాకు కాళ్ళల్లో శక్తిలేకుండా పోతోంది' అతనికి సుభద్ర మొహంలోకి చూసేందుకే భయంగా వుంది.



'కొంచెం కాఫీపెట్టి యివ్వనా? అమృతాంజనం రాయమంటారా? యేం చెయ్యమంటారు నన్ను,' సుభద్ర కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. భర్తకి యేవిధంగానూ సహాయం చేయలేకపోతున్నానేమో అనిపిస్తోంది. కాలు కాలినదానిలా పదే పదే తిరుగుతోంది గోపాలం మనసు మరిగిపోతోంది 'నేను నిన్నింక సుఖపెట్టలేను' నీబాధని అర్థంచేసుకోవా అనుకున్నా నిన్న ముట్టుకుంటేనే సరస్వతి జ్ఞాపకం వస్తోంది. నాకు చావాలని వుంది నిన్నింత అన్యాయం చేయలేకపోతే యేం? అని. కానీ అదీ చేతకావడం లేదు పిరికివాడిని బ్రతికిన్నాళ్ళూ దాని వుసురు పోసుకున్నాను యిప్పుడు నీ వుసురు తగలకుండా వుంటుందా నాకు. అతనిమాటలు గొంతు తెగిరావడం లేదు, బయటికి! 'నిన్ను తాకాలని లేదు నాకు వట్టి దౌర్భాగ్యుడిని నేను,' గోపాలం మంచంమీద లేచికూర్చుని శూన్యంలోకి చూస్తూంటే సుభద్రవచ్చి అతనిమొహంలోకి చూచింది.

గోపాలం కళ్ళు నిశ్చలంగా అలాగే వున్నాయి సుభద్ర వేడినిట్టూర్పులూ, నిరాశగా నొచ్చుకోవడం అతని చెవిసోకినా వెళ్ళినా వాటిని మెదడు గ్రహించడంలేదు.

వుండబట్టలేక అంది ఆఖరికి! 'యేమండీ నేనంటే మీకు యిష్టంలేదా? ఆరోజు అన్నిటికీ వొప్పుకుని చేసుకున్నారు. నాతో మాట్లాడండి!'

గోపాలం అన్నాడు. 'నీకు యెవరు చెప్పారు నిన్ను వుపేక్షచేస్తూ మాట్లాడడంలేదని? ఈమధ్య నాకు మనసు బాగు లేదు సుభద్రా'

'కళ్ళు మూసుకున్నా తెరచినా జానకే కనిపిస్తోంది. నిన్ను యెందుకు చేసుకున్నానో అర్థం లేకుండా'

తలెత్తి నిర్ఘాంతపోయింది 'అంటే . అంటే?'

'నన్ను మన్నించు సుభద్రా. నీయిష్టంతో నువ్వేది చేసినా నాకు యిష్టమే లవుతుంది ఆది. నేను నీకు చేసిన అన్యాయానికి నువ్వేదిచేసినా భరిస్తాను. అప్పుడుగానీ శాంతివుండదు నాకు'

సుభద్ర శరీరంమీద వుండివుండి నిప్పులు కురిపిస్తూంటే వాటితాలూకు సెగలూ,

పొగలూ గోపాలాన్ని చుట్టేశాయి. ఊపిరి సలుపుకో నివ్వకుండా అతను కోలుకోలేక పోతున్నాడు అందులోంచి.

'బ్రతుకంటే యెంత చులకన మీకు? మీరు ఆడదాన్ని యింతకన్నా యెలా అర్థం చేసుకోగలరు? అక్కయ్యపోయి అదృష్టవంతురాలైపోయింది నేనుచేసింది మీకు యిష్టంకాక మరేమౌతుంది? మీరు తిరగని

మొగలి పొదలు

భోగం వీధిలేదు. మీకులేని వ్యసనం అంటూ లేదు ఈ వ్యసనాలు వున్నవాళ్ళు యిచ్చే సలహాలు యింతకన్నా అమోఘంగా వుంటాయా వెర్రిగాని? మీరు చేసింది చాలా ఘనకార్యం అనుకుని వుంటారు. అందుకే ఇంత అన్యాయంగా మాట్లాడారు.

మహీధరోక్తులు

మహీధర నళినీమోహన్‌రావు



హింస పాపమనుచు నెదిరించి పగవాడు
చెనకుచుండ భజన సేయదగునె?
భరతజాతిశక్తి పద్మమే చెరనెరా!
హృదయవర్తి యిహ మహీధరోక్తి.

విద్యగలుగువాడు విశ్వప్రశ్రమం
బెరుగుగాని మూఢు డేమెరుంగు?
ప్రసవవేదనంబు వంధ్యను తెలియునా?
హృదయవర్తి యిహ మహీధరోక్తి.

కాంగిరేసుకిరసంధనము ఉన్న
నత్తుపిటము కెట్టు స్థిర మగునె?
దున్నజ్ఞాని యవ్వారె తప్పుకవచ్చునా?
హృదయవర్తి యిహ మహీధరోక్తి

సోవరిజము చెవుల సోక వర్తక జాతి
గంగవెర్రులెత్తి గంతులిడును
ఎర్రగుడ్డ జూచి యెద్దు వెర్రెత్తదా?
హృదయవర్తి యిహ మహీధరోక్తి.

అనుకరించు జాడ్యమాంధ్రులలో హెచ్చు
దమిళులందు లోభి తనము హెచ్చు
వంగబాబులందు స్వపరభేదము హెచ్చు
హృదయవర్తి యిహ మహీధరోక్తి.

తగదు, వలదు, పొమ్ము, తాకబోవకుమంచు
సఖి పల్కగా నిరాశ పడకు
ఆడవారిమాట కర్థమ్మే వేరులే!
హృదయవర్తి యిహ మహీధరోక్తి.

'నేను నలుగురినీ పిలిచి నలుగురిచేతా... ఛీ' యెంతమాట అన్నారు. నన్ను అందరూ నడిచినవారిలో పడేసి మీరుచూసి ఆనందించాలనుకుంటున్నారు'

'ఈపని 'మీ సరస్వతిచేత చేయించండి. నన్ను మానాన్న దిక్కులేక పంపలేదు మీ యింటికి పెద్దరి గౌరవం వుంటుందనీ, మంచి ఆశ్రయంతోబాటు సంఘంలో వున్న గౌరవాన్ని నన్ను దక్కించుకోమని చెప్పారేగానీ...

ఒక్కసారి మీ హృదయాన్ని తెరిచి మీ సరస్వతికి యిలాగే మరోవ్యక్తి చేయమంటే యేం చేస్తారో చెబుతారా? మాట్లాడరేం?'

'నిజమే సుభద్రా. ఆ మనసుతోటే నిన్ను యేవో చెయ్యమని అన్నానేగానీ ఇటువంటి అర్థాలు వస్తాయని నేను అనుకోలేదు

'సరస్వతిని చూస్తున్నట్టే నిన్ను చూస్తుంటే నాకు మనసులో భయం పుట్టుకువస్తోంది నేను ఎన్నో యిళ్ళకి వెళ్ళాను. ఎందరినో నాకోసం నాశనం చేశాను. ఇన్నాళ్ళ జానకి అనారోగ్యం తరువాత ఆ యిళ్ళకి వెళ్ళేటప్పుడు యెప్పుడూ అనిపించలేదు నాకు సరస్వతి మీద వున్న మమత కాని దురదృష్టం నిన్ను ఎందుకు చేసుకున్నానా అని బాధపడని క్షణంలేదు. నన్ను ఏం చేయమంటావు?'

సుభద్ర నవ్వింది చాలా హేళనగా. అంతకంతకు అణిగిపో బాధ ఉప్పెనలా పొంగుకువస్తోంది 'నిజమే మీకు అలాగే అనిపిస్తుంది అందరి యిళ్ళూ పావనం చేసి వాళ్ళ సుళ్ళుచేసుకుని మీకు మగతనం లేకుండా యింకా యేదో.'

సుభద్ర చెంప లదిరిపోలేదు. గోపాలం కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి 'నువ్వు ఏమనుకున్నా భరిస్తాను ఆ మాటలు వింటుంటే యేదో తృప్తి నీచేత యింకా యిలా అనిపించుకుంటేనే నాకు మనశ్శాంతి'

శ్రీనివాస్ అద్దుగుల దవ్వాడు వినిపిస్తుంటే సుభద్ర నోరు మూతవేసుకుంది. కడుపులో రవరవ నరకం అనుభవిస్తూ ఏదీ చేయలేక చేతగాక పిచ్చిదానిలా కొట్టుకుపోతోంది మనసులో చికాకుతోటి.

(ఇంకా ఉంది)

సినిమాలలో అసభ్య వస్త్రాలంకరణ

ఆంధ్ర సోదరీమణులకు ఒక ఆంధ్ర మహిళగా నాదొక విన్నపము నా విన్నపం కేవలం సినిమాలలోని అసభ్య సన్నివేశాలు, అసభ్య వస్త్రాలంకరణను గురించి మాత్రమే నేటి సినిమాలలోని వస్త్రాలంకరణ ఎంత అసభ్యంగా వుంటుందో అందరికీ తెలిసిన విషయమేనని దీనిని గురించి వివరించి వ్రాయాలంటే వ్రాయనలవికాని విషయమే. కాని సాంప్రదాయాన్ని, సంస్కారాన్ని ఆశించే స్త్రీ హృదయం ఇటువంటివి చూస్తూ ఊరుకోమంటే ఊరుకోలేదు. నిజానికి ఆంధ్రమహిళల కట్టూ, బొట్టూ వనితా లోకానికే వన్నెతెస్తాయన్న విషయం లోకానికి సువిదితం. ఈకట్టూ, బొట్టూ చూసుకొనే మనము ఎంతో గర్వపడతాం. దీనివల్లనే మనకు సంఘంలోనూ, దేశంలోనూ, ప్రపంచంలోనూ కూడా గౌరవం, మర్యాద దక్కుతున్నాయి. ఇలాంటి కట్టూ, బొట్టూ వున్న ఆంధ్ర మహిళలమైనందుకు మనమెంతో గర్వపడుతుంటాము. అలాంటి మన సంప్రదాయాలకే విరుద్ధంగా చాలా అసహ్యంగా వస్త్రాలంకరణ చేస్తున్నారీనాడు సినిమాలలో (అన్ని సినిమాలలో నని నేననడం లేదు)

సినిమాలు చూచినవారికి ఆనాటి సాంప్రదాయాలు, సంస్కృతి కళ్ళకు కట్టినట్లుగా వుండాలి. ముందు తరాలవారికి ఈనాటి సాంప్రదాయాలు నేటి సినిమాలవల్ల తెలిసేట్లు ఉండాలి. కాని ప్రజలలో ఉండే సాంప్రదాయానికి, సినిమాలలో చూపే వాటికి ఎక్కడా పోలికే ఉండడం లేదు.

నేటి సినిమాల్లో పైటలు లేకపోవడం అలవాటైపోయింది (అది ఎందువల్లనో) ప్రస్తుతం తీసిన కొన్ని సినిమాలలో పావడలకి కూడా ద్వారాలు పెట్టడం అండర్వియరు కనిపించడం జరుగుతోంది కొందరు పాత్రధారిణులకు బిగుతు లాగూలు వేసినపుడు వారు స్త్రీలో పురుషులో కూడా వెంటనే తెలిసికోలేక పోతున్నాము. ఇది మరీ హాస్యాస్పదమైన విషయం. సినిమాలలో చూసేవి ఆదర్శప్రాయంగా ఉండాలే కాని అసహ్యంగా ఉండకూడదు ఒక విధాన (డ్రెస్) స్త్రీకి వేసేదుస్తులు ఆమెవరకే తగును కాని మిగిలిన ప్రతిస్త్రీని అటువంటి అసభ్య వస్త్రధారణతో చూపించడం కడు విడ్డూరం. ఇలా చేస్తున్నందువల్ల స్త్రీకి సంఘంలో ఏమైనా గౌరవం ఉంటుందా? ఇంతకాలం పూరుకోవడం మన తప్పు. సినిమాలకు డబ్బు రావాలనుకుంటె "స్త్రీ"ని అనేక భంగిమలలో అసభ్యంగా చూస్తేనే వస్తుందా? సెన్సారు బోర్డువారు ప్రతి సినిమా చూపిన తరువాతనే విడుదల చేస్తున్నారా? స్త్రీలకు ఆ బోర్డులో స్థానం ఉన్నదా? ఒకవేళ "స్త్రీ" ఆ బోర్డులో వున్నా ఇలా జరుగుతూందంటే ఆశ్చర్యపడాల్సిందే! సినీరంగంలో డబ్బుకోసం ఇలా స్త్రీని అగౌరవపరచడం సహించరానిది కాబట్టి పెద్దలు, పూజ్యులు అయినవారు మా బాధను అర్థంచేసికొని మన సత్సాంప్రదాయాలు, సంస్కృతి నిలబడేటట్లు చూడాలని నా ప్రార్థన.

సినిమాలలో లేని కొన్నింటిని ప్రకటన కొరకు మరీ అసభ్యంగా తయారుచేయటం అప్పుడప్పుడు జరుగుతోంది. వాటిని పెద్ద సైజులో తయారుచేయించి, ముఖ్యమైన స్థలాల్లో, పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజాకర్షణకోసం పెట్టేస్తున్నారు. అందువలన సినీవ్యాపారం బాగా సాగుతోందేమో కానీ అటువైపుగా వెళ్ళే ఆడవాళ్ల పరిస్థితిని గురించి ఎవరైనా ఆలోచించారా? అటువంటి పోస్టర్లు పెట్టకుండా ఆ ఊరి పెద్దలు వారించాలి. ప్రస్తుతం కొందరు సౌమ్యహృదయులు, భారత స్త్రీ బాధనర్థం చేసుకొన్నవారు వాటిని అరికట్టుతున్నారు. ఇది మాకు సంతోషదాయకం. అలాగే ప్రతి ఒక్కరూ చేస్తే మాకీబాధ, ఆవేదన ఉండదుకదా?

ప్రతివారు సినిమా చూడాలని కుతూహలపడేవారే. వెళ్లక తప్పటంలేదు. అది ఎలాటి సినిమానో వెళ్ళేవరకూ ఎక్కువగా దాన్నిగురించి మనకు తెలియదు. ఇక వెళ్ళినతరువాత సినిమాలలోని అసభ్య వస్త్రాలంకరణ, సన్నివేశాలు వచ్చినపుడు ప్రతిమహిళా తలదించుకొని కూర్చుంటుంది

సాధారణంగా అభిమానస్థులు అలాంటి



సన్నివేశాలు వచ్చినపుడు లేచి వెళ్ళిపోతారు కూడా కొంతమంది ఈలలు వేస్తుంటారు ఈ అవహేళనలంతా సినిమాలలోని ఆడ వారి వస్త్రాలంకరణవల్లనే కదా? అప్పుడు సినిమాచూసే స్త్రీలబాధ ఎలా ఉంటుందో వర్ణనాతీతం. ప్రక్కన ఒకవేళ మగవా రుంటే ఎంతసిగ్గుపడిపోతామో చెప్పలేము స్త్రీని ఎందుకింత నీచస్థితికి దింపు తున్నారో తెలియడంలేదు అర్థనగ్నంగా స్త్రీని ప్రదర్శించే మన సినిమాలనుబట్టి మన సభ్యత, సంప్రదాయాలు ఎంత దిగ జారిపోతున్నాయో, ఋజువు అవుతోంది అలాంటి దృశ్యాలు వుంటేనే ప్రజలు ఎక్కువ చూస్తారు, అని అనుకొనే నిర్మా తలు, దర్శకులు ఉన్నారు కాని అది వట్టి భ్రమ అనిమాత్రం చెప్పగలను అటువంటి దృశ్యాలు వచ్చినప్పుడు 'ఛీ' అనుకోవటం సహజం కాని 'భలే' అనుకొనే ప్రేక్షకులు ఒక్కరైనా ఉండరు డబ్బు నిర్మాతలకు వస్తోంది అంటే అది మిగతావాటవల్లనే అయిఉండవచ్చును

మరొక ఆశ్చర్యకరమైన విషయం ఈమధ్య వెలువడిన కొన్ని పత్రికలలో ఒక ప్రఖ్యాత సినీకళాకారుడు దేవాలయా లను సినిమాలను ఒకేలాటి దృష్టితో చూడాలన్నారు! దేవాలయాలకు, సినిమా లకు ఎంత వ్యత్యాసముందో ప్రతిఒక్కరూ వూహించుకోవచ్చు అలా ఆయితే వారి

సినీరాజ్యంలో..

దృష్టితో చూచినయెడల ఇకముందు సిని మాలలో ఎటువంటి ఘోరదృశ్యాలను చూడవలసివస్తుందో కదా? ఏమిటీ దారుణం? ఇలా జరుగనీయవలసిందేనా? మహిళాలోకం ఇంకా నిద్రపోవలసిందేనా? 'స్త్రీ' సహనానికి ప్రతిరూపమనే విషయం ఇలాంటి వాటిలోకూడా ఋజువుచేసు కోందామా? లేదు ఇకముందు అసభ్య సన్నివేశాలను, వికార వస్త్రాలంకరణను మనం ప్రతిఘటించాలి అందుకు అందరు స్త్రీలు సహకరించి, మన వ్యక్తిత్వాన్ని నిల బెట్టుకోడానికి ప్రయత్నించాలి


ఒక సినిమాతీస్తే దానిలో ఎలాటి హాస్య సన్నివేశమైనా పెట్టుకోవచ్చు కాని అసభ్య సన్నివేశాలు పెట్టడం సమం జసంకాదు. ఇది స్త్రీజాతికే అవమానం, అగౌరవం ఇలా నటించే నటీమణులను గాని, నిర్మాత, దర్శకులనుగాని ప్రస్తుతం నేనేమీ విమర్శించను కాని వారికి నా మనవి ఏమిటంటే ఇకముందు ఇలా జరుగ కుండా చూచుకోవటం మంచిది నిర్మాతలు ఎంతో డబ్బు ఖర్చుపెట్టి సినిమాలు తీస్తున్నారు కదా? వారు అందులో కొంత డబ్బు అయినా స్త్రీకి వంటినిండా బట్ట యివ్వడానికి కేటాయించలేక పోతున్నారనేది విచారించదగ్గ విషయం ఈనాడు ప్రతి

బాలిక చదువుకొంటోంది ప్రతిఒక్కరికి మన సంప్రదాయాలు తెలుసు, వారు భావి భారత నారీమణులౌతారు వారికి మంచి త్రోవలు చూపించే బాధ్యత పెద్దల పైననే ఉంది సినిమాలు చూచి మోజు పడి అలాగే ఉండాలని అనుకొనే బాలిక లున్నారు అది వారి తప్పుకాదు అసలు అలాటి ఆలోచనలు కలిగించేటటువంటి సన్నివేశాలు, వస్త్రాలంకరణ చూపించే మనదే తప్పు, అని నా మనవి ఇలాటి సన్నివేశాలు పోనుపోను ఎక్కువైపోతుంటే ఇదొకవిధంగా అవినీతికి దారితీస్తుంది సాంప్రదాయాలు అడుగంటిపోతాయి స్త్రీకి ఎక్కడా గౌరవం, మర్యాద లభించదు. అసలు మేము తలెత్తుకొని తిరుగలేము

ప్రతి సినిమాలోనూ 'సెక్స్'కు సంబం ధించిన దృశ్యాలు ఉండడానికి వీలులేదు దీనివల్ల సినిమాలు విజ్ఞానానికి వినోదా నికి పనికి వస్తున్నాయనే అర్థమే మారి పోతుంది అంతగా కావాలనుకుంటే ప్రభుత్వం అనుమతి తీసుకొని, అలాటి కళ కోసం త్యాగం చేసే కళాకారులుంటే కేవలం 'సెక్స్'కు సంబంధించిన పిక్చర్సు తీసుకోవచ్చు అప్పుడు చెక్కుమంది ప్రజ లకు, ముఖ్యంగా స్త్రీలకు చాలా బాధ తగ్గించిన వారవుతారు తల్లిదండ్రులు పిల్ల లను అలాటి పిక్చర్స్‌కు (వేరుగాతీస్తారు గాబట్టి) పోకుండా చూచుకొంటారు ఆ పిక్చర్స్‌తో కాలక్షేపం చేసేవాళ్ళకు కావల సినంత కాలక్షేపం ఇలా చేస్తే అందరికీ మంచిదని నా అభిప్రాయం

ప్రస్తుతం విడుదలయిన సినిమాలను రీ సెన్సార్ చేయించవలెనని ఇకముందు సినిమాలలో ఇటువంటి అసభ్యకరమైన సన్నివేశాలకు, వస్త్రాలంకరణకు స్థానం ఉండకుండా చూడవలయునని ప్రభుత్వాన్ని మరీ మరీ ప్రార్థిస్తున్నాను ఈ అభి ప్రాయాలు నా వ్యక్తిగతమైనవి, ఒక స్త్రీగా, ఒక తల్లిగా నాలో కలిగినవి అవి త్వరలో అమలు పరుస్తారని ఆశిస్తున్నాను.

—కె. హేమలత ●





డాక్టర్! డాక్టర్!

బొంబాయి మెయిల్లో సెకండ్క్లాసు బండిలో నిద్రపోకుండా కూర్చున్నాడు డాక్టర్ ప్రభాకర్. అర్ధరాత్రి దాటిన వెనుక కమలాపురం స్టేషను రాగానే ప్రభాకర్ దిగాడు, డాక్టర్ బ్యాగ్, తోలు పెట్టెతో ప్లాట్ఫారం నిర్మానుష్యంగా వుంది. మినుకు మినుకు మని వెలిగే స్టేషన్ దీపాలు అంధకారాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి. మూడు నిమిషాలు ఆగి మెయిల్ వెళ్ళిపోయింది ఏవైపు చూచినా ఒక్క కూలీ కూడా కనబడలేదు అక్కడ ప్రయాణీకు లింకెవ్వరూ దిగినవారులేరు టిక్కెట్టు కలెక్టరుకు తన టిక్కెట్టు ఇచ్చి ప్రభాకర్ అడిగాడు, హాస్పిటల్ ఎంతదూరంలో ఉందని

"సుమారు రెండు మైళ్ళు, మీరు క్రొత్తగా వచ్చిన డాక్టరను కుంటాను"

"అవును రేపు ఉదయమే చార్జి పుచ్చుకోవాలి ఇదివరకున్న డాక్టర్ అకస్మాత్తుగా లీవు తీసుకొని వెళ్లిపోయినందువల్ల"

"మీరు ఈ రాత్రి స్టేషన్లోనే పండుకొని రేపు తెల్లవారిన తర్వాత పోవచ్చునే"

"ఎందుకు— రెండు మైళ్ళు నడవలేనా!"

"అది కాదుసార్ వూరు చేరడానికే మైలు నడవాలి పక్కా రస్తాలేదు కాలి బాట పొలాలు దాటుకొని వెళ్ళాలి ఇవి చీకటి రోజులు"

"అంతగా దారి కనబడక పోతే టార్చి వుంది నా వద్ద"

"మీ యిష్టం"

ప్రభాకర్కు ముప్ఫయి ఏండ్లు కూడా వుండవు. సన్నగా పొడుగ్గా ఉంటాడు మంచి ఆరోగ్యం, బలం యవ్వనోత్సాహం ఉన్నాయి వృత్తిలో వృద్ధికి రావాలనే కోరిక వివాహం కాలేదు అనుభవం తక్కువైనా సాహసం ఎక్కువ

స్టేషన్ ఆవరణ దాటి పొలాల ప్రక్కన కనిపిస్తున్న బాట పట్టాడు వీస్తున్న చల్లని గాలి హాయిగా వుంది నడుస్తుంటే స్టేషన్ మరుగైంది. దూరంలో కొండలు కనిపిస్తున్నాయి, పెద్ద కోటల్లాగ కొంతదూరం పోయిన వెనుక నక్కల అరుపులు వినవచ్చాయి అప్పుడప్పుడు గబ్బిలాలు ఒక చెట్టునుంచి ఇంకొక చెట్టుకు ఎగురుతూ చేసే వికృత శబ్దాలు కర్ణకఠోరంగా ఉన్నాయి

పొలాలు దాటినాక పోరంబోకు భూములు ఎగుడు దిగుడుగా వున్నాయి బాట కూడా అలాగే వుంది నడక వేగం తగ్గించాడు రయ్యని వీచే గాలిలో చెట్ల కొమ్మలు రాక్షసులు తలలాడిస్తున్నట్లు తోచింది ప్రభాకరుకు టికెట్ కలెక్టరు సలహానే మేలనిపించింది అయితే మళ్ళీ ఇప్పుడు స్టేషన్కు వెళ్ళడం వృధా, సిగ్గుచేటు

ఉన్నట్టుండి తన వెంబడి ఎవరో వస్తున్నట్లనిపించింది అతనికి తిరిగి చూచాడు ఎవ్వరూ లేరు తన చిత్తభ్రమకు నవ్వుకొన్నాడు కొంత దూరం వెళ్ళి మధ్యన పారుతున్న చిన్న సెలయేటిని దాటి పోయాడు

"డాక్టర్ డాక్టర్" స్త్రీ కంఠధ్వని స్పష్టంగా వినిపించింది ఏవైపునుంచి ఆ ధ్వని వచిందో తెలియలేదు చుట్టూ చూచాడు ఎవరూ కనబడలేదు. పిలిచాడు. తన మతి చలించింది కాబోలు.

డాక్టర్! డాక్టర్!

ఏదైనా మృగం అరుపు అలా వినిందేమో.

"డాక్టర్ డాక్టర్" మళ్ళీ. సందేహం లేదు. ఎవరో పిలుస్తున్నారు. ఎవరు? సమీపంలో కాపరం వున్న కాపువడుచేమో? వింతగా అమానుషంగా ఉంది.

"డాక్టర్ మళ్ళీ వచ్చావా నాకోసరం!"

ప్రభాకర్ గుండె ఒక క్షణం ఆగింది. పిదప దడదడ కొట్టుకుంది. అతనికి సహజంగావున్న ధైర్యం తగ్గిపోతూ వుంది. ఈ విపరీత సంఘటనాన్ని మనసు ఎదుర్కొనలేకపోయింది. వణుకుతున్న కాళ్ళతో ప్రయాణం సాగించాడు, గత్యంతరం లేక.

పది అడుగులు వేశాడు. అప్పుడు తనకు కనబడిన దృశ్యం ఇంద్రియాల్ని స్తంభింపజేసింది. నోట తడి ఆరిపోయింది. అతనికి కొంతముందుగా ఒక స్త్రీ ఆకారం నడుస్తున్నది చూచాడు. అది ఒక ఆకారమే— నిజమైన స్త్రీ కాదనే అభిప్రాయం రూఢి అయింది. తెల్లచీర— తెల్లరవిక— తల విరబోసుకొంది. ప్రభాకర్ దృష్టి ఆ యాకారంతో లగ్నమైపోయింది. చలించలేదు. దానివెంబడి యంత్రం లాగ నడిచాడు. ముందు, వెనక, ఇరుపక్కల ఏమున్నది చూడలేకపోయాడు. ఈవిధంగా ఎంతదూరం నడిచాడో తెలియదు. తటాలున ఒక వికటాట్టహాసం చేసింది ఆ వ్యక్తి. చటుక్కున నిలిచాడు. ముందు చూచాడు. రాత్రి మూడు జాములు గడిచినందున వ్యాపించిన మసక వెలుతురులో కనబడింది ఒక పెద్ద గొయ్యి. మూడు నాలు గడుగులు వేసిఉంటే ఆ గోతిలో పడి ఉండేవాడు.

చైతన్యం కలిగిందతనికి. ఆ స్త్రీ ఆకారం అదృశ్యమైంది. బుద్ధి స్వాధీనానికి వచ్చింది. ఆ వ్యక్తి ఒక దెయ్యమని స్ఫురించింది. ఇంతవరకు అతనికి దెయ్యాలంటే నమ్మకం లేదు. సైన్సు విద్యార్థి— డాక్టరూ అయిన అతనికి దెయ్యమనేది ప్రకృతి విరుద్ధం. మతి భ్రమణ మూఢవిశ్వాసంతో చేరి సృష్టించిన అమానుష స్వరూపం. చీకట్లో త్రాడు తొక్కి సర్పమనే భ్రాంతి వంటిది, అని తర్కించేవాడు, అపహసించేవాడు. షేక్స్పియర్ హామ్లెటు నాటకంలో హామ్లెట్ తండ్రి దెయ్యం కనబడి మాట్లాడుతుంది. ఆ నాటకం మూడు వందల సంవత్సరాలకు పూర్వం వ్రాసింది. ఆ కాలంలో శాస్త్రజ్ఞానం సంకుచితంగా ఉండడంవల్ల అప్పటి వాళ్ళకి దెయ్యాలంటే నమ్మకం వుండేది. ఇలా సమర్థించేవాడు.

ఒక విషయం గాఢంగా మనస్సుకు తగిలింది. దెయ్యాలు తెల్లవారితే అదృశ్య మవుతాయి అని ప్రతీతి. తనకు కనబడిన ఆకారం సహా అలాగే అదృశ్యమైంది. సంశయాంకురాలు చిగిరించినాయి.

వెలుతురుతోనే పోయిన ధైర్యం మెల్ల మెల్లగా వచ్చింది. భీతిచేత ముఖానికి పట్టిన చెమట చేతి రుమాలుతో తుడుచుకొని వడిగా నడక వారంభించాడు. ఆరు ఘంటలకు వూరు చేరాడు.

దారిలో కాఫీ త్రాగి హాస్పిటల్ చేరేసరికి ఏడు దాటింది గేటు తెరిచి లోపల ప్రవేశించాడు. వరాండాలో ఒక ముసలివాడు పరధ్యాన్నంతో కూర్చున్నాడు ప్రభాకర్ని చూడగానే అదిరిపడి లేచాడు చేతనున్న డాక్టరు బ్యాగ్‌వల్ల ఇతనే కొత్త డాక్టరని గ్రహించాడు

"డాక్టర్ బాబూ. ఇంత త్వరగా వస్తారని అనుకోలేదు ఏమీ తోచకుండా కూలబడ్డాను"

"అందుకనేనా అలా అదిరిపడ్డావు" ముసలి వాడు తక్షణమే బదులు చెప్పలేదు కొంతసేపటికి చెప్పాడు.

"కావండీ, మిమ్మల్ని చూచి ఒకప్పుడు ఇక్కడ డాక్టర్‌గా వుండిన మాధవరావుగారని భ్రమ పడ్డాను. అచ్చం తమలాగే వుండేవారు ఆయన."

"నీ విక్కడ ."

"నేను హాస్పిటల్ నౌఖర్ని డాక్టర్‌గారిక్కూడా నౌఖరన్నట్లే. ఈ ఆసుపత్రి పెట్టినప్పటి నుంచీ పని చేస్తున్నాను."

"నీ పేరు"

"రంగయ్యండి. పెద్దవాళ్ళు, బాగా ఎరిగిన వాళ్ళు రంగడూ అని పిలుస్తారు. మా అమ్మ రంగా అనేది.

"నేను రంగయ్యా అనే పిలుస్తాను."

"చిత్తం బాబూ రండి. ఇదో ఈ గది రోగులు కూర్చోడానికి. ఇటువైపుది డిస్పెన్సరీ కంపౌండర్ తొమ్మిదింటికి వస్తాడు. అయిదు, అయిదున్నరకు వెళ్ళిపోతాడు. కాన్పు కేసులుంటే మిడ్‌వైఫ్ రాగమ్మ వస్తుంది. ఆ లోపలి గది డాక్టర్ రోగుల్ని పరీక్ష చెయ్యడానికి. అదో ఆవెనకటి భాగం డాక్టర్‌గారు నివసించడానికి. వెళ్ళండి. నేను తెస్తాను పెట్టె స్నానానికి నీళ్ళు పెడతాను."

"సరే, పేషంట్లు అంటే రోగులు ఎప్పటి నుంచి వస్తారు."

"తొమ్మిదింటి నుంచి పదకొండు వరకు మళ్ళీ మూడు నుంచి అయిదు వరకు అవసరం వుంటే ఎప్పుడు పడితే అప్పుడే."

"ఓ బోలెడు టైముంది."

ప్రభాకర్ సూటుబూటు తీసి స్నానం చేసి ధోవతీ జుబ్బా ధరించాడు. రంగయ్య చూచి, "ఇలాగే వుండేవారు డాక్టర్ మాధవరావుగారు కూడా. అంతా అదే పోలిక."

"ఈ వూళ్లో పెద్దవాళ్లెవరు రంగయ్యా నీకందర్నీ తెలిసే వుంటుంది."

"ఆహా, పట్టాభిరామరెడ్డిగారు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు. అయిదారుగురు వకీళ్లున్నారు. వాళ్లల్లో గొప్ప ప్లీడరు శంకరంగారు సుబ్బయ్యసెట్టి పెద్దవర్తకుడు రాజశేఖరరెడ్డి అనే ఆయన ఉండేవాడు ఈ వూళ్లో ముప్పాతిక భూములు ఆయనవే చాలా పెద్దమనిషి పాపం అకస్మాత్తుగా ఆయన భార్య చనిపోగానే కడుపకు వెళ్ళిపోయాడు"

"ఈ వూళ్లో ఏమైనా విశేషాలున్నాయా, రంగయ్యా"

"అంటే ఏం బాబు"

"దెయ్యాలున్నాయా?"

"అదేమిటి బాబూ. నేనెప్పుడూ చూడలేదు. చెప్పుకుంటారు రాత్రిళ్లు ఒకమ్మాయి దెయ్యం చూచామని కొందరు రైతులు అయితే వాళ్లనేమీ చెయ్యలేదు ఎందుకండీ ఈమాటలు"

"అబ్బే, ఉరికే అడిగాను అంతే" అని తేల్చేశాడు ప్రభాకర్ మనసులో మాత్రం ఆందోళన పుట్టింది, తాను చూచిన ఆకారం ఒక అమ్మాయిదే.

కొందరు రోగులు వచ్చి మందు పుచ్చుకొని వెళ్లారు. రాత్రి అనుభవం మరిచిపోయాడు.

భోజనం చేసి సిగరెట్టు కాలుస్తూ వుంటే పట్టాభిరామరెడ్డి వచ్చాడు. అదీ ఇదీ మాట్లాడుకున్నారు.

"ఏమండీ ఈ వూళ్లో దెయ్యాలున్నాయా."

"ఆ గొడవ మీకెందుకండీ. మీరు డాక్టర్లు. ఇవన్నీ నమ్ముతారా."

"ఆధారం వుంటే ఏదైనా నమ్ముతాము, పుక్కిటి పురాణమయితే నవ్వి ఉరుకుంటాము"

"మావాడే రాజశేఖరరెడ్డి ఉండేవాడు ఈవూళ్లో. అతని భార్య హఠాత్తుగా మరణించింది. ఆత్మహత్య చేసుకుందని అంటారు. కారణం నిర్ధారణ కాలేదు. ఆవిడ దెయ్యాన్ని చూచామంటారు. తెల్ల చీర కట్టుకుని తల విరబోసుకుని ఉంటుందట. డాక్టర్ డాక్టర్ అనిపిలుస్తూ తిరుగుతుంటుందట."

ప్రభాకర్ గుండె కొట్టుకుంది ఆ ప్రస్తావన మార్చేశాడు కొంతసేపుండి రెడ్డి సెలవు తీసుకున్నాడు

ఆరాత్రి భోజనం చేసి పడకగదిలో కూర్చుని ప్రభాకరు సిగరెట్టు తర్వాత సిగరెటు కాలుస్తూ వచ్చాడు. నిద్ర చింతనే లేదు. రంగయ్యని వరాండాలో పండుకోమన్నాడు. వాడూ నిద్రపోలేదు. బీడీ కాలుస్తూ గోడనానుకొని కూర్చున్నాడు.

ప్రభాకర్ పత్రికలూ పుస్తకాలు చదవడానికి ప్రయత్నించాడు కాని మనసు పోలేదు ఆవైపు లేచి తలుపు తెరిచి చూచాడు. రంగయ్య మేలుకొన్నాడు.

"రంగయ్యా!"

"బాబూ."


"నాకు నిద్ర రావడంలే చదువుకోడానికి విసుగ్గా వుంది ఉదయం రాజశేఖరరెడ్డి భార్య కథ చెప్పావు అయితే పూర్తిగా చెప్పలేదని తోచింది. నీకంతా తెలిసే వుంటుంది. వినాలెనని వుంది. చెప్పు"

"అదెందుకు లెండి"

"ఏం ఫరవాలేదు. నీవు చెప్పావని ఎవరితోనూ చెప్పనులే"

"సరే మీ యిష్టం."

రంగయ్య చెప్పిన కథ ఇది రాజశేఖరరెడ్డిది పేరుపోయిన వంశం. మంచి భూస్థితి—ఇతర ఆస్తి, మర్యాదస్తుడు, మొదటి భార్య సంతానం లేక చనిపోయిన వెనుక చాలాకాలం మళ్ళీ పెళ్లి చేసుకోలేదు. ఆఖరికి అతని అక్క పట్టుపట్టి తన కూతుర్నిచ్చి పెండ్లి చేసింది. చక్కని అమ్మాయి. పేరు కస్తూరి. భర్త కన్నా ఇరవైయేండ్లు చిన్నది. రెడ్డి భార్యను ఆశతో చూచుకునేవాడు. ఆవిడ కూడా భక్తితో అనుకూలంగా మెలిగేది. కాపరానికి వచ్చి నాలుగేండ్లయినా సంతానం కలగలేదు. ఇలా ఉండగా రెడ్డికి ప్రమాదమైన జబ్బు వచ్చింది. న్యూమోనియా. అప్పుడు హాస్పిటల్ డాక్టర్ మాధవరావు. దాదాపు ముప్పయి ఏండ్లు. అయినా చాలా తెలివిగలవాడు. ఇంటికి వచ్చి పరీక్ష చేసి ఇంజెక్షన్లు మందులు ఇచ్చి గండం దాటించాడు. కాని పూర్తిగా ఆరోగ్యం కలగ



డాక్టర్! డాక్టర్!

లేదు. ఇంకా కొన్నినెలలు జాగ్రత్తగా మందులు పుచ్చుకోవడం అవసరమని చెప్పాడు. నౌఖర్లని పంపితే మోతాదు అవి సరిగ్గా అర్థం చేసుకో లేరు మీరే వస్తే బాగుంటుందని రెడ్డి భార్యకు సూచించారు ఇదంతా రంగయ్యకు తెలుసు తానూ డాకర్ వెంబడి రెడ్డి ఇంటికి పోయేవాడు గనుక

కస్తూరి రెండు రోజుల కొకసారి హాస్పిటల్‌కు మందుల కోసరం శ్రద్ధగా వచ్చేది కొన్నిరోజుల తర్వాత రాగానే మందు ఇచ్చి పంపకుండా లోపలి గదిలోకి తీసుకొనిపోయి ఏవో మాటలాడి పంపే వాడు నవ్వుకునేవారు, వాదనలో పడేవారు కస్తూరి హాస్పిటల్ వదిలి వెళ్లేటప్పుడు ఆవిడ ముఖంలో ఒక విధమైన ఉల్లాసం, సంతోషం కనబడేది అనుమానం బయలుదేరింది లోకం నోరు మూయ డం అసాధ్యం కదా అందులో చిన్నఊరు అతి రహస్యం బట బయలు, డాకరుకూ కస్తూరికీ సంబంధం ఉందని రెడ్డి నౌఖర్లు సహా గుసగుస లాడడం రంగయ్య చెవిని పడ్డది అతనికీ సందే హం కలిగింది కాని ఏమి చెయ్యగలడు. డాకర్ తన యజమాని ఆవిడ గొప్పవారి భార్య క్రమేపి పరిచయం హద్దు మీరినట్లు కనబడింది రంగ య్యకు హాస్పిటల్ నుంచి వెళ్లేటప్పుడు ఆవిడ వైఖరి అనుమానాన్ని బలపరిచింది తలవెంట్రు కలు చెదిరి వుండడం, చీరనలిగి ఉండడం బొటు చెరిగి పోవడం

రెడ్డికి సహా అనుమానం కలిగి వుంటుంది ఊళ్లో అనుకునే మాటలు అతని చెవులకు అంద కుండా వుంటాయా, అయినా భార్య హాస్పిటల్‌కు పోవడానికి అడ్డు పెట లేదు.

మూడు మాసాలు గడిచినాయి ఒకరోజు డాక ర్‌కు కస్తూరికి పెద్ద వాగ్వివాదం జరిగింది రంగయ్య విన్నాడు ఎందుకో తెలియదు కస్తూరి వెళ్లేటప్పుడు ఆవిడ కండ్లల్లో నీళ్లు నిండింది చూచాడు రంగయ్య ఏదో విపరీతంగా పరిణమిం చింది వీళ్ళ పరిచయం అనుకున్నాడు ఆమర్నాడే వచ్చింది కస్తూరి ఆలస్యంగా, ఎవ్వరూ లేనప్పుడు డాకర్ ఏదో ఇంజెక్షన్ ఇచ్చి పంపేశాడు అదే ఆఖరు రోజు, ఆతర్వాత కస్తూరి హాస్పిటల్‌కు రానేలేదు

ఆరాత్రి కస్తూరి తీవ్రమైన జ్వరంతో పిచ్చిగా మాట్లాడుతూ వున్నదని కబురు వచ్చింది విసుగుతో డాకర్ మాధవరావు వెళ్లాడు స్పృహ లేకుండా ఉండడానికి ఇంజెక్షన్ ఇచ్చి వచ్చాడు మర్నాడు రక్తస్రావం ప్రారంభమై నిలవకుంటే మిడ్‌వైఫ్‌ను పిలిచారు ఆమె పరీక్షించి రెడ్డితో చెప్పింది కస్తూరి గర్భవతియని, గర్భం కరిగిపోయి నందున ప్రమాదమైందని రెడ్డి ఈ మాట ఎవ్వరితో చెప్పవద్దన్నాడు ఆమె తర్వాత ఎప్పుడో ఈ విషయం రంగయ్యతో చెప్పింది కస్తూరి స్మరణ రాకుండానే పరలోకానికి వెళ్ళిపోయింది ఇది జరిగిన వారంలో మాధవరావు సెలవు పెటి ఊరు విడిచిపోయి ఇంకో హాస్పిటల్‌కు బదిలీ అయినాడు ఆ కస్తూరే దెయ్యమయిందని అను కుంటారు.

"రంగయ్యా, నీ వెప్పుడైనా చూచావా ఈ.. దయ్యాన్ని" సంకోచంతో అడిగాడు ప్రభాకర్

"లేదు బాబూ చెప్పుకోగా విన్నాను డాకర్ డాకర్ అని పిలుస్తూ తిరుగుతుందని"

ప్రభాకర్‌కు తన డాకర్ బ్యాగ్ జ్ఞాపకానికి వచ్చింది

"అయితే నాకు పూర్వం ఈ హాస్పిటల్‌కు వచ్చిన డాకర్లు ఎవరైనా చూచారా"

"లేదండీ వాళ్ళందరు బాగా వయసు చెల్లిన వాళ్ళు భార్యా బిడ్డలతో ఉండేవాళ్లు"

ప్రభాకర్ కెందుకో ఒడలు ఝల్లుమనింది. రంగయ్య తనను చూడగానే డాకర్ మాధవరావు అని భ్రమపడ్డాడు అదే వయస్సు పోలికలూ అవే అన్నాడు

"రంగయ్యా, ఇంకొక్కటి అడుగుతాను. ఆ అమ్మాయి చనిపోవడం మాధవరావు వల్లనేనా"

"ఎలా చెప్పను బాబూ ఆయన డాకరు నేను నౌఖర్ని డాకర్ మీద అంత అపవాదు వేయ గలనా"

"పోనీ ఊళ్లో ఏమనుకునేవారు" రంగయ్య పలకలేదు

"భయంలేదు చెప్పు"

"డాకర్ గారి వల్లనే ఆవిడెకు గర్భం వచ్చిం దని, దాన్ని కరిగించడానికి ఏదో ఇంజెక్షన్ ఇచ్చా డని, అది ప్రమాదం చేసి, తుదకు ప్రాణానికే అపాయం కలిగిందని అనుకునేవారు"

"మరి ఆవిడ భర్త మాధవరావు మీద ఏమీ చర్య తీసుకోలేదా"

"లేదండి అలా చేస్తే ఆయన కెంత అవ మానం రాజశేఖరరెడ్డి గారిది పేరుప్రతిష్ఠగల్ల కుటుంబం ఆయన భార్య తప్పు కోరులో చెప్పుకుంటారా అయినా ఏమి ప్రయోజనం. పోయిన మనిషి మళ్ళీ వస్తుందా"

రంగయ్య ఆవలించాడు పాపం నిద్ర వస్తున్న ట్లుంది అని గ్రహించి ప్రభాకర్ "రంగయ్యా చాలా ఆలస్యమైంది పడుకో" అని చెప్పి గది తలుపు గడియ వేసుకొని దీపం ఆర్పి మంచం మీద మేను వాల్చాడు కానీ నిద్ర పట లేదు

హాస్పిటల్ గడియారం పన్నెండు కొటింది. ఒక్కొక్క గంట లెక్కపెటాడు ప్రభాకర్. అర్ధరాత్రి! ఈ సమయానికే దెయ్యాలు సంచ రిస్తాయన్న మాట జ్ఞప్తికి వచ్చింది అనిర్వచ నీయమైన భయం వేసింది ఛీ ఛీ ఎంత పిరికి వాణ్ణి అయిపోయానని తన్ను తానే మందలించు కున్నాడు కండ్లు మూశాడు. సేషన్నుంచి ఊరుకు నడిచి వస్తున్నప్పుడు కనిపించిన దృశ్యం మళ్ళీ కనబడింది దాన్ని తొలిగించడానికి ప్రయ త్నించినా సాధ్యం కాలేదు రంగయ్య చెప్పిన కథ ఎంత విషాదకరమైంది. మాధవరావెంత దుర్మా ర్గుడు ఆటువంటి వాళ్ళు డాకర్ వృత్తికే కళంకం తెచ్చేవాళ్ళు అతను ఎప్పటికైనా తగిన శిక్ష అను భవించాలి.



గోదురుకప్పల సంసార తాపత్రయం



రంగులరాట్నం

ఒకానొక 'మంత్రసాని' గోదురు కప్ప ఉంది. ఇది యూరపులో ఉంది. అయితే ఈ మంత్రసాని నిజానికి మగది. ఈ పేరుకు కారణం తండ్రి గోదురు కప్ప ఎంతో సంతాన తాపత్రయం చూపుతుంది. సుమారుగా 50 గుడ్లని రెండు 'కాళ్ళకి' ఉంచి వెనక జతకాళ్ళకి చుట్టేసు కొంటుంది.

మగజాతి కిది అవమానమని కాబోలు, కనబడకుండా రాళ్ళల్లో దాచి పెట్టుకొంటుంది. అంతగా గుడ్లు ఎండిపోతూంటే, చీకటి పడ్డాక, బయటకు వచ్చి నీళ్ళల్లో గుడ్లు తడుపుకొంటుంది. 3వారాల తరవాత పిల్లలు బయట కొస్తా యనగా నీళ్ళల్లో ప్రవేశించి, పిల్లలను వదిలి, తన బాధ్యత, బరువు వదుల్చుకొంటుంది !

సురినమ్ గోదురు ఇంకా చిత్రమైంది. ఇది దక్షిణ అమెరికాలో ఉంది. తల్లి వీపు మెత్తగా వేలు పెడితే కూరుకుపోయే దూది లాగా తయారవుతుంది. దాని పైన గుడ్లని ఒక వరస మందంతో తల్లిదండ్రులే పేరుస్తాయి. అవి అక్కడ అతికి క్రమంగా గోతులు చేసుకొని లోపలికి దిగిపోతాయి. పైన మూతలు కూడా తయారవతాయి. ఆ గిదుల్లోపల ఎదిగి చిరు గోదురులు తయారయి, మూతలు తోసుకొని, బయట పడతాయి.

చూడ్డానికి సురినమ్ చిత్రంగా ఉంటుంది. త్రికోణాకారం తల, శరీరం అంతా బల్లపరుపుగా ఉంటాయి. నోటికోణం దగ్గర చర్మం కొంత పొడుచుకొని వస్తుంది. చేతి వేళ్ళ చివర నక్షత్రం ఆకారంలో ఉంటాయి. అది దానికి సున్నితమైన స్పర్శాంగం. పైగా పాపం దీనికి నాలుక లేదు! దంతాలు లేవు !

— జమ్మి కోనేటిరావు

డాక్టర్! డాక్టర్!

గుండె ఝల్లుమంది! 'డాక్టర్! డాక్టర్' అనే పిలుపు వినబడింది. ఆరాత్రి వినబడిన కంఠ స్వరమే, కండ్లు తెరిచాడు. మంచం కిటికీ ప్రక్కనే వుంది. తొంగి చూచాడు. ఎవ్వరూ లేరు. మతి భ్రమ అని సమాధానం చెప్పుకున్నాడు.

"డాక్టర్! డాక్టర్"

ఈ మారు పిలుపు సమీపం నుంచి వచ్చింది.

"డాక్టర్. మాధవ్, నా కోసరం మళ్ళీ వచ్చావా"

ఆమాటలు వినబడినంతనే ఒకస్త్రీ ఆకారం ప్రత్యక్షమైంది సన్నగా పొడుగ్గా వుంది తెల్ల చీర. తల విరబోసుకుంది. ముఖం స్పష్టంగా అగుపడింది సహజసుందరమైన ఆముఖం ఎందుకో వికృతంగా ఉంది దుర్భరమైన బాధ పడుతున్నట్లు తోచింది.

ప్రభాకర్ దేహం చెమటతో తడిసిపోయింది. తదేక దృష్టితో చూస్తున్నాడు తటాయిన మంచం దిగి లేచాడు. గది తలుపు తెరిచి రంగయ్యని, లేపాలెనని అనుకున్నాడేమో కాని పిలువలేడు. ఆ అమానుష ఆకారం గదిలో ప్రవేశించి ఎదురుగా నిలుచుంది. తలుపు గడియ తీయకుండా ఎలా ప్రవేశించింది. భయంతో నిశ్చేష్టుడయ్యాడు.

ఆయ్యో ఆ వ్యక్తి తన మీదికి వస్తూ వుంది చేతులు పైకెత్తుకొని, "నన్నూ నా బిడ్డనీ, మన బిడ్డనీ హతం చేశావు కదూ నిన్ను బ్రతక నిస్తానా" అనే తీవ్రమైన పలుకులకు జవాబు ఇయ్యలేకపోయాడు ప్రభాకర్ నేను మాధవరావు కాదని .

ఎత్తిన చేతులు రెండూ తన కంఠాన్ని చుట్టి నట్లయింది ఒక వెర్రికేక వేసి స్పృహ తప్పి పడిపోయాడు.

ఉదయం రంగయ్య లేచి కాలకృత్యాలు తీర్చు కొని డాక్టర్ పడకగది దగ్గిరకి వచ్చాడు తలుపు మూసి వుంది. డాక్టర్ ఇంకా లేవలేదేమోనని, మిగతా గదులన్నింటినీ శుభ్రం చేశాడు మళ్ళీ వచ్చాడు పడకగదికి ఇంకా తలుపు మూసే వుంది. బాగా తెల్లవారింది ఇంకా నిద్ర పోతుంటాడా అని సందేహం కలిగి కిటికీలో నుంచి చూచాడు. డాక్టర్ మంచం మీద లేడు

ఆ లదేమిటి డాక్టర్ నేల మీద పడి వున్నాడు. ఏమైందో? తలుపు తట్టాడు రంగయ్య డాక్టర్ లేవలేదు త్వరగా వెళ్ళి హాస్పిటల్ దాటి మూడో ఇంట్లో కాపరం వున్న కంపవుండర్ని వెంట బెట్టు కొని వచ్చాడు డాక్టర్, నేల మీదే ఉన్నాడు

ఇద్దరు చేరి బలవంతంగా తలుపు బ్రద్దలు కొట్టి లోపలికి ప్రవేశించారు. డాక్టర్ విగతజీవు డైనట్లు తీర్మానానికి వచ్చారు.

నిజమే, డాక్టర్ పరలోకానికి వెళ్ళిపోయాడు. కక్కిన రక్తం కాలవలు గట్టింది.

తర్వాత ఎవ్వరూ ఎప్పుడూ కస్తూరి దెయ్యాన్ని చూడలేదు.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

జి. కె. కె. మెదక్

కొంతమంది ఈగవాలితే ఏనుగుపడ్డట్టు బాధపడతా రెందుచేత ?

వాళ్ల ప్రాణాని కదే ఏనుగ్గాబోలు మన కెలా తెలుస్తుంది.?

ఎస్. ఎమ్, తణుకు

పురుషులతో సమానంగా అన్ని హక్కులు మాకూ కావాలనే నేటి భామామణులకు మరి రైల్వే కంపార్టు మెంటుల లోను బస్సులలోను ప్రత్యేక సీట్లు, సినిమా హాలుల్లో ప్రత్యేక కౌంటర్లు దేనికో ? ఇవికూడా పురుషులతో సమానంగా పంచుకోవాలిగా ?

తప్పకుండా పంచుకోవచ్చు— పురుషులు తమ సభ్యతను పాటిస్తే. కాని ఈ రోజుల్లో స్త్రీని ఇటువంటి చోట్ల ఎంత గౌరవంగా చూస్తున్నారో మీకు తెలియని దేముంది? సమాన హక్కు లిచ్చినంత మాత్రాన గౌరవంగా చూడ కూడదని లేదే? పురుషులలో షివల్రీ చచ్చిపోయిన ఈ రోజుల్లో శారీరకంగా అబలలైన స్త్రీకి ఆ మాత్రపు ప్రత్యేక సదుపాయాలు ఉండక తప్పదు మాటకొస్తే, స్త్రీకి దారియిస్తేనూ, టిక్కెట్టు కొనుక్కోనిస్తేనూ చాలదు. అంతా అలా చేయగల్గాలి మీరు చెప్పినచోట్ల, ఇంకా రద్దీ రాస్తాలలో యువకులూ పెద్దవాళ్లూ కూడా పడే అవమానాలు— సభ్యత అడ్డువచ్చి చెప్పడం లేదు నేను క్షమించండి—

పి. ఎస్. ఎన్. ఆర్, కొత్తగూడెం

బాగు పడాలంటే ?

బాగుపడ్డమే!

టి. ఎస్. ఆర్, బొబ్బిలి

అయితే మీరు కుటుంబ నియంత్రణ వింతవరకు పాటిస్తున్నారో.

అక్షరాలా

ఎస్. ఎమ్, హైదరాబాదు

పక్కవాళ్ళు అది కొనుక్కున్నారు కాబట్టి మనం ఇది కొనుక్కోవాలి, లేకుంటే ఎదురింటి వాళ్ళ కది ఉంది కాబట్టి మన కదీ కావాలి అని అనుకునే స్వభావం స్త్రీలలో ఎక్కువ అనుకుంటాను.

ముఖ్యంగా ఇతర వ్యాపకాలుగాని సరదాలుగాని లేని స్త్రీలకి వారికే పోటీలో తృప్తి కల్గుతుంది. అందుచేత అది అవసరమా కాదా అన్న ఆలోచనకు లావివ్వరు అక్కడ 'ఉండడం' అన్నది ప్రధానంగాని ఆ వస్తువు అవసరావసరాలు కాదు

తెలుగురక్తం పంచుకుపుట్టి తెలుగు వాతావరణంలో పెరిగిన కొందరు తెలుగు సోదరులే 'తెలుగు అంతగా రైక్ చేయనండీ' అంటూ నోరు చప్పరిస్తారు ఏమనుకోవాలి ?

పూర్ ఫెలుగు! అనుకోండి. ఏం చేస్తాం.

కె. ఆర్, పెనుగొండ

జీవితంలో ఏదీ సాధించలేక పోతున్నాను ఎందువల్ల అక్కయ్యగారూ.

ఆత్రుతవల్ల కూడా ఒక్కొక్కప్పుడు ఏదీ సవ్యంగా జరక్క పోవచ్చు. నిదానం ప్రధానం సోదరా

ఎస్. పి. జగిత్యాల

కుటుంబ నియంత్రణద్వారా మాతృత్వమును అడ్డగించడం పాపముకాదా ?

కుటుంబం పెంపుదల ద్వారా మాతృమూర్తికి నరకం సృష్టించడం పాపం కాదనా?!

ఎమ్. ఆర్. ఎమ్, మద్రాసు

మీరు వ్రాసిన 'హృదయం చిగిర్చింది' బాగుంది చలనచిత్రంగా నిర్మిస్తే విజయవంతమవుతుంది మీరేమంటారూ.

వానరాకడ ప్రాణం పోకడ చెప్పలేం అంటారు అలాగే నేటి చలన చిత్రాల జయాపజయాలు కూడా

ఆనందంవలన అందమా? అందంవలన ఆనందమా?

క్షీరనీర న్యాయంగా రెండూ కలిసివస్తు అందం ఆనందం

రాఖీపండుగ గురించి మీరేమంటారు?

అది విశ్వ సౌభ్రాతృత్వానికి చిహ్నం.

పువ్వుకూ నవ్వుకూ తేడా ఏమిటి?

తేడాలేదు. రెండూ ఎదటి వారికి ఆనందం కల్గించేవే.

తాళిబొట్టుతో కలిగే ప్రేమ నిజమైన ప్రేమంటారా?

ఎందుకు కాకూడదు ?

పరిస్థితుల కనుగుణంగా మనం మసలు కోవడం సాధ్యమా?

సాధ్యమా అంటే కుదరదు సాధ్యపడేలా చూసుకోవాలి

స్త్రీ మనసు తెలుసుకోవడం ఎలా? తర్వాత దాన్ని మన మనసు కనుగుణంగా మార్చడం ఎలా?

అది ఎవరోచెప్తే తెలిసే విద్యకాదు స్వానుభవంగా రావాలి.

మంచి చెడ్డలు వ్యక్తిగతమైనవేనా?

మరి కాక?

కలలు నిజం కావచ్చునా?

ఆకోరికలు బలీయమైనవైతే ఆకలలు నిజం కావడంలో అబ్బురం లేదు

భగవత్సాక్షిగా జరగకపోతే అది వివాహం కాదా?

కాదని అనను గాని, భగవంతునికం టే ఈరోజుల్లో ప్రత్యక్ష సాక్షి రిజిస్ట్రారు. అయినా నమ్మకం మంచిది!

ఛీ ఇదేం ప్రపంచం?

చూసే వారిని పట్టి ఉంటుందది.

మనస్సాక్షిలేని వాళ్ళతో ఎలా ప్రవర్తించాలి?

వారిమనసాక్షి వారికే ఉంటుంది—

ఎమ్. వి ఆర్. బి, ఉరవకొండ

కాపురం ఉన్నఇంట్లో దోషముంటే భార్యాభర్తలమధ్య పోట్లాటలు వస్తాయని వాస్తుశాస్త్రం చెప్తుంది. అలాంటప్పుడు ఇల్లు మారిస్తే లాభం ఉంటుందా?

మీపిచ్చిగాని ఇల్లు దెబ్బలాడుకోమంటుందా ఏం? ఇల్లు మారినా మనుష్యులు వీరేగా!

వి. పి. కె, అనంతపురం

మీ ప్రశ్నావళి ఒకపేజీకే పరిమితమైందా? లేక ప్రశ్నలురాక ఒకపేజీకి పరిమితం చేసుకుంటున్నారా?

ఒకపేజీకి పరిమితం చేయాలని.

డి. ఏ. ఆర్. నంద్యాల

మీకు ప్రశ్నావళినందు పర్మా టెంపరరీయా? పెర్మనెంటా?

టెంపరరీయే—ప్రస్తుతం! ఏంచెయ్యను?!

ముగ్గురు మూర్ఖులు
భారత పౌరుని ఫిర్యాదు

'మహేష్'



ముగ్గురు మూర్ఖులూ మామూలుగా యేటి గట్టున చేరి, బాతాఖానీ ప్రారంభించబోతున్నారు అంతట్లోకే యెక్కడనుంచో ఒకవ్యక్తి వారి ముందుకు వచ్చాడు ఆ వ్యక్తి శరీరం యెంతో కాంతివంతంగా ఉంది. ఆజానుబాహువైన ఆవ్యక్తి తెల్లటి బట్టలను కట్టుకొని ఉన్నాడు

ముగ్గురు మూర్ఖులూ వెంటనే లేచి ఆవ్యక్తికి అడకోకుండానే నమస్కారం చేశారు అప్పుడు ఆ వ్యక్తి వారిని చేయియెత్తి, ఆశీర్వదించి యిలాగ ప్రశ్నించాడు

ఈ యేటిగట్టున చేరి, బాతాఖాని కొట్టే, ముగ్గురు మూర్ఖులు మీరేనా? నాయనలారా ?

"అవును స్వామీ!" అని వారు యేకగ్రీవంగా సమాధానం యిచ్చారు. మూర్ఖత్వం అనే దాన్ని ఒక యోగ్యతగా భావించి

'తామెవరు? స్వామీ!' అని చూడామణి ఆవ్యక్తిని ప్రశ్నించాడు.

'నన్నే నారదుడని అంటారు మీ వద్దకు వెళ్ళి జరిగిన సంగతినంతా చెప్పమని పరమేశ్వరుడు ఆజ్ఞాపించినందు వలన మీ దగ్గరకు వచ్చాను'

'స్వామీ! తాము నారద మహర్షులా?' అని ముగ్గురు మూర్ఖులూ మరొకసారి నమస్కరించారు

'కూర్చోండి నాయనలారా! నేను మీతో చెప్పవలసింది చాలా ఉంది' అని నారదుడు అనగానే ముగ్గురు మూర్ఖులూ మామూలుగా యిసుక మీద కూర్చున్నారు నారదుడు వారికి కొంచెం దూరంలోనే భూమి మీద ఆనకుండా కూర్చొన్నాడు

'స్వామీ! పరమేశ్వరుని ఆజ్ఞ యేమిటి?' అని చిదంబరం ప్రశ్నించాడు

"నేనే ఊరుకోలేక దీన్ని యింతవరకు తీసికొని వచ్చాను' అంటూ నారదుడు చెప్పడం ప్రారంభించాడు

'ఆంగ్లేయుల నుండి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మీరందరూ కలిసి యీ దేశానికి ఒక మతం అంటూ లేదని ప్రకటించారు కాని మాకు యీదేశం మీద ఉండే అభిమానం వలన నేనూ, మిగిలిన ఋషులూ, దేవతలూ కూడా దేవలోకం నుంచి తరుచుగా యిక్కడకు వస్తుంటాము'

'అయినా మీ ప్రకటనతో మాకు నిమిత్తం లేదు ఎందుచేతనంటే మేము మిమ్మల్నీ, మీనాయకుల్నీ చూసి యిక్కడకు రావడంలేదు వాల్మీకి, వ్యాసుడు, కాళిదాసు మొదలైన కవులూ చంద్రగుప్తుడు, శివాజీ, రాణాప్రతాప్ వంటి వీరులూ, శంకరాచార్యుడు, రామానుజాచార్యుడు, వివేకానందుడు మొదలైన మహాపురుషులూ జన్మించిన దేశం యీదేశం అనే అభిమానం వలన మేము యిక్కడకు వస్తుంటాము ఇంతకూ యిప్పుడు నేను, యిక్కడకు రావడానికి గల కారణాన్ని, వినండి' అంటూ నారదుడు తనకు సంబంధించిన కథను చెప్పడం ప్రారంభించాడు

భారత పౌరుని ఫిర్యాదు

ఒకనాడు నారదుడు మామూలుగా భారత దేశంలో సంచారం చేస్తూ ఒక పార్కులోనికి వెళ్ళాడు. అక్కడ ఒకమూల మాసిన బట్టలు,

పెరిగిన గడ్డంతో బక్కచిక్కిన భారతపౌరుడు కన్పించాడు అతన్ని చూడగానే నారదుడికి ఆశ్చర్యం కలిగింది. వెంటనే భారతపౌరుడు నారదుణ్ణి గుర్తుపట్టి నమస్కరించాడు. అప్పుడు నారదుడు అతన్ని యిలాగ ప్రశ్నించాడు

'ఏమిటి? భారతపౌరా! నువ్వు యింత నీరసంగా, దీనంగా ఉన్నావు మీకు స్వాతంత్ర్యం వచ్చి యిరవై సంవత్సరాలు అయింది. అనాదిగా యీ దేశపు మతం అయిన హిందూమతం మీ అభివృద్ధికి ఆటంకం అని చెప్పి దానికి యే విధంగాను సంబంధంలేని లౌకిక రాజ్యాంగాన్ని యేర్పాటు చేసికొన్నారు అన్నిదేశాల రాజ్యాంగాల నుంచీ కాపీకొట్టి మీస్వంత ఆలోచన యేమీ లేకుండా కట్టుదిట్టంగా తోలు అట్టగల రాజ్యాంగాన్ని, తయారు చేసికొన్నారు

'ఎవరికీ అర్థం కాకుండా, లేకపోతే యెవరి యిష్టమైన అర్థాన్ని వారు చెప్పకోవడానికి, వీలు ఉండేలాగున 'సోషలిస్టిక్ పేటర్న్ సొసైటీని నిర్మిస్తామని మీరందరూ శపథాలు చేశారు దాన్ని ప్రపంచమంతా యెల్లుగెత్తి చాటారు కదా! చిన్నా, పెద్దా అనే తారతమ్యం లేకుండా ప్రపంచంలో గల అన్నిదేశాల నుంచీ దొరికినంత వరకూ అప్పులు చేసి మూడు ప్రణాళికలు పూర్తి చేశారు

'ఇలాంటప్పుడు నువ్వు యెంతో ఉత్సాహంగా, ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటావని నేను అనుకొన్నాను కాని నువ్వు దానికి వ్యతిరేకంగా కన్పిస్తున్నావు నువ్వు యింత నీరసంగా ఉండడానికి కారణం యేమిటి?

'స్వామీ! యీ స్థితికి కారణం యేమిటో నాకు తెలియదు కాని నా జీవితం మాత్రం రోజు రోజుకు దుర్భరంగా తయారు అవుతూంది దేశంలో ఆహారమే కరువైపోతూంది ఆహార పదార్థాలు బజార్లో ఉన్నా, వాటి ధరలు విపరీతంగా పెరిగి పోయాయి ఒక్క ఆహారానికే కాదు ప్రతి వస్తువుకూ ధర పెరిగిపోయింది ఉండడానికి యిళ్ళు లేవు పిల్లలకు కావలసిన పాలడబ్బాలు కూడా దొరకని పరిస్థితి యేర్పడుతూంది'

'ప్రజల మాన ప్రాణాలకే విలువ లేకుండా పోయింది దేశంలో ప్రమాదాల సంఖ్య పెరిగిపోయింది విద్రోహశక్తులు రోజురోజుకు బలపడుతున్నాయి దేశాన్ని ముక్కముక్కలుగా చేయడానికి ఆందోళనలు సాగుతున్నాయి'

'మరొక ప్రక్క దేశపు సరిహద్దులకే భద్రత లేకుండా పోయింది పొరుగున ఉన్న దేశాలు మా దేశంలో నేలకొద్దీ చదరపు మైళ్ల ప్రాంతాన్ని ఆక్రమించుకొన్నాయి పొరుగు రాజ్యాల ఆక్రమ చర్యలు నానాటికి పెరిగిపోతున్నాయి' అని భారత పౌరుడు ఆయాసపడుతూ చెప్పి, కొంచెం విశ్రాంతి తీసికొన్నాడు

'అయితే, యీ పరిస్థితిని అరికట్టడానికి నువ్వు యేం చేశావు?' అని నారదుడు భారత పౌరుణ్ణి ప్రశ్నించాడు

'మహర్షీ! దేశంలో అవినీతి పెరిగిపోయింది. ఎక్కడ చూసినా అన్యాయం తాండవం చేస్తూంది అధర్మం ప్రజ్వరిల్లుతూంది ఈ పరిస్థితిలో నేను ఒక్కణ్నీ యేం చెయ్యగలను?'

'అధర్మం అనగానే నాకు జ్ఞాపకం వచ్చింది నువ్వు యెప్పుడైనా విష్ణుమూర్తిని పూజించావా?' అని నారదుడు భారతపౌరుణ్ణి మళ్ళీ ప్రశ్నించాడు

'విష్ణుమూర్తిని నేను రోజూ పూజించడం లేదు కాని అప్పుడప్పుడు పూజిస్తున్నాను రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి తిరుపతి కూడా వెడుతున్నాను అయినా యిప్పుడు ఆ ప్రసక్తి యెందుకు? స్వామీ!' అని భారత పౌరుడు నారదుణ్ణి ప్రశ్నించాడు

'అక్కడే ఉందయ్యా! వ్యవహారం' అంటూ నారదుడు తిరిగి చెప్పడం ప్రారంభించాడు

'బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ముగ్గురూ ప్రపంచం యొక్క సృష్టి స్థితి లయాలకు కారకులు అందుచేత ప్రపంచాన్ని అధర్మం నుంచి కాపాడవలసిన బాధ్యత విష్ణుమూర్తి మీద ఉంది అంతేకాకుండా, విష్ణుమూర్తి కృష్ణావతారం యెత్తినప్పుడు యేమని వాగ్దానం చేశాడో తెలుసా?

'ఎప్పుడెప్పుడు ధర్మానికి హాని, అధర్మానికి వృద్ధి కలుగుతుందో అప్పుడు నేను అవతరిస్తాను దుష్టులను శిక్షించడానికి, శిష్టులను రక్షించడానికి నేను అవతరిస్తాను'

ఇప్పుడు అధర్మం ప్రబలిపోయింది అందుచేత తను చేసిన వాగ్దానం ప్రకారం విష్ణుమూర్తి అవతారం యెత్తి యీ అధర్మాన్ని నశింపజేయవలసి ఉంది అందులోనూ నువ్వు అప్పుడప్పుడు విష్ణుమూర్తిని పూజ చేస్తూనే ఉన్నావు అయినా, యింతవరకూ విష్ణుమూర్తి అవతారం యెత్తలేదంటే తన బాధ్యతను తాను నిర్వహించడం లేదన్న మాట అందుచేత యీ పరిస్థితిలో నువ్వు విష్ణుమూర్తి మీద ఫిర్యాదు చేయడం మంచిది అని నారదుడు భారత పౌరుడికి సలహా యిచ్చాడు

'విష్ణుమూర్తి మీద ఫిర్యాదు చేయడం బాగానే ఉంటుంది కాని యెవరికి ఫిర్యాదు చేయడం? యెలాగ ఫిర్యాదు చేయడం? అనే విషయాల్ని ఆలోచించుకోవాలి గదా! స్వామీ!' అని భారతపౌరుడు నారదునికి సమాధానం యిచ్చాడు

'ఆ విషయాలన్నీ నాకు వదలి వేయవయ్యా నేను అంతా చెప్తానుగా! అసలు బ్రహ్మవిష్ణుమహేశ్వరులు ముగ్గురూ, పరబ్రహ్మ యొక్క మూడు రూపాలు అందుచేత వారు ముగ్గురూ సమానులే అందులో ఒకరు యేదైనా పొరబాటు చేస్తే మిగిలిన వారికి ఫిర్యాదు చేయాలి అప్పుడు మనకు న్యాయం జరుగుతుంది ఈ పరిస్థితిలో యీ అన్యాయాన్ని పరమేశ్వరుడికి ఫిర్యాదు చేయడం మంచిది ఆయన సరియైన చర్య తీసికొంటాడు అయితే పరమేశ్వరుని వద్ద ఫిర్యాదు చేయడం యెలాగా? అని నువ్వు ఆలోచించనక్కరలేదు నిన్ను కైలాసానికి తీసికొని వెళ్ళి పరమేశ్వరుని వద్ద నీ ఫిర్యాదును దాఖలు చేయించే బాధ్యత నాది తరువాత కూడా నీ తరఫున పరమేశ్వరుని వద్ద వాదించి నీకు న్యాయం జరిగే లాగున చేయడానికి ప్రయత్నం చేస్తాను. ఆ పైన నీ అదృష్టం ఇదంతా నువ్వు యేదో నాకు ఒరగబెడతావని చెయ్యడం లేదు కేవలం యీ భారతదేశం మీద ఉండే అభిమానం వలన నీకు యింత దూరం చెప్పవలసి వచ్చింది తరువాత నీ యిష్టం.'

'మహర్షీ! మీరు నా శ్రేయస్సును కోరి యింతగా చెబుతున్నప్పుడు మీ సలహాను నేను యెలాగ కాదనగలను నీట ముంచినా, పాల ముంచినా మీదే భారం' అని భారతపౌరుడు నారదునితో అన్నాడు

'అయితే, సరే కళ్ళు మూసుకో' అన్నాడు నారదుడు భారత పౌరుడు కళ్ళు మూసికొన్నాడు తరువాత భారతపౌరుడు కళ్ళు తెరిచేసరికి నారదునితో సహా కైలాసంలో ఉన్నాడు

కైలాసంలో, అప్పుడు పరమేశ్వరుడు యోగనిష్ఠలో ఉన్నాడు ప్రమథులు పరమేశ్వరుని స్తోత్రం చేస్తున్నారు దేవతలూ, ఋషులూ కూడా పరమేశ్వరుని దర్శనం కోసం కైలాసానికి వచ్చారు.

కొంచెం సేపు అయిన తరువాత పరమేశ్వరుడు యోగనిష్ఠను చాలించి అందరనూ చూశాడు. దేవతలూ, ఋషులతో పాటు నారదుడూ భారతపౌరుడూ కూడా పరమశివునికి నమస్కారం చేశారు

అప్పుడు, పరమేశ్వరుడు నారదుని చూసి యిలాగ పలకరించాడు

'విశేషా లేమిటి? నారదా! నీతో పాటు భారత పౌరుడు కూడా యిక్కడకు వచ్చాడు'

'పరమేశ్వరా! ఈ భారతపౌరుని దైన్యస్థితి మీకు నేనేమని చెప్పగలను? ప్రపంచంలోను, అందులో ముఖ్యంగా భారతదేశంలోను అధర్మం ప్రబలిపోయింది మానవ జీవితమే దుర్భరమైపోతూంది ఆ విషయమై, లోకరక్షకుడైన విష్ణుమూర్తి మీద మీ వద్ద ఫిర్యాదు చేయడానికి భారతపౌరుడు యిక్కడకు వచ్చాడు, అని చెప్పి నారదుడు తాను అంతకుముందు తయారు చేసిన ఫిర్యాదు కాగితాన్ని నందీశ్వరునికి యిచ్చాడు.

నందీశ్వరుడు ఆ ఫిర్యాదును పరమేశ్వరునికి యిచ్చాడు పరమేశ్వరుడు ఆ ఫిర్యాదును చదివి, వెంటనే విష్ణుమూర్తిని కైలాసానికి తీసికొని రావలసినదిగా నందికి ఆజ్ఞాపించాడు

కొంచెం సేపట్లో నందీశ్వరుడు విష్ణుమూర్తిని తీసికొని కైలాసానికి తిరిగివచ్చాడు పరస్పరాభివందనాలయిన తరువాత పరమేశ్వరుడు విష్ణుమూర్తితో భారత పౌరుని ఫిర్యాదును భృంగి చేతికి యిచ్చాడు భృంగీశ్వరుడు దానిని చదవడం ప్రారంభించాడు

పరమేశ్వరుని సన్నిధిలో

వాది— భారతపౌరుడు

ప్రతివాది— విష్ణుమూర్తి

లోకరక్షకుడైన విష్ణుమూర్తి మీద భారత పౌరుడు చేసిన ఫిర్యాదు యేమనగా

ఇందులో ప్రతివాది అయిన విష్ణుమూర్తి స్వర్గలోక రక్షకుడనీ, ప్రపంచంలో అధర్మాన్ని

(64వ పేజీ చూడండి)

రచయితల మహాసభలు - భాషాసేవ?

'తిరునాళ బాగా జరిగింది' అన్నారొక ప్రఖ్యాత రచయిత హైదరాబాదులో ఏర్పాటు చేసిన అఖిలభారత రచయితల సమావేశానికి వెళ్ళి వచ్చి 'మహాసభలు ప్రయోజనం సాధిస్తాయా ఎక్కడైనా?' అన్నారు ఆయనే మళ్ళీ ఎంతో విస్పృహతోను నిరాశతోను. 'కొందరు రచయితలు తాము ఎంతటి సాహిత్యోద్ధారకులో చాటి చెప్పకోడానికి ఈ సభలు బాగా ఉపయోగించాయ'ని మరో ప్రసిద్ధ రచయిత అన్నారు.

వార్తా పత్రికలలో విషయాలు చదువుతున్నా—వెళ్ళి వచ్చినవారు వెలిబుచ్చుతున్న అభిప్రాయాలని క్రోడీకరించినా—అఖిల భారత రచయితల సమావేశంలో ఆవేశం తప్ప ఆచరణయుక్తమైనది, చెప్పకోతగ్గది ఏమీలేదని అర్థమవుతున్నది.

రచయితల మహాసభలు జరగడం మంచిదే అందులోను—రోజురోజుకీ రూపు రేఖలు మారిపోతున్న తెలుగు భాషలో రచయితల మహాసభ (అఖిల భారత స్థాయిలో) అత్యంత అవసరమైనదే. కాని, మహాసభలు ప్రారంభించే ముందు ఆచరణ యుక్తమైన ఒక కార్యక్రమాన్ని పటిష్టంగా తయారు చేసుకోవడం మంచిది, కొందరు అనుభవజ్ఞుల సలహాలను పాటించి మహాసభలవల్ల భాషకి ఎలా మెరుగు పెట్టవచ్చునో, భాషని బాగు చేయడానికి మహాసభలని ఎలా వినియోగించుకోవచ్చునో, యోచించడం సముచితమైన పద్ధతి. ఈ విధమైన కృషి కొంటుపడడం వల్లనే సభలు జయప్రదం కాలేదని రచయితలు భావిస్తున్నారు.

అఖిలభారత స్థాయిలో ఇదివరకు మూడు మహాసభలు జరిగాయి ఈ మూడు మహాసభలు సాధించిన దేమిటి? తెలుగు భాషని పునరుద్ధరించడానికి ఎలాంటి శ్రద్ధ తీసుకున్నవి? అవసర పరిస్థితికి అనుగుణ్యమైన ప్రయోజనాన్ని సాధించగలిగేయా? అనుకున్నప్పుడు ఏ వొక్క ప్రశ్నకీ సమాధానం దొరకదు.

సభలు ప్రారంభించే ఉద్దేశ్యం గొప్పది. దానికి తగిన కృషిమీదే ఫలితాలు ఆధారపడి వుంటాయి వచ్చిన రచయితలమీదే సభల స్థాయికూడా ఆధారపడి వుంటుంది. దేశంలో చాలామంది రచయితలున్నారు. ప్రసిద్ధులుగా పేరుతెచ్చుకున్నవారు అనేకులున్నారు వీరు అఖిలభారత తెలుగు రచయితల సమావేశంలో హాజరుకాలేకపోయారూ అంటే అది రచయితల తప్పా? నిర్వాహకుల కృషి లోపమా? అని ప్రశ్నించుకోవలసివస్తున్నది.

మద్రాసులో తమిళ రచయితల మహాసభలు జరిగాయిగా అంటే అవి ఎంతటి సత్ఫలితాన్ని సాధించాయో అందరికీ తెలుసు. భాషాభిమానానికి బహుళప్రచారం గావించుకోవడమూ, రాజకీయంగా ప్రయోజనాలు సాధించడమూ మన మహాసభల ఉద్దేశ్యమై వున్నట్టు తోస్తున్నది.


నలుగురు రచయితలు కలిస్తే చాలు, అక్కడ సాహిత్యం ఉద్ధరింప బడుతుంది అనుకుంటే అది సరయినపద్ధతి అవునో కాదో సాహితీవేత్తలందరికీ తెలుసు. సమకాలీన రచయితలు కొందరు ఒకచోట కూడినప్పుడు అటువంటి సత్ఫలితాలు ఎప్పుడూ రావు రచయితల సంఖ్య ఎక్కువయినకొలదీ వాదోపవాదాలు పెరుగుతాయే కాని—అక్కడ సుహృద్భావ వాతావరణ మేర్పడి సాహిత్యం ఉద్దీపనమయ్యే కృషి జరుగుతుందీ అనుకుంటే అది సరికాదు ఈ విషయం మహాసభలవల్ల మనకి అనుభవమైనదే

ప్రాచీన కావ్యాలమీద, అప్పటి భాష మీద అభిమానమున్నవాళ్ళు వాటి గొప్పతనాన్ని అభివర్ణిస్తారు. ఆధునిక అభ్యుదయకవులు వేటి రచనల్ని విమర్శించుతూ తను రచనల గొప్పతనాన్ని విశదీకరిస్తారు! ఇందుకు ఇలాంటి మహాసభలు బాగా ఉపయోగిస్తుంటాయి. ప్రాచీన సాహిత్యాన్ని దించి, ఆధునిక సాహిత్యాని పెంచి చప్పబడిపోతున్న భాషకి ఒక చక్కని రూపమేర్పరచడానికి కృషిజరిగితే ఎంతయినా శ్లాఘనీయంగా వుండివుండేది. ఈనాడు విశృంఖలంగా విడుదలవుతున్న శృంగార రచనల్ని అదుపులో పెట్టాలనే యోచనే ఎవరికీ తట్టినట్టు లేదు! ఎంతసేపూ రాజకీయ వాతావరణాన్ని భాషకి—సాహిత్యానికి ముడిపెట్టే అర్థరహితమైన చర్చలు మాత్రం మహాసభల్లో ప్రస్ఫుటమవుతున్నాయి.

తెలుగుభాష రాజకీయాల్లోపడి ఎప్పటినుంచో నలిగి స్వాతంత్ర్యాన్ని కోల్పోతున్నది. రచనలలో రాజకీయాల ప్రభావం తగ్గించే ప్రయత్నం ఎంతయినా ప్రశంసనీయం. కాని, అందుకు చాలా కృషి కావాలి. ఉత్సవాలు, ఉపన్యాసాలవల్ల ఈ పని ఎప్పటికీ కాదు భాషావేత్తలు ఏక వాక్యం మీదకు రావాలి భాషకి ఏకత్వం కూర్చాలి దానిని ఉపయోగించడానికి ప్రజల్ని ఏకస్థులను చేయాలి. ఇది మూడురోజుల కార్యక్రమంలో అయిపోయే పని అయితే తెలుగు భాషకి ఈనాడు ఇంతటి దుస్థితి కలిగేది కాదు భాష ప్రమాణాన్ని పెంపొందించడానికి భాషలో కొత్త చైతన్యం తీసుకురావడానికి ఈ సభలు ఉపయోగపడవని అర్థమైపోయింది. మరి, వ్యక్తిగత విమర్శలకి మహాసభలే కావాలనుకుంటే యింకా యింకా జరగడం మంచిది. అయితే సభ ఉద్దేశ్యం అందరికీ ముందే తెలియపరిస్తే అవి తప్పకుండా జయప్రద మవుతాయి!

రచయితలు పరస్పరం ఒకరినొకరు అర్థం చేసుకోడానికయినా ఈ మహాసభ ఉపయోగించలేకపోయిందీ అంటే ఎంతో విచారకరమైన విషయం.

తిరుపతిలో ఏర్పాటుచేసినసభ వేంకటేశ్వర స్వామి మొక్కులు తీర్చుకోడానికి అవకాశమిచ్చిందని, హైదరాబాదులో ఈ సభ పాత మిత్రుల్ని కలుసుకుని పరామర్శించుకోడానికి ఆస్కారమయిందనిన్నీ ఒక రచయిత అభిప్రాయం. ఈ అభిప్రాయం సబబయినదేమోనని— హైదరాబాదులో అఖిలభారత రచయితల మహాసభ కార్యక్రమాల ద్వారా అర్థమవుతున్నది! —కవిమిత్ర.



సినిమా

వాహిని స్టుడియో మొదటిఫ్లోర్‌లో 'నిన్నే పెండ్లాడుతా' షూటింగును చూచేందుకు వెళ్లాను. అక్కడ నిర్మాత దర్శకుడు విఠలాచార్య ఒక యంత్రాన్ని రిపేరుచేస్తూ వుండడాన్ని గమనించి దగ్గరకువెళ్లి చూడసాగాను. 'అబ్బే...రిపేరు గిపేరు లేదండి ... దీనినిండా నీళ్లు పోసి వుంచితే చల్లగా గాలివీస్తుంది; చెమట కాయలురావు. సూక్ష్మంలో మోక్షం యిచ్చే సాధనం' అని చెప్తూ 'ఈమాదిరి వాటిని జగ్గాండేశ్వరరావు, సూర్యకాంతం కూడ కొన్నార'ని అన్నారు. మేము మాట్లాడడం కావడమే తరువాయి, షాట్ రెడీ అయిందని దర్శకుడు శ్రీనివాస్ హాస్యనటులు బాలకృష్ణ, గణేష్‌కు సూచన లిచ్చారు. వేణు కెమరాను ఆన్‌చేసారు. ఆల్ లైట్సు ఆనడంతో క్లాప్ యిన్, రన్నింగ్ టేక్ అనడంతో నటించడం ప్రారంభించారు.

బాలకృష్ణ, గణేష్ రోడ్‌సైడ్ రోమియోలు. వీళ్లిద్దరూ భారతిని ప్రేమిస్తారు. కాని ఆమెకు ఎన్. టి. ఆర్.తో పెళ్లి జరిగిపోయింది. అయినా ఆమెను వెంటాడుతూ సరాసరి ఆమె యింటికి వెళ్తారు. ఈ ఆకతాయిలను నాయిక మిద్దెపైకి తీసికెళ్లి, కొంచెంసేపు యేడ్పించి, రమణారెడ్డిచేత బయటికి గెంటేస్తుంది. పై సంఘటనలో నటీ, నటులందరూ ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్వించే విధంగా నటించారు.

* * *

విఠలాచార్యవద్దనుండి బయటకు రాబోతుంటె నిర్మాత మల్లికార్జునరావు యెదురయ్యారు. మనిషి హడావిడిగా వుండడాన్నిచూచి 'ఏమిటండీ, విశేషాలు' అని ప్రశ్నించాను. 'మరేంలేదు, మన పిక్చర్ని జూన్ 22 కంతా ముగించి జూలై 12 కు విడుదల చెయ్యాలనుకున్నాము. అందుకే ఆర్టిస్టుల కాల్‌షీట్లను, స్టుడియో అడ్జస్టుమెంట్సును గమనించడానికి వచ్చాను' అన్నారు.

సునందినీ పిక్చర్స్ విఠలాచార్య దర్శకత్వంలో తారీయెత్తున నిర్మిస్తున్న, జానపద చిత్రం మే 5 న ప్రారంభమైంది.



''బంగారుగాజులు''లో భారతి.

జూన్ 22 కు పూర్తవుతుంది. అంటే 46 రోజుల్లో చిత్రం పూర్తవుతుందన్నమాట. కాంతారావు, కృష్ణకుమారిలాంటి పెద్ద తారలు పాల్గొనే ఈ చిత్రంలో కోదండపాణి మృదుమధురమయిన పాటల్ని వినిపించారు.

నవరాగాలొలికించే పాట

'నిన్నే పెండ్లాడుతా' సెట్టు నుండి 'చల్లని నీడ' ఫ్లోర్ కెళ్లాను. అక్కడ గీతాంజలి చందనపు రంగుచీర, అదేరంగు బ్లౌజ్ ధరించి, జడను పైకి కొప్పులాగ ముడివేసుకుని కెమరాముందు నిలబడిందో లేదో, సర్వాలక్షణ సమన్వితులయిన యువతులు ఆమెను చుట్టుముట్టేసి 'హ్యాపీ బర్త్‌డే టు యూ' అంటూ అభినందన పరంపరల్ని విసిరారు. ఈ సన్నివేశాన్ని తాతినేని రామారావు జనరంజనీ పిక్చర్స్ 'చల్లనినీడ' కుగాను మనోహరంగా చిత్రించారు. ఈ సందర్భంలో చలపతిరావు 'దాశరథి' వ్రాసిన పాటకు తొమ్మిది రాగాలను మిళితంచేసి వినిపించిన సంగీతం మనల్ని యేదో స్వర్గలోకం అంటారే.....అక్కడకి తీసికెళ్తుంది. శ్రీమతి జమునారమణారావు, గుమ్మడి, హరనాథ్, అంజలీదేవి, ప్రభాకరరెడ్డి, రాజబాబు, రమాప్రభ, టి. జి. కమలాదేవి, తాకరాల ముఖ్యభూమికల్ని ధరించిన 'చల్లనినీడ' మీ నీడన జూన్ 28 న వుంటుంది. 'దిక్కు మొక్కు లేని ఒక అనాథస్త్రీకి సంపన్న కుటుంబీకులయింట్లో ఆశ్రయం దొరకడం, వీరి అబ్బాయి ఈ పేదరాలిని ప్రేమించడం, కుటుంబంలో మనఃక్లేశాలు యేర్పడడం, తర్వాత చల్లని సంసారంగా మారడం ఈ చిత్రం యొక్క కథాంశం. శ్రీ సుబ్బయ్యచౌదరి, చలపతిరావులు నిర్మించిన ఈ చిత్రానికి తాతినేని రామారావు యిచ్చిన ట్రీట్‌మెంటు, కథ యొక్క సెంటిమెంట్సు జనాన్ని కరుణరసంలో ముంచేసి, చిత్రాన్ని మళ్లీ మళ్లీ చూడాలనిపిస్తుంది. రాయల్ ఫిలింస్ ఈ చిత్రాన్ని జూన్ 28 న విడుదల చేస్తారు.

* * *



''చుట్టరికాలు''లో జయంతి, జగ్గయ్య.

వాహినినుండి విజయగార్డెన్స్‌కువెళ్లాను. ప్రాంగణంలోనే అడుగు ముందుకు వెయ్య లేకపోయాను. ఏదో తియ్యనిగానం...గంధర్వుల్ని సయితం తన్మయుల్నిచేసే కమ్మని సంగీతం; విని అలాగే పదినిమిషాలు నిలబడిపోయాను. నా పరధ్యానాన్ని పరికించిన పద్మనాభం లోపలికి తీసికెళ్లారు. రికార్డింగ్ రూములో సుశీల, ఘంటసాలలు మైక్ ముందు నిలబడి వీటూరి వ్రాసిన కమనీయమయిన పాటను కోదండపాణి నిర్దేశకత్వంలో అద్భుతంగా పాడారు.

"మాధవా! మాధవా
నను లాలించరా
నీ లీలాకేళీ చాలించరా
బాలను నేను
తాళగ లేను
అలసే మనసే తూలేరా!" అని

సుశీల ప్రారంభిస్తే,

"ఓ చెలీ, ఓసఖీ
సదా నీవాడనే
అందాలదేవీ అలుకేలనే
సందిటిలోనా బందీచేసే
సరగున నన్నే ఏలవే!!" అని

ఘంటసాల అందుకుంటారు. ఈ పాటకు కోదండపాణి తుంబురుడ్ని సహితం మైమరపించే రాగాన్ని అందించారు తెరపై జయలలిత, హరనాథ్‌లు నటించే యీపాటను



"బాంధవ్యాలు"లో
చంద్రమోహన్, లక్ష్మి

సినిమా

దర్శకుడు పద్మనాభం ప్రసాద్ స్టుడియోలో ఈస్ట్మన్ కలర్‌లో చిత్రీకరించారు.

*　　*　　*

విజయా గార్డెన్స్‌నుండి విక్రంకు వెళ్లాను. అక్కడ హాస్యనటుడు చలం హెరాల్డ్ కారులోనించి అప్పుడే దిగుతూ నన్నుచూచి పెట్టుకి రండి అని పిలిచారు 'ఏమిటీ చలంగారూ, మిట్టమధ్యాహ్నం ఎక్కడ్నుండిరాక' అని అడిగాను. అదేబాబు, సునందినీ చిత్రంయొక్క ఔట్‌డోర్ తిరుకుయికుంద్రంలో జరిగింది. అందులో కాంతారావు, నేను పాల్గొని 'సత్తెకాలపు సత్తెయ్య' షూటింగుకని యిక్కడకి వచ్చాను అన్నారు.

మూడు షెడ్యూల్స్‌లో 12 రీళ్లు

ప్రముఖ తమిళ దర్శకుడు బాలచందర్ మర్యాద మన్నన తెలిసినవ్యక్తి. నటీ నటులను ప్రోత్సహిస్తూ తక్కువ వ్యవధిలో ఎక్కువ ఎఫెక్టును తీసుకురాగల సమర్థులు. అందుకే ప్రతిదినం వేసుకున్న షెడ్యూలు కన్నా ముందుగానే షూటింగు పూర్తి

సినిమా డైరీ

● శ్రీదేవి కంబైన్స్ "చుట్టరికాలు" జూన్ 22న విడుదలౌతుంది.

● రవీంద్రా ఆర్ట్స్ "బంగారు గాజులు" 14 రీళ్ళు తయారయింది. శ్రీ సి. ఎస్. రావు దర్శకత్వంలో నాగేశ్వరరావు, భారతి, కాంతారావు, విజయ నిర్మల రేలంగి పద్మనాభం, గీతాంజలి నాగభూషణం ముఖ్య పాత్రలను పోషించారు. చలపతిరావు సంగీతాన్ని నిప్పించారు. తమ్మారెడ్డి కృష్ణమూర్తి యీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

● సుగంధి పిక్చర్స్ "గ్రామదేవతలు" గోల్డెన్‌లో మరలా ప్రారంభం మయింది. శ్రీ సి. ఎస్. రావ్ దర్శకత్వంలో తయారయ్యే యీ చిత్రంలో రాజసులోచన,జగ్గయ్య నాయకీ, నాయకులు.

● ప్రతిమా ఫిలింస్ యూనిట్ ఏర్‌కాడ్ నుండి జూన్ 3న తిరిగి వచ్చారు. శ్రీ ఎస్. డి. లాల్ దర్శకత్వంలో ధూళిపాళ, సత్యనారాయణ, గాక ఏబదిమంది పాల్గొన్న దృశ్యాలను చిత్రీకరించారు. శ్రీమతి షీలా, శ్రీ ఎన్. టి. రామారావు నాయకీ, నాయకులుగా నటిస్తున్న యీ చిత్రం నాల్గు రీళ్లు తయారైంది.

● రాజాపిక్చర్స్"రాజయోగం"ప్రస్తుతం ప్యాచ్‌వర్కు జరువుకుంటుంది. శ్రీ సుబ్బరామ దాస్ డైరెక్టు చేస్తున్న యీ చిత్రంలో రాజశ్రీ కాంతారావు నాయకీ, నాయకులు.

మీకు తెలుసా?

ప్రముఖ నటి శ్రీమతి అంజలీదేవికి సత్యసాయిబాబా దివ్యమహిమను తెల్పే మంత్రాన్ని సర్వదా జపించడం అలవాటు.

హీరో కాంతారావుకు తీరిక దొరికినప్పుడల్లా భగవద్గీత చదవడం అలవాటు.

ప్రముఖ హాస్యనటుడు పద్మనాభం అద్భుతంగా పాడగలరు.

నటి సుకన్యకు ట్రాన్సిస్టరును ఆన్ చేసుకుని, పుస్తకాలను చదవడం అలవాటు.

అక్కినేని నాగేశ్వరరావు ఆరవయేట నుండే నాటకాల్లో వేషాలువెయ్యడం ప్రారంభించారు. ఆడవేషంలో ఆయన్ను కుమార్తెగా చూచి వాళ్ల మాతృశ్రీ సంబరపడేది.

నటుడు కొంగర జగ్గయ్యకు సాహితీ సదస్సుల్లో పాల్గొనడం అంటే సరదా.

నటి శ్రీమతి రాజసులోచన తీరిక దొరికినప్పుడల్లా తన పుష్పాంజలి నృత్యాన్ని ప్రదర్శించడం పరిపాటి.

కథానాయిక కృష్ణకుమారికి అడం బరాలంటే గిట్టవు.

కావడం జరుగుతూవుంది. ఈ దర్శకుడ్ని పెట్టుకున్న యువనిర్మాత ప్రసాద్ అభినందనీయుడు, అదృష్టవంతుడు. అందుకేమూడు సెట్యూల్సులో 12 రీళ్ళ చిత్రాన్ని తయారుచేసుకో గలిగాడు.

గుమ్మడి, ఎస్వరలక్ష్మి దంపతులు. వాళ్ళకు ఒక్కగానొక్క కూతురు బేబిరోజా రమణి. ఒకరోజు పాపను డ్రైవర్ కాన్వెంటుకు తీసికెళ్ళాడు. కానీ, ఆపాప అదృశ్యమౌతుంది. డ్రైవర్ తెల్లముఖం వేసుకుని యిల్లు చేరుతాడు. ఎస్వరలక్ష్మి మండిపడుతుంది. అమ్మాయిని వెతికించమని భర్తను పురమాయిస్తుంది. అంతలో బేబిని భుజంపై పెట్టుకుని చలం అవతరిస్తాడు. ఈ సన్నివేశాన్ని దర్శకుడు బాలచందర్ కెమరామెన్ కె. ఎస్. ప్రసాద్ సహాయంతో చక్కగా చిత్రించారు.



("జీవితబంధం"లో కృష్ణకుమారి.)

నటజీవితంలో మైలురాయి

హాస్యనటుడు చలం యింతవరకు యెన్నో పాత్రలు ధరించాడు. కానీ, ప్రసాద్ఆర్ట్సులో తనకు యివ్వబడిన భూమిక తననట జీవితంలో ఒక మైలురాయిలాంటి దని, ఆపాత్రనుపోషించి ప్రేక్షకులచే సెభాష్ అనిపించుకునేలా దర్శకుడుబాలచందర్ తనచే నటింపచేస్తున్నారని, యింత చక్కటిపాత్రను నిర్మాత ప్రసాద్ తనకు యిచ్చినందుకు సర్వదా ఋణగ్రస్తుడనేనని వెల్లడించారు.

* * *

విక్రమ్‌నుండి వీనస్‌స్టుడియోకి దృష్టిని మరలించాను. స్టుడియో వెలుపల నిర్మాత తోట సుబ్బారావు, దర్శకులు పేకేటి, నటుడు గుమ్మడి పిచ్చాపాటీ చేస్తూవుండడాన్నిచూచి నేనూ అందులో భాగస్వామినయ్యాను లోకాభిరామాయణం జోరుగా సాగుతూవుండే సమయంలో కొంగర జగ్గయ్యవచ్చారు. రావడం జరిగిందో లేదో పేకేటి, కెమెరామెన్ చిట్టిబాబుకు లైట్స్‌రెడీ చెయ్యమన్నారు.

అది సరస్వతీనిలయం. కమల తన కుమార్తెకు యెట్టికారణంవల్లగానీ ఆమె తమ్ముడికిచ్చి ముడివెయ్యరాదని ఆఖరి ఘడియల్లో శ్రీనివాసుడుమాట తీసుకుంటాడు. ఎందుకోతెలుసా ? ఒకవాడు జగ్గయ్య బీదవాడు. జయంతి అతన్నివరించి పెంపొందుతుంది. తన కుమార్తెను గుమ్మడి బహిష్కరిస్తాడు. అదే జగ్గయ్య పెద్ద ఫ్యాక్టరీని నడుపుతూ మామగారింటి యెదుటనే పెద్ద బంగాళాను కడ్తాడు. అకాలమరణానికి గురి అయిన జగ్గయ్య ఆఖరిక్షణాల్లో జయంతి దగ్గర తన్ను అవమానించినవారితో సంబంధం త్రుంచుకోమని ఆదేశిస్తాడు. జయంతి తమ్ముడు శోభన్‌బాబు. కూతురు లక్ష్మి. శోభన్ లక్ష్మిని విడచి ఒకక్షణమయినా వుండలేడు. లక్ష్మి అతన్నితప్ప మరెవ్వరినీ కన్నెత్తయినా చూడదు. కానీ వీరియిద్దరికీ పెండ్లిజరుగుతుందా ? జగ్గయ్యమాట నెరవేరుతుందా ? అనెడి ప్రశ్నలకు సమాధానం శ్రీదేవి కంబైన్స్ 'చుట్టరికాలు'లో మీరు తెలుసుకుంటారు.

* * *

పరిచయం:




దర్శకుడు కె.ఎస్.ఆర్. దాస్

అది 1957వ సంవత్సరం. ఎందుకో బుద్ధిపుట్టింది సినిమాపరిశ్రమలో చేరిపోవాలని ఒక పదహారేండ్ల యువకునికి. అంతే వచ్చేసాడు మద్రాసుకు. చేరాడు ఎస్.భావనారాయణ దగ్గర. ఎవరో తెలుసా?అతడే కె.ఎస్.ఆర్.దాస్.

"బండరాముడు"చిత్రంనుండి గౌరి ప్రొడక్షన్స్ చిత్రాలకు ఎడిటరుగా, అసోసియేట్ దర్శకుడిగా పనిచేస్తూవుండిన దాసులోని ప్రజ్ఞాప్రాభవాన్ని గుర్తించి శ్రీ భావనారాయణ "లోగుట్టు పెరుమాళ్ళకెరుక" చిత్రాన్ని అతనిచే డైరెక్టు చేయించారు. మొదటి చిత్రంలోనే వుత్సాహాన్ని, విజ్ఞతను ప్రదర్శించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నాడు. కానీ ఆచిత్రాన్ని డైరెక్టు చేసిన తర్వాత రెండేండ్లు దర్శకత్వం ప్రక్కపోనందుకు కారణం భావనారాయణగారేనంటాడు దాసు. ఆయనే మరలా పిలిచి మరొక చిత్రాన్ని డైరెక్టు చెయ్యకుంటారేమో ననే తలంపుతో వుంటూ వుండే తరుణంలో వీరాజావచ్చి తన పిక్చరును డైరెక్టు చెయ్యాల్సిందిగా కోరినట్లు, స్నేహితుడి మాటను తోసెయ్యలేక "రాజయోగం" చిత్రాన్ని అంగీకరించినట్లు, ఆచిత్రం యొక్క రషస్ చూచి చాలామంది నిర్మాతలు డైరెక్షన్ చేసేటట్లు ల్సిందిగా కోరినట్లు, వ్యక్తపర్చారు.

ఏంగిల్స్‌ను యేర్పరచడంలోనూ, షాట్‌ను క్విక్‌గా తియ్యడంలోనూ, నటునియొక్క ఆకారాన్ని సామర్థ్యాన్ని గమనించి అతనికి తగినవిధంగా పాత్రను ఎన్నిక చేయడంలో నేర్పును ప్రదర్శిస్తూ పరిశ్రమలోని పలువురి పెద్దలచే సెభాషనిపించుకుంటున్న ఈ యువ దర్శకునికి పరిశ్రమలో సుస్థిరస్థానం లభించగలదని ఆశించవచ్చు.



"నిన్నే పెళ్లాడుతా"లో భారతి, యన్. టి. రామారావు.

'చుట్టరికాలు' పేకేటి దర్శకత్వంలో, విట్టిబాబు ఛాయాగ్రహణ వైభవంతో, జయాసాగర్, సుబ్బరాజుల సహకారంతో, బి. గోపాలంచేసిన కూర్పుతో, వెంచు రామయ్య, ఎన్. వి. సత్యనారాయణల నిర్మాణ నిర్వహణలో వేసుకున్న షెడ్యూలు ప్రకారం జూన్ 3 వ తేదీతో షూటింగు కార్యక్రమాన్ని పూర్తిచేసుకుంది. జ్యోతి ఫిలింస్ జూన్ 22 న విడుదలచేసే ఈ చిత్రాన్ని తోట సుబ్బారావు నిర్మించారు.

కొత్తదనం

కొత్తదనంకోసం వేచివున్న ప్రేక్షకులకు

సినిజూ

శంభూఫిలింస్ 'వంతాలు – పట్టింపులు' రిలీఫ్ యిస్తుంది. ఈ చిత్రకథ యిద్దరు దొమ్మరిపిల్లలనుగూర్చి అల్లబడింది. నడి వీధుల్లో గడనెక్కి ఆడే యిద్దరు విద్యావిహీనులైన దొమ్మరిపిల్లలు ఒక కళాకారుని శిక్షణలో సంగీత, సాహిత్యాలను అభ్యసించి నాట్యరాణులవుతారు. బురదలో పుట్టిన కమలాల్లా కాంతులను దశ దిశలా విరజిమ్ముతారు. ముద్దులొలికే మాటలతో, హృదయాలను రంజింపచేసే పాటలతో, నయనానందకరమయిన నృత్యాలతో ప్రజావాహిని పరవశింపచేసి పలు ప్రశంసలకు పాత్రులవుతారు.

శ్రీ పినిశెట్టి రచన రసవంతంగా సాగిన ఈ చిత్రాన్ని శ్రీ కె. బి. తిలక్ చిత్రించిన విధానం ప్రేక్షకుల్ని ఆద్యంతంలా ఆకర్షించి తీరుతుంది. సంగీతానికి ప్రాధాన్యంగల ఈ చిత్రంలో పెండ్యాలకూర్చిన సంగీతపు బాణీలు ప్రేక్షకుల హృదయాల్లో వీణా ప్రవంతుల్ని యేర్పరచి తీరుతుంది. ఈ దృశ్యకావ్యాన్ని నిర్మాత దగ్గుబాటి లక్ష్మీనారాయణచౌదరి సర్వాంగసుందరంగా వుండేలాగు భారీ



'కల్లనిసీత'లో జమున,

సెట్లనువేసి నిర్మించారు. [illegible] విడుదల చెయ్యనున్న ఈ చిత్రం ఆగస్టుకు విడా ముందు వుండగలదు.

సాంఘిక కథాగమనంలో కొత్త పుంతలు

మాధవి పిక్చర్స్ యూనిట్ ఊటీ నుండి మద్రాసుకు జూన్ 2న తిరిగొచ్చారు. శ్రీ నాగేశ్వరరావు, జమున, కాంచనలు పాల్గొన్న కొన్ని సన్నివేశాలను రెండు పాటలను దర్శకులు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు చిత్రీకరించారు. వీరి ఇన్‌డోర్ షెడ్యూలు సారథి స్టూడియోలో జూన్



"రాజయోగం"లో జ్యోతిలక్ష్మి.

10 నుండి ఒకపక్షంరోజులపాటు జరుగుతుందని యిందులో నాయకీ, నాయకులు నాగరాజ్ బాబు, రమాప్రభ, ప్రభాకరరెడ్డి పాల్గొంటారని, క్యారక్టరు యాక్టరు గుమ్మడి, జగ్గయ్యలకు సంబంధించిన ముఖ్యసన్నివేశాలుకూడ యీ షెడ్యూలులో చిత్రించబడ్తాయని నిర్మాతల్లో ఒకరయిన ప్రసాద్ వెల్లడించారు. శ్రీ ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు యీ పౌరాణికచిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. పౌరాణికకథాగమనంలో కొత్తపుంతల్ని తొక్కే యీచిత్రం ప్రేక్షకులకుకూడా కొత్తరకం రసస్పందనను కల్గిస్తుందనవచ్చు.

* * *

ఊటీనుండి మద్రాసుకువచ్చిన శ్రీ నాగేశ్వరరావు వెనువెంటనే తమ్మారెడ్డి కృష్ణమూర్తి నిర్మించే "బంగారు గాజులు" చిత్రంయొక్క ఆఖరిపాట చిత్రీకరణలో కుమారి భారతితో విజయాగార్డెన్స్‌లో పాల్గొన్నారు.

* * *



'బాంధవ్యాలు'లో సావిత్రి.



'పూలపిల్ల'లో జయలలిత.



సినివార్త

శ్రీ కె. విశ్వనాథ్ దర్శకత్వంలో "కలిసి వచ్చిన అదృష్టం'' చిత్రంయొక్క ఇన్‌డోర్ షూటింగు పూర్తయి ప్రస్తుతం ఔట్‌డోర్ వర్కును సాగిస్తూంది. రాత్రింబవళ్లు యీ యూనిట్ పనిచేసింది. శ్రీ రామారావు, కాంచన, సత్యనారాయణ, ధూళిపాళలు పాల్గొనే సన్నివేశాలను ప్రస్తుతం చిత్రీకరిస్తున్నట్లు, యిది కాగానే రీ-రికార్డింగ్ ప్రారంభిస్తున్నట్లు



'దుట్టరికాలు'లో జయంతి.

నిర్మాత జగన్నాథరావు వెల్లడించారు. శ్రీ టి. వి. రాజు విన్పించిన కర్ణాటక, జానపద, ఆంగ్లో వైజడ్ బాణీలన్నీ కర్ణపేయంగావున్నట్లు, విశ్వనాథ్ దర్శకత్వ ప్రతిభ ప్రతికోణంలో విజృంభించినట్లు, ఈ చిత్రం విడుదలానంతరం విశ్వనాథ్ పేరు ప్రతినిర్మాణసంస్థలో వినపడడం ఖాయమని రషస్ చూసినవాళ్లు అభిప్రాయపడుతున్నారు.

—శ్రీనివాస్

పుస్తకాలు

తాను వెలిగించిన దీపాలు

(రచయిత: శ్రీ మధురాంతకం రాజారాం. కథల సంపుటి (ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి పొందిన కథల సంపుటి) ప్రతులు: విశ్వప్రభ ప్రచురణలు. నేంద్రగుంట. చిత్తూరుజిల్లా. వెల: మూడు రూపాయలు. కథలు ఎనిమిది. పేజీలు: 172.)

తెలుగుదేశంలో ప్రథమశ్రేణి రచయితలుగా చెప్పదగ్గ పదికమంది కథారచయితలలో శ్రీ మధురాంతకం రాజారాం ఉచిత స్థానం కలిగి ఉన్నట్లే చెప్పవచ్చు.

ఈ రచయిత కథలలోని ఇతివృత్తాలు తెలుగువారి సామాజిక జీవితం—ముఖ్యంగా పల్లె వాతావరణం ప్రతిబింబించేట్లుగా వుంటాయి.

అధ్యాపకుణ్ణి గూర్చిన కథ 'తాను వెలిగించిన దీపాలు.' తాను వెలిగించిన దీపం పాటశాలలో కాక, 'తుమ్మల కోన'లో చూచి అధ్యాపకుడి ఆత్మానందం వ్యక్తం చేసే కథ. అధ్యాపక వృత్తిలో ఉన్న ఈ రచయిత ఆత్మదర్శనానికి ఈ కథ నిదర్శనం.

రచయితను గూర్చిన కథ 'జారుడుమెట్లు'. సమకాలిన సాహిత్యంపై ఒక సమీక్ష వంటిదీ కథ. రచయిత అయిన శ్రీ రాజారాం నీలకంఠం పాత్రకు 'వాయిస్' ఇచ్చినట్లే పాఠకులు తలపోస్తారు.

నటుణ్ణి గూర్చిన కథ 'జగన్నాటకం.' నాటకం వేరు, జీవితం వేరు అని చెప్పే కథ. కళాదర్శంలో రచయిత ప్రతిబింబం కనిపించే కథ. సులోచన దీన చరిత్ర హృదయం కదిలిస్తుంది.

'చీమలు పెట్టిన పుట్టలు' ఆర్థిక వ్యవస్థ మీద వ్యాఖ్యానం, చీమలు ఆర్జించి దాచిన గింజలు ఎలాగో వ్యర్థం అయిపోయినట్లే రంగధామయ్య ఆస్తి నాగరాజు పరమయింది. పోగు చేసేవాళ్లొకళ్ళు. విరజిమ్మేవాళ్ళు మరొకళ్ళు. ఆత్మీయులు రక్తసంబంధం ఉన్న వాళ్ళ మధ్య వచ్చే విపరీత పరిణామాలు సూక్ష్మంగా వ్యక్తం చేయబడ్డాయీ కథలో.

'చేదునిజం' రచయిత పాత్రగా గల కథ. గాబాలు ప్రధాన వస్తువు. కాల్పనికులయిన రచయితలు ఎలా వర్ణిస్తారో, వాస్తవ దృక్పథంగల రచయితలు ఎలా చిత్రిస్తారో తేడా చెప్పిన కథ. శ్రీ రాజారాం సమకాలీన కథా సాహిత్యం పై చేసిన విమర్శ రూపం.

'సర్కస్‌డేరా' మానవత్వం ప్రతిష్ఠించే కథ. మనుష్యులు పశువులు మధ్య ఉండవలసిన దూరం గూర్చి ఆలోచించింది. హృదయంలో బాధ సృష్టించేకథ.

'విధి విలాసము' కీడెంచిన వాడికి మేలెంచుతుంది. క్షమించటం ఉత్తమ మానవధర్మం అన్న నీతి కనిపిస్తుంది. చంద్రవహాళి తనకు అపకారం (నిజంగా ఉపకారమే జరిగింది) చేసినవాడికి ఉపకారం చేసిన మనిషి.

'సబల' విశాల. కష్టాలలో కొట్టుకు పోతున్న తన బ్రతుకు కాలువలో కొట్టుకు పోకుండా చేసుకొని, కాపురం ఏర్పరుచుకొన్న ధైర్యవంతురాలి సామర్థ్యం చెప్పే కథ.

వాస్తవికతలో నుంచి పుట్టిన కథ—శిల్పంతో కూడుకున్నా, ఆనందం కలిగిస్తుంది. సహజతను స్థాపిస్తుంది. ఆకోవ కథలు 'తాను వెలిగించిన దీపాలు' 'సర్కస్‌డేరా' మొదలైనవి.

కల్పనలో నుంచి పుట్టిన కథ— ఎంత వాస్తవికతను పులుంకొనే ప్రయత్నం చేసినా ఎందుకో అసహజంగా వుండటమేకాదు, సానుభూతిని సంపా

ఆటలు

ఆటగాళ్లకి సంస్థల ప్రోత్సాహం అవసరం



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రయివేటు సంస్థలు ఆటగాళ్లకి కల్పిస్తున్న ఉద్యోగావకాశాలని గురించి యింతకు ముందు ప్రస్తావిస్తూ వారు ఆఫీసులలో నిర్ణీత వేళల ప్రకారం పనిచేసే తమ సహోద్యోగులలో సుహృద్భావాన్ని పెంపొందించుకోడానికి ఆఫీసు పనిలో తాము కూడా ఏకాగ్రతని ప్రదర్శించాల్సిన అవసరాన్ని గురించి సూచించాను.

ఉద్యోగులుగా ఉన్న ఆటగాళ్లకి సెలవలు యితర సదుపాయాలు కల్పించే విషయంలో సున్నితమైన సమస్యల్ని యజమానులు ఎదుర్కోవాల్సివస్తుంది. సాధారణంగా యితర ఉద్యోగులకి లభించే అవకాశాలకన్నా ఎక్కువగా ఆటగాళ్లకి కల్పించాల్సి ఉంటుంది. కొత్త ఉత్సాహం తగ్గంగానే ఆటగాళ్లకి వాళ్ల కృషికి తగినంత ప్రోత్సాహం ఆ సంస్థల నుంచి కొన్ని సందర్భాలలో లభించడం లేదు.

ఏ సంస్థ బృందం అయినా ఫుట్‌బాల్, హాకీలలో ఫైనల్స్‌కి వచ్చినప్పుడు శారీరకంగా ఆటగాళ్లకి శ్రమ అధికంగాఉంటుంది. అందుకు తగినంత విశ్రాంతి కావాలి. నిర్ణీత సమయాలలో ఆఫీసులో పనిచేసే ఉద్యోగులకి అవసరమైన విశ్రాంతికంటే ఎక్కువే కావాల్సి ఉంటుంది కదా.

ఈ సందర్భంగా ఆటగాళ్లకి ప్రోత్సాహాన్ని యిచ్చే ఒక సంస్థను నేను పేర్కొనదల్చుకున్నాను. మద్రాసు ఎకవుంటెంట్ జనరల్ ఆఫీసు ప్రభుత్వ పరమైనదైనా ఎంతో మంది ఆటగాళ్లకి ఉద్యోగావకాశాలని కల్పిస్తున్నది. ముఖ్యంగా బృందాల ఆటలలో ప్రత్యేక కాజువల్ లీవ్‌ని ముఖ్యమైన టోర్నమెంట్స్‌కి వెళ్లడానికి మంజూరు చేస్తుంది. ఇతర సందర్భాలలో ఆటగాళ్లు తమ ప్రివిలేజ్ లీవ్ నుంచి సెలవని వాడుకోవచ్చు. అందువల్ల ఆటగాళ్లు ముఖ్యమైన పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ప్రతి సంవత్సరం ఉద్యోగాలలో కొంతకోటాని ఆటగాళ్లకి కేటాయిస్తారు. ఆ కోటా పూర్తి అయినట్లు కనిపించదు. ఇతర అర్హతలన్నీ సమానమైనా ఆటగాళ్లు క్రీడా విషయంలో ఉత్సాహాన్ని ప్రదర్శించడమే కాకుండా తమకి ఉద్యోగావకాశాల్ని కల్పించిన సంస్థకి పేరు తీసుకు రావడానికి కృషి చేయాలి.

అయితే సరైన వసతులు కల్పించకుండా ఆటగాళ్ల బృందాన్ని ఉద్యోగాలలో చేర్చుకున్నందువల్ల ప్రయోజనం లేదు. ఆటగాళ్లకి ఉద్యోగాలలో కోటాని ప్రత్యేకించి కూడా లాభం ఉండదు. వ్యక్తిగతమైన కొన్ని ప్రదర్శనలకు రైల్వేస్‌లో ప్రత్యేక ప్రమోషన్ యివ్వడం ఉంది. అలాగే అన్ని సంస్థలూ అటువంటి ఏర్పాటునిచేస్తే క్రీడాకారులు తమ శక్తిసామర్థ్యాల్ని మెరుగుపరచుకోడానికి దోహదం చేస్తుంది. బాధ్యతగల ఉన్నతోద్యోగులు ఆ పోటీలకి హాజరుకావటం అన్నది గుర్తించాల్సిన విషయం. వారు పోటీలకు హాజరై ఆటగాళ్ల నేర్పుని గమనించాలి. అందువల్ల ఆటస్థలంలో క్రమశిక్షణ కొరవడడం, బాధ్యతారహిత ప్రవర్తన అరికట్టబడుతుంది. ఫైనల్స్ పోటీలకి మాత్రం ఏదో తప్పనిసరి అన్నట్టుగా ఉన్నతాధికారులు హాజరు కావడం అన్నది ఉండకూడదు. వారు పోటీలు జరిగినప్పుడల్లా ఉత్సాహంతో గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులు తమ ఆటని గమనిస్తున్నారన్న ఉత్సాహం ఆటగాళ్లకి లభించాలి.

— కె ఎస్. నరసింహన్

పుస్తకాలు

దించుకోలేవు 'విధి విలాసము' 'జగన్నాటకము' అలాంటి రచనలు.

మాటికొక్కడు రచయిత అయితే ఆ భాషా రాష్ట్రంలో చాలామంది రచయితలున్నట్లు. అటువంటి వాళ్ళలో పదిమంది కొక్కడు నీలకంఠం వంటి వాళ్ళు వుంటే గొప్ప రచయితలు కొద్ది మంది ఉన్నట్లే. ఆ గొప్ప రచయితలలో వంద కొక్కడు అటువంటి పని చేయగలుగుతాడు. 'జారుడు మెట్లు' కథలోని బీదతనం కాదు కాని నీలకంఠం స్వీకరించిన పద్ధతి, అందరూ—కాదు ఏ కొందరో—కాదు ఏ ఒక్కరో ఇద్దరో స్వీకరిస్తారు. నీలకంఠం పద్ధతి పలాయన వాదం ప్రచారం చేస్తుంది మిగతా కథ అంతటిలో ఎంత వాస్తవికత కనిపించినా, అది కల్పనలో నుంచి పుట్టుకొని వచ్చిందే! తప్పులేదు అయితే, నీలకంఠం చేసిన పని ఎందరు చేయగలరూ ఇది ప్రశ్నే! నివృత్తి నిరపేక్షితం.

'విధివిలాసము' 'సబల' ముగింపు ముచ్చట తప్ప, కథా రచనలో శిఖరప్రాయాలుగా చెప్పటం ఏవీ కుదరదు 'చీమలు పెట్టిన పుట్టలు'— సమాజ జీవితం, చూపుతుంది

ఈ కథల సంపుటి అందరూ చదవదగింది

—మనోరాణి.

సుచిత్ర ప్రణయం: సుప్తశిల:

సుచిత్ర ప్రణయం 44 పేజీలు, వెల రు 0—75 సుప్తశిల 44 పేజీలు వెల రు 1 00

రచన శ్రీ దేవరగొండ బాలగంగాధర తిలక్ ప్రచురణ విశాలాంధ్ర పబ్లిషింగ్ హవుస్, ఏలూరు రోడ్డు, విజయవాడ—2.

కవిగా, కథకుడుగా, రచయితగా, నాటకకర్తగా, విమర్శకుడుగా ఆంధ్ర పాఠక లోకానికి తిలక్ సుపరిచితుడు కీర్తిశేషుడైన ఒక విశిష్ట రచయిత పేరు మరుగుపడిపోకుండా, లోకం మరిచిపోకుండా ఉండటానికి ఆయన రచనలను వెలుగుకి తీసుకురావటం ఒక ప్రక్రియ శ్రీ తిలక్‌ను అమర జీవిగా, మరపురాని మనీషిగా, సుస్థిర సాహితీపరుడుగా చెయ్యటానికి విశాలాంధ్రవారు చేసిన ఈ ప్రయత్నం ఎంతైనా మెచ్చదగివుంది

ఇప్పుడు వెలువడిన ప్రచురణలు రెండూ రెండు నాటికలు 'సుచిత్ర ప్రణయం' హాస్య పూరితమయిన చిన్న సాంఘిక నాటిక 'సుప్తశిల' నూతన పంథాలో ఘాటుగా నడిచిన అహల్య వలపు గాథ రామాయణంలో మనకి తారసపడే అహల్య 'విభ్రమ' ఈ అహల్య విప్లవాత్మకమైన ముగ్ధ ఈ అభిరుచికి పాఠకుల హర్షామోదాలు ఎంత వరకు లభిస్తాయో ఎదురుచూడవలసింది.

విద్రోహి (నవల)

రచన కిషన్ చందర్, ఎం ఏ. అనువాదం: శ్రీ జ్ఞానేంద్ర. క్రౌన్ సైజు 112 పేజీలు. వెల రు 2—00. మేలు ప్రతి రు 3—00 ప్రచురణ: విశాలాంధ్ర పబ్లిషింగ్ హవుస్, ఏలూరు రోడ్డు, విజయవాడ—2

కత్తికి కత్తి, తలకి తల సమాధానం చెలతున్న రోజులు ఆడా మగా, పిన్నా పెద్దా— ఎవరిమటుకు వాళ్ళు ప్రాణరక్షణకోసం పాకులాడుతున్న మహా గడ్డు సమయం వాళ్ళ సంగతి ఏమవుతుందో, వాళ్ళకే తెలియదు, ఒకళ్ళ గొడవ తలచటానికి ఆవకాశ మెక్కడ?— ముస్లింల మీద హిందువులూ, హిందువులపై ముస్లిములూ అత్యాచారాలు జరుపుతున్న ఘోర విపత్సమయం!!—

ఇటువంటి పెను తుఫానులో— పాకిస్థాన్‌లో చిక్కుకున్నాడు బీజనాథ్. అవాంతరాలన్నింటికీ తట్టుకుని, ఎలాగో తనవాళ్ల మధ్యకి వచ్చిపడ్డాడు. అయినా— ఇక్కడా ప్రాణానికి సుఖం లేకపోయింది!— ఇందుక్కారణం?—

హిందువై పుట్టాడు మనుగడ గడిపింది పాకిస్తాన్‌లో అతనికి రెండూ అభిమాన స్థలాలే. రెండు దేశాలూ కావాలి ఈ సమైక్యత సాధ్యమా? ప్రశ్నకు జవాబు లేదు నేటివరకు లేదు, రేపటి మాట తెలియదు

హిందూ— ముస్లిమ్ వర్గ వైషమ్యాల మధ్య బీభత్సంగా నడిచిన ఈ రచనలో మాటకీ మాటకీ మధ్య భయాందోళనలు దాక్కున్నాయి. ఆ మూలని ఏ మురా దాగివుందో— ఈ మూలని ఏ బల్లెం వచ్చి గుచ్చుకుంటుందో— ఏ మూలని ఏ కత్తి దూసుకుంటుందో!— అంతా సస్పెన్స్ కథ మట్టుకి చదువరిని ముందుకి లాక్కుపోతుంది. చక్కటి అనువాదం పంజాబీ వాతావరణంలో నడిచిన ఇలాంటి నవలలు మనకి కొత్త

—శివకుమారి ●

మంగురుపూర్ణిమలు

(55 పేజీ తరువాయి)

నశింపజేసి, ధర్మాన్ని స్థాపించడం అతని బాధ్యత అని పురాణాలు చెబుతున్నాయి

'ప్రతివాది యిదివరకు వరాహ, నారసింహ, రామ, కృష్ణాద్యవతారాలను యెత్తి దుష్టులను శిక్షించి, లోకంలో ధర్మాన్ని ప్రతిష్ఠించాడు. పురాణాల్లో తన గురించి చెప్పిన విషయాలు సత్యమేనని యీవిధంగా ప్రతివాది తన చర్యల ద్వారా రుజువు చేశాడు'

అంతేకాకుండా ప్రతివాది కృష్ణావతారం యెత్తి భారతయుద్ధ సమయంలో అర్జునునికి భగవద్గీత ను ఉపదేశించాడు అందులో జ్ఞానయోగం అనబడే నాలుగవ అధ్యాయంలో యిలాగ అన్నాడు.

శ్లో.. యదా యదా హి ధర్మస్య
గ్లానిర్భవతి భారత
అభ్యుత్థాన మధర్మస్య
తదాఽత్మానం సృజామ్యహమ్"
శ్లో పరిత్రాణాయ సాధూనాం
వినాశాయచ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ
సంభవామి యుగేయుగే" (ఇంకా ఉంది)

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



మడతలుపోని
అందమైన
పాప్లిన్
నవ్యమార్గ
నిర్మాతలకు

బిన్నీవారి ఫియస్టా

అద్భుతంగా నాగరికతా రంగంలో నవ్యమార్గాలను ఏర్పాటు చేయాలనే మీ ఆశయాలు సజీవంగా ఉద్భవిస్తాయి అందమైన ఫియస్టాలో అతి ఆశ్చర్యకరంగా 17 వర్ణాల శ్రేణిలో ఫియస్టా స్త్రీలకు పిల్లలకు ఆదర్శమైన బట్ట పురుషులకు నాగరికమైన బుష్‌షర్టింగ్.

బిన్నీ -బట్టలకు పెట్టినది పేరు

BY-6293

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.